

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 285 పేజీలు: 14 వెల: 6.50


16, 17న మహారాష్ట్రలో పవన్ ఎన్నికల ప్రచారం 2లో

గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరికి వాయిదా

## ఆరు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులకు శ్రీకారం

-మంత్రి జనార్ధన్ రెడ్డి వెల్లడి



మంగళవారం సచివాలయంలో వివరాలు వెల్లడిస్తున్న మంత్రి జనార్ధన్ రెడ్డి

**సచివాలయం, నవంబరు 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో 6గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల ఫిజిబులిటి స్టడి కోసం రూ.2.27కోట్ల నిధులు విడుదల చేయనున్నామని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. కుప్పం.శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని-అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలులో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ప్రతిపాదనలు చేసేమన్నారు. ఎయిర్ పోర్టు అధార్టి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9అంశాలపై అధ్యాయనం చేశామన్నారు. ఏపిలో అదనంగా మరో 6గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా..ఆ యా ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్ పోర్టు అధార్టి ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాని్న కోరడం జరిగింది. దీనికి సంబంధించి కుప్పంలో 1501ఎకరాలు, నాగార్జునసాగర్ 1670 ఎకరాలు, తాడేపల్లిగూడెం 1123ఎకరాలు,శ్రీకాకుళం 1383 ఎకరాలు, తుని అన్నవరం 787ఎకరాలు,ఒంగోలు 657ఎకరాలు ఎయిర్‌పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగిందన్నారు.మొత్తంగా ఈ 6ఎయిర్‌పోర్టులకు కలపి దాదాపుగా రూ.2.27కోట్లు వ్యయం అవుతుందన్నారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు మొత్తంగా రూ.2.27కోట్లతో ఈ 6ఎయిర్ పోర్టుల అభివృద్ధికై సాధ్యాసాధ్యాల అధ్య >>2

# తిరుగులేని శక్తిగా ఎపి

### పర్యాటక, పారిశ్రామిక రంగాల్లో ముందంజ

### విశాఖలో కొత్తగా ఐటి అభివృద్ధి సెంటర్ ఏర్పాటుకు టాటా కంపెనీల అంగీకారం

### కొత్త ఆవిష్కరణలకు వేదికగా ఉంటాం: సిఎం చంద్రబాబు



సిఎం చంద్రబాబు నాయుడుతో టాటా కంపెనీల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ దృశ్యం

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** టూరిజం, ఇండస్ట్రీరంగాల్లో ఏపీని తిరుగులేని శక్తిగా ఆవిష్కరింపచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇందుకు వివిధ రంగాల నుండి ప్రభుత్వానికి సహకారం లభిస్తోందన్నారు. పర్యాటకం, పారిశ్రామికాభివృద్ధికి అండగా ఉండేందుకు రాష్ట్రంలో మరో తాజ్, వివాంతా, గేట్ వే, సెలెక్టియన్స్, జింజర్ లాంటి 20 హోటల్స్ ఏర్పాటుకు టాటా సంస్థలకు చెందిన ఇండియన్ హోటల్స్ ముందుకు వచ్చింది.

విశాఖలో కొత్తగా ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని టాటా కంపెనీల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖరన్ తెలిపినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో టాటా గ్రూపు ఒక ముఖ్య వాటాదారుగా కొనసాగుతుందన్నారు. ఎపి అభివృద్ధికోసం నిర్మాణాత్మక బ్లూప్రింట్‌ను రూపొందించడానికి పారిశ్రామికవేత్తలు చేతులు కలిపారని మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలు, చిన్న పరిశ్రమల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి, తయారీపై కేంద్రీకృత చర్చలు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని >>2

## బయోగ్యాస్‌పై రిలయెన్స్‌తోనూ ఒప్పందం

**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడుల సాధనలో ఎపి జోరు మీద ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక పాలసీలు సత్ఫలితాలను ఇస్తున్నాయని సిఎం అభిప్రాయ పడ్డారు. ఎపిలో రూ.65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఎంవోయూ జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ద్వారా >>2

# సభలో పద్ధతులు తెలుసుకోండి

### తొలిసారి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పట్ల శాసనసభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు నిరంతం దృష్టి పెట్టి ఉంచాలని సిఎం చంద్రబాబు నాయుడుఅన్నారు. వారు నిరంతరం ప్రతి అంశాన్ని నేర్చుకుంటూనే ఉండాలన్నాకు.రాష్ట్రంతో పాటు కేంద్ర ఆర్ధిక ప్రణాళికలో నిధుల కేటాయింపులపై అధ్యయనం చేయాలన్నారు.పనిచేయాలనే ఆసక్తిఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు.అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ నిర్వహించారు.అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ వంటి అవకాశాలపై వర్క్ షాప్‌లో శిక్షణ ఇచ్చారు. బడ్జెట్ సమావేశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన ఉండాలి...మీకు వచ్చే మంచి ఆలోచనలు సభలో పంచుకోండి. ప్రభుత్వం తెచ్చే బిల్లులు, పాలసీలపై ప్రతి ఎమ్మెల్యే అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వామలను చేస్తాం. ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు...నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకం మేరకు వారి సమస్యలపై సభలో చర్చించాలి.

అర్థవంతమైన చర్చలకు సభ వేదిక కావాలి అన్నారు. నేను 1978లో మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచాను...1980లో మంత్రి అయ్యాను. ఇప్పటికి 9 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను...4సార్లు సిఎంఅయ్యాను.వరుసగా విజయం సాధించడం అనేది మన పనితనం, పార్టీ నిర్మాణాన్ని బట్టి ఉంటుంది. మొన్నటి ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేశాయి. చాలామంది >>2

## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ కృష్ణరాజు



**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ ఉపసభాపతిగా ఉండి టిడిపి రఘురామ కృష్ణరాజు పేరును సిఎం చంద్రబాబు ఖరారు చేశారు. శాసనసభలో ఎన్డీఏ పక్ష ఎంఎల్ఎల సమావేశంలో రఘురామరాజును డిప్యూటీ స్పీకరుగా నియమించాలనే ప్రస్తావన రాగానే మొత్తం శాసనసభా పక్షం సభ్యులు అందుకు స్పందన కరతాళ >>2

## అసెంబ్లీ చీఫ్ విప్‌గా జిఆర్ ఆంజనేయులు



అసెంబ్లీ చీఫ్ విప్ జిఆర్ ఆంజనేయులు

### మండలి చీఫ్‌గా పంచుమర్తి అనురాధ

### అసెంబ్లీలో ఒక చీఫ్ విప్,15మంది విప్‌లు

### మండలిలో ఒక చీఫ్, ముగ్గురు విప్‌లు

**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ, శాసన మండలి చీఫ్ విప్, విప్‌లు ఎన్డీఎప్రభుత్వం ఖరారు చేసింది.మొత్తం రాష్ట్ర అసెంబ్లీలో ఒక చీఫ్ విప్, 15మంది విప్‌లు ఖరారు చేసారు. అసెంబ్లీ చీఫ్‌విప్‌గా జీవీ ఆంజనేయులు, విప్‌లుగా టిడిపినుంచి బెందాళం అశోక్, బోండా ఉమామహేశ్వరరావు, దాట్ల సుబ్బరాజు, యన >>2





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard fitment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.

13-11pg2exHMNWJQE.qxd:p:13-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:34 AM Page 1





మంగళవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రిలయన్స్ ప్రతినిధులు

# రిలయెన్స్‌తోనూ ఒప్పందం

>> రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయంతో పాటు 2.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...నేటి ఒప్పందం గొప్ప ముందడుగు అన్నారు. పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని..స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఎపి కేంద్రంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులకు ఎస్కార్ట్ ఆఫీసర్లుగా ఐఎఎస్ అధికారులను నియమించి.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సిఎం అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నేడు ఇంధన శాఖతో చేసుకున్న ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ట్రాన్స్ కో జెయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కీర్తిని ఎస్కార్ట్ ఆఫీసర్ గా నియమిస్తున్నామని సీఎం తెలిపారు. రిలయన్స్ తో ఒప్పందం సంతోషకరమని....500 సిబిజి ప్లాంట్స్ మూడేళ్లలో ఏర్పాటు అవుతాయని అన్నారు. ఒక్కో ప్లాంట్ రూ.130 కోట్లతో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు.. 2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని సిఎం తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు...పర్యావరణానికి మేలు జరుగుతుందని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున సాలిడ్ వేస్ట్‌ను ప్లాంట్స్‌కు ఇస్తామని...వాటి ద్వారా కూడా గ్యాస్ ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ద్వారా కూడా ఉత్పత్తి సాధ్యం అయ్యేలా ప్లాంట్ల నిర్మాణం చేపడతామని రిలయన్స్ ప్రతినిధులు తెలిపారు.

క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 తెచ్చాం. దీని ద్వారా రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నామని, క్లీన్ ఎనర్జీపై యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని సిఎం అన్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలు తెస్తుందని, సోలార్, విండ్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ కోసం వెళుతున్నాం అని సిఎం అన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామిక వేత్త అనేది మా నినాదమని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తామని తెలిపారు. రిలయన్స్ లాంటి సంస్థలు దీనికి సహకరించాలని కోరారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు మంత్రి లోకేష్ సబ్ క్యాబినెట్ ఛైర్మన్ గా ఉన్నారని...ఆ బాధ్యతను నెరవేర్చే క్రమంలో నేటి ఒప్పందం కీలక ముందడుగు అన్నారు. మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, టీజీ భరత్ లు వేగంగా నిర్ణయాలు తీసుకుని ప్రాజెక్టు ఒప్పందం జరగడానికి దోహద పడ్డారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

**20 లక్షల ఉద్యోగాల కల్పనలో కీలక అడుగు: నారా లోకేష్..**

రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థతో జరిగిన నేటి ఒప్పందం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఇది ముందడుగని మంత్రి నారా లోకేష్ అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ.....తమ లక్ష్య సాధనలో 2.5 లక్షల ఉద్యోగాలు ఈ ఒప్పందం ద్వారా వస్తాయని చెప్పారు. కొద్ది రోజుల ముందు ముఖేష్ అంబానీ, అనంత్ అంబానీలతో జరిగిన చర్చల్లో వచ్చిన ప్రతిపాదనపై నేడు ప్రభుత్వం ఒప్పందంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 2 వేల ప్లాంట్లు దేశ వ్యాప్తంగా పెట్టాలని రిలయన్స్ లక్ష్యంగా పెట్టుకోగా అందులో 500 ప్లాంట్లు ఎపిలో పెట్టడం శుభపరిణామం అన్నారు. ఒప్పందం మేరకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని...సాధ్యమైనంత వేగంగా ప్రాజెక్టను ముందుకు తీసుకువెళ్లాలని లోకేష్ కోరారు. ఈ క్రమంలో ఏ అవసరం వచ్చినా తాను వెంటనే స్పందిస్తానని....ఏ సమస్య వచ్చినా వాట్సాప్ మేసేజ్ ఇస్తే చాలని రిలయన్స్ ప్రతినిధులకు సూచించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రిలయన్స్ 8 జిల్లాల్లో ప్లాంట్లు పెడుతుందని తెలిపారు. మొదటి ప్లాంట్ ప్రకాశం జిల్లా కనిగిరిలో పెడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముంబై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బోర్డు సభ్యుడు పి.ఎం.ఎస్. ప్రసాద్, రిలయన్స్ బయోఎనర్జీ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బషీర్ షిరాజీ తో పాటు ఆ సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తిరుగులేని శక్తిగా ఎపి

>> అన్‌లాక్ చేయడంలో మార్గనిర్దేశం చేస్తాయని అభిప్రాయపడ్డారు. "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" అని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పారిశ్రామికవేత్తలకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. అట్టడుగు వర్గాల సాధికారతను విశ్వసించిన రతన్ టాటాకు అశ్రునివాళి అర్పిస్తున్నామన్నారు

రాష్ట్రంలో టాటాపవర్ రూ.40 వేల కోట్ల పెట్టుబడి

టాటా గ్రూప్ ఛైర్మన్‌తో సిఎం భేటీ అయ్యామన్నారు, 2014-19 మధ్య 13.5 వృద్ధి రేటు సాధించామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ప్రస్తుతం 15 సాధిస్తామన్న విశ్వాసం ఉందని సిఎం చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047పై కూటమి ప్రభుత్వంకు ఉన్నా ఆలోచనలు, పాలసీలకు సంబంధించి తన అభిప్రాయాలను చంద్రబాబు పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. సాంకేతిక పురోభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్రంలో సహజ వనరులు, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు జాతీయ రహదారులు, విమానాశ్రయాలు ఉన్నాయని గుర్తు చేశారు.

**ఇకపై స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ :**

కొత్త ఆవిష్కరణలకు,కొత్త ఆలోచనలకు వేదికగా ఉంటామని సిఎం చంద్రబాబు తెలిపారు. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి చెప్పామని,ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతుమన్నారు. నాడు ప్రతి ఇంటి నుంచి ఐటీ ఉద్యోగి ఉండాలన్న లక్ష్యంతో పనిచేశామని నేడు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వాటికి తోడు ఉత్యత్తమ పాలసీలను ప్రకటించామని తెలిపారు. పారిశ్రామిక రంగంలో వాటి ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నదే తమ లక్ష్యమని సిఎం స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నందున సంతోషంగా ఉందంటూ లోకేశ్ ఎక్స్ వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు.స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్2047పై ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ తొలి భేటీలో జరిగిందన్నారు.ఇందులో భవిష్యత్తులో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ప్రణాళికలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే నినాదం తీసుకున్నామని స్పష్టం చేసారు. విశాఖలో కొత్తగా ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు టిసిఎస్ కట్టుబడి ఉందన్న ఆయన 10 వేల మందికి ఉపాధి కల్పిస్తామని చంద్రశేఖరన్ చెప్పినట్లు తెలిపారు. టాటా పవర్ 5 వేల మెగావాట్ల సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా 40 వేల కోట్లు పెట్టుబడులు పెడుతోందన్నారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం డీప్ టెక్, కృత్రిమ మేధ వినియోగించి పరిష్కారాలను కనుగొనే విషయంలో సహకారంపై చర్చ జరిగినట్లు వెల్లడించారు.

# ఎయిర్‌పోర్టులకు శ్రీకారం

>> యనం చేయడానికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ఒక నిర్ణయానికి రానుంది.మరోవైపు ఇప్పటికే నెల్లూరు ఎయిర్‌పోర్టుకు సంబంధించి,ఎయిర్ పోర్టు అథార్టి ఆఫ్ ఇండియా తగిన భూమి కోసం అధ్యాయనం చేయడం, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరిగింది.మొత్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనలో కీలకమైన 7గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మించాలన్న కల అతి త్వరలో సాకారం కావడం పట్ల మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరిక

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కాస్తా అల్పపీడనంగా మారడంతో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. పశ్చిమ గోదావరి, గుంటూరు, ఎన్టీఆర్, వైఎస్సార్, ఏలూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, కృష్ణ, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేశారు.

మూడు రోజుల పాటు ఈ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందన్నారు. అలాగే, కర్నూలు, సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి వర్షాలు పడతాయని వివరించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉందని, చేపల వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. చెరువులు, నదులు, రిజర్వాయర్ల చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



శాసనసభ్యుల శిక్షణా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# సభలో పద్ధతులు తెలుసుకోండి

>> కొత్త వ్యక్తులు ఎమ్మెల్యేలుగా వచ్చారు. రెండో సారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు 30 మంది టిడిపి నుంచి ఉన్నారు. ఒకప్పుడు అసెంబ్లీ ప్రొసెడింగ్స్ ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లో వచ్చేవి. కానీ ఇప్పుడు లైవ్, సోషల్ మీడియాలో కూడా ప్రసారం అయ్యే దాకా టెక్నాలజీ వచ్చింది. ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లం సభలో పబ్లిక్ పాలసీలు రూపొందిస్తాం. ఈ పాలసీలు ప్రజా జీవితంలో మార్పులు తెస్తాయి. మనం తెచ్చే పాలసీలే రాష్ట్రంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తాయి. గతంలో ఒక సబ్జెక్టుపై ఎంత సమయమైనా చర్చించేవాళ్లం. రానురాను ఎమ్మెల్యేలకు సబ్జెక్టు నేర్చుకోవాలనే ఆసక్తి తగ్గుతోంది. ఇది మంచిది కాదు. నిరంతరంనేర్చుకోవాలి. తెలుసుకోవాలి. మీలో ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు మాట్లాడుతున్నారో నేను కూడా నోట్ చేసుకుంటున్నా. సభలో ప్రతిపక్షంలేదు కదా,మనకేముందని అనుకోవద్దు,వాళ్ళకు బాధ్యత లేదు,మనం ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం. ప్రభుత్వం తెచ్చేపాలసీలు,బిల్లులపై శాసనసభ్యులు తప్పకుండా అధ్యనం చేయాలన్నారు. ఈ శిక్షణశిబిరానికి తొలిసారి ఎంఎల్ఏలు ఎన్నికైన 84మంది, రెండోసారి ఎన్నికయి 39 మంది హాజరయ్యారు.వారికి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకు గల ప్రక్రియపై అవగాహన కల్పించారు,స్పీకరు అయ్యన్న పాత్రుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వపు స్పీకరు,మంత్రి నాదెండ్ల మనోహర్,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎంఎల్ఎలకు పలు అంశాలపై స్పష్టతను ఇచ్చారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో
# ముద్దాయికి 20 యేళ్లు జైలు

**చిల్లకూరు, నవంబరు 12, ప్రభాతవార్త:** చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 62/2021 కేసులో ముద్దాయి అయిన కావూరు మస్తానయ్య కుమారుడు మస్తాన్ బాబు( 21) భోధనం గ్రామానికి చెందిన ఇతను 2021 సంవత్సరంలో బోధనం గ్రామానికి చెందిన ఒక మైనర్ అమ్మాయిని బలవంతంగా తీసుకెళ్లి రేప్ చేశాడు. దీంతో మైనర్ బాలిక తల్లిదండ్రులు చిల్లకూరు పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో ఇతని మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకి హాజరు పరిచారు. ఇప్పుడు ఇతని మీద నేరం రుజువు కావడంతో ఇతడికి నెల్లూరు జిల్లా కోర్టు లోని ఫోక్స్ కోర్టులో మంగళవారం 20 సంవత్సరాలు జైలు శిక్ష, 23 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరికి వాయిదా

**విజయవాడ, నవంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే యేడాది జనవరి 5న నిర్వహించబోయే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా పడింది.గూప్2 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు ఎపిపిఎస్సీకి ఇటీవల విజ్ఞప్తి చేసారు. ఈనేపథ్యంలో ఎపిపిఎస్సీ గ్రూప్2 మెయిన్స్ పరీక్షలు మరోసారి వాయిదా పడ్డాయి. వచ్చే ఏడాది జనవరి 5నజరగాల్సిన గ్రూప్2 మెయిన్స్ ఫిబ్ర వరి 23కు వాయిదా వేస్తున్నట్లు ఎపిపిఎస్సీ ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 5న నిర్వహించబోయే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు ఎపిపిఎస్సీని కోరుతున్నారు. నిరుద్యోగుల అభ్యర్థన, ఆందోళన దృష్ట్యా సానుకూల నిర్ణయం తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు సైతం ఎపిపిఎస్సీకి విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల వినతి మేరకు గ్రూప్2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధులు సైతం ఎపిపిఎస్సీ ఛైర్ పర్సన్ అనురాధను కలసి వేర్వేరుగా విజ్ఞాపన పత్రాలిచ్చారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 12/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 175561
2nd Prize Rs.7000/- 22017
3rd Prize Rs.3500/-
09518 12998 20763 25530 34456
49449 54302 63572 65151 86439
4th Prize Rs.200/-
0345 2171 2694 2804 3550
4465 4700 7155 7507 9617
5th Prize Rs.100/-
2408 4542 5215 5496 5938
6143 6660 7265 7937 9047
6th Prize Rs.50/-
0066 1544 3039 4483 6782 8577
0126 1610 3064 4499 6877 8670
0346 1752 3161 4626 7064 8819
0481 2030 3201 4640 7133 8880
0527 2101 3226 4975 7149 8903
0802 2156 3250 5279 7307 8984
0819 2341 3294 5494 7327 9219
0918 2395 3318 5947 7562 9248
1136 2469 3647 6131 7679 9270
1168 2480 3654 6133 7832 9319
1178 2513 3674 6276 7921 9401
1242 2600 3756 6412 8019 9447
1251 2657 3757 6462 8320 9454
1294 2679 4045 6514 8370 9523
1337 2693 4076 6526 8489 9826
1383 2753 4215 6646 8544
1446 2981 4369 6662 8565

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 491632
2nd Prize Rs.7000/- 20428
3rd Prize Rs.3500/-
03372 17028 17493 37466 44687
46955 57528 65581 93450 93901
4th Prize Rs.200/-
0494 1210 2050 2879 2956
4289 5254 6527 7381 9499
5th Prize Rs.100/-
0827 0848 1376 3789 4053
4702 4825 7794 8492 9279
6th Prize Rs.50/-
0103 2235 3772 5054 6663 8169
0246 2316 3878 5515 6958 8171
0253 2369 4241 5591 6966 8412
0404 2511 4243 5639 7091 8447
0416 2775 4244 5784 7121 8601
0477 2795 4359 5842 7143 8695
0609 2875 4420 5856 7266 8862
0668 2881 4463 5862 7293 8897
0731 3147 4524 5952 7410 9042
0831 3192 4575 6048 7456 9292
1130 3355 4618 6216 7614 9544
1134 3385 4705 6230 7737 9589
1343 3522 4808 6277 7837 9653
1453 3665 4853 6365 7857 9661
1879 3679 4868 6449 7865 9974
1973 3691 4939 6471 7999
2073 3732 4976 6602 8083

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 221681
2nd Prize Rs.7000/- 25306
3rd Prize Rs.3500/-
09797 12355 33929 34422 42024
43113 73066 82906 87053 90621
4th Prize Rs.200/-
0665 1664 1841 3111 4457
4732 6258 6297 8906 9781
5th Prize Rs.100/-
0092 2112 3517 4813 8164
8240 8356 8707 9791 9852
6th Prize Rs.50/-
0051 1484 3291 5114 6182 8792
0234 1515 3353 5231 6350 8935
0277 1595 3466 5260 6461 8975
0433 1609 3510 5301 6619 8978
0532 1689 3774 5319 6876 9003
0560 1766 3810 5331 7013 9072
0566 1774 3911 5359 7067 9100
0635 1802 3926 5567 7460 9173
0954 1804 3976 5639 7534 9219
1027 1818 3984 5673 7725 9353
1072 1844 4125 5689 7737 9440
1129 1898 4554 5708 7936 9516
1229 1913 4670 5882 8147 9653
1326 1926 4929 5910 8448 9847
1333 2309 4962 6000 8558 9987
1366 2506 5034 6011 8680
1474 2760 5040 6125 8693

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 469815
2nd Prize Rs.7000/- 26109
3rd Prize Rs.3500/-
07259 09689 28835 33796 46989
52616 55636 81630 85282 99851
4th Prize Rs.200/-
0082 0324 1990 2894 3428
5687 7554 7683 8566 9226
5th Prize Rs.100/-
0836 1872 2433 3361 4248
5001 5508 5736 6836 6852
6th Prize Rs.50/-
0075 2069 3911 5825 7261 8787
0127 2155 4496 5851 7306 8798
0235 2345 4504 5890 7345 8938
0365 2347 4620 5969 7378 9262
0479 2428 4796 6036 7421 9264
0650 2569 4966 6322 7435 9284
0688 2659 4987 6342 7643 9334
0781 2685 5067 6400 7971 9385
0966 3267 5156 6456 7991 9539
1000 3299 5267 6480 7999 9572
1015 3315 5308 6540 8049 9582
1213 3399 5402 6688 8094 9801
1635 3400 5455 6785 8457 9915
1645 3404 5484 6984 8469 9971
1772 3534 5520 7006 8491 9984
1942 3678 5689 7068 8574
2034 3901 5733 7223 8643

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 982532
2nd Prize Rs.7000/- 70878
3rd Prize Rs.3500/-
11012 20348 24905 29197 39356
44464 47227 75170 84603 89390
4th Prize Rs.200/-
0171 0242 0572 0628 1245
3222 3345 5713 6097 9707
5th Prize Rs.100/-
1580 3002 3014 5746 5801
6384 7597 8883 9806 9993
6th Prize Rs.50/-
0104 2002 3902 5858 7225 8798
0129 2003 3916 5862 7275 8839
0288 2151 4382 5875 7450 8855
0603 2444 4482 5923 7532 8910
0644 3160 4527 6009 7610 8936
0665 3201 4537 6013 7732 9028
0705 3262 4561 6065 7911 9079
0777 3478 4697 6137 7982 9136
0867 3565 4784 6138 8040 9366
0909 3594 5239 6222 8141 9574
1045 3595 5384 6259 8168 9627
1291 3654 5426 6304 8169 9634
1407 3667 5475 6417 8211 9884
1618 3742 5553 6776 8228 9898
1704 3787 5599 6793 8363 9913
1855 3794 5660 7103 8443
1917 3866 5739 7115 8495

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 722688
2nd Prize Rs.7000/- 94678
3rd Prize Rs.3500/-
26225 40390 43586 53785 57734
67365 70020 78817 85661 89786
4th Prize Rs.200/-
0068 0118 1640 2554 4286
5299 6242 7130 7321 9732
5th Prize Rs.100/-
0288 1038 2088 2705 2996
3605 4267 5453 5629 5967
6th Prize Rs.50/-
0007 1605 3013 4571 6842 8516
0064 1762 3057 4778 6962 8624
0141 1890 3103 4845 7180 8797
0305 1931 3107 4883 7204 8850
0466 1955 3305 5010 7399 8864
0545 2178 3339 5150 7406 8916
0624 2275 3377 5164 7456 8960
0674 2367 3660 5274 7561 9118
0896 2398 3746 5298 7589 9170
0930 2500 3953 5495 7594 9714
0955 2561 4098 5601 7596 9767
0975 2578 4107 5603 7798 9823
1163 2633 4119 6069 7799 9853
1180 2650 4258 6098 7818 9914
1229 2711 4297 6338 7939 9921
1390 2751 4396 6599 8270
1517 2975 4443 6779 8507

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 875523
2nd Prize Rs.7000/- 28831
3rd Prize Rs.3500/-
11170 15050 22697 26481 30306
34741 65370 79507 85230 96779
4th Prize Rs.200/-
0536 0920 2981 4440 4805
5449 5509 5962 9816 9968
5th Prize Rs.100/-
0331 0562 1648 2112 2716
4546 5312 6175 7045 8809
6th Prize Rs.50/-
0255 1670 2914 4640 6727 8322
0278 1678 3034 4881 6899 8405
0436 1757 3209 4898 6904 8571
0501 1777 3249 5009 6922 8584
0519 1792 3329 5051 7010 8875
0533 1798 3500 5087 7261 8993
0540 2069 3618 5288 7383 9003
0657 2098 3633 5326 7385 9113
0865 2145 3882 5506 7450 9281
0956 2204 3885 5620 7561 9326
0964 2331 3908 5751 7615 9343
0967 2340 3975 5865 7631 9444
1035 2513 4036 5911 7759 9476
1257 2522 4040 6145 7850 9765
1269 2528 4074 6235 7944 9879
1290 2606 4305 6254 8159
1597 2862 4409 6522 8276

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 312123
2nd Prize Rs.7000/- 61061
3rd Prize Rs.3500/-
09248 09754 27296 28503 33330
39121 61100 76885 82823 90459
4th Prize Rs.200/-
2898 3009 3496 3539 4471
5104 5386 6028 7339 8502
5th Prize Rs.100/-
0357 2210 4065 4714 6017
7086 7261 8450 8555 8739
6th Prize Rs.50/-
0024 1358 3107 5449 7212 8564
0025 1513 3123 5659 7344 8695
0049 1566 3173 6085 7347 8753
0087 1689 3292 6224 7461 8787
0128 1739 3614 6330 7532 8858
0398 1784 3871 6331 7701 8979
0417 1977 3913 6409 7811 9073
0631 2094 4132 6429 7925 9184
0638 2363 4235 6542 8028 9249
0664 2367 4606 6546 8307 9406
0735 2445 4618 6677 8344 9469
0808 2505 4634 6790 8371 9585
0966 2618 4677 6845 8434 9590
1074 2748 4696 6864 8487 9735
1091 2814 4800 7009 8536 9996
1207 2942 5185 7059 8537
1216 2988 5300 7160 8560

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 338664
2nd Prize Rs.7000/- 27601
3rd Prize Rs.3500/-
02167 07314 21945 33513 40536
50135 70913 80860 90033 91751
4th Prize Rs.200/-
1769 2535 3572 4869 4961
5814 6857 9208 9570 9874
5th Prize Rs.100/-
0575 0579 1696 1946 2556
4511 8489 9159 9524 9611
6th Prize Rs.50/-
0015 1623 3218 4902 6902 8617
0109 1702 3361 5008 6941 8774
0172 1805 3592 5136 6965 8786
0185 1890 3651 5182 7242 8791
0234 1998 3816 5378 7291 9004
0346 2253 3823 5515 7497 9113
0588 2278 3931 5535 7543 9172
0599 2299 3975 5685 7609 9240
0661 2359 4017 5775 7790 9241
0852 2514 4179 6151 7951 9330
0898 2527 4351 6159 8175 9514
1042 2542 4388 6160 8188 9703
1078 2547 4467 6207 8347 9717
1092 2641 4681 6228 8410 9948
1101 2680 4738 6394 8444 9997
1461 2682 4825 6442 8539
1521 2882 4865 6836 8606

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 748947
2nd Prize Rs.7000/- 38586
3rd Prize Rs.3500/-
05952 33419 36665 50668 54502
72149 76024 78074 82347 98728
4th Prize Rs.200/-
0011 1192 1292 2526 4923
5392 6410 6892 7411 7743
5th Prize Rs.100/-
0310 0448 3130 5021 5150
5824 6247 8085 8135 8512
6th Prize Rs.50/-
0060 1990 3254 5108 6319 9449
0284 2006 3932 5165 6795 9527
0354 2069 3956 5367 6802 9587
0358 2126 3970 5404 7044 9602
0727 2227 4021 5412 7260 9633
0953 2250 4080 5446 7302 9669
1008 2253 4134 5507 7896 9677
1056 2259 4145 5528 8175 9682
1128 2297 4238 5591 8182 9755
1175 2346 4478 5597 8455 9866
1215 2483 4714 5795 8489 9890
1297 2546 4720 5853 8678 9920
1317 2945 4725 5981 8806 9925
1378 2957 4809 6043 8884 9940
1523 3081 4894 6158 9023 9955
1775 3091 4906 6180 9126
1832 3224 4939 6194 9134

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 351482
2nd Prize Rs.7000/- 62728
3rd Prize Rs.3500/-
16917 27477 38370 49802 51762
62134 73637 73875 84538 95533
4th Prize Rs.200/-
0097 0660 1820 2995 3091
3984 4645 7960 9086 9760
5th Prize Rs.100/-
0220 0449 1744 4208 5070
6384 6468 7156 7346 9697
6th Prize Rs.50/-
0072 1432 2840 4589 6226 7999
0170 1541 2843 4595 6356 8009
0419 1543 2960 4673 6480 8142
0513 1687 3077 4696 6481 8312
0539 1705 3163 4744 6498 8344
0540 1857 3339 4833 6521 8429
0594 1964 3452 4940 6545 8552
0629 2122 3708 5216 6622 8767
0690 2162 3812 5270 6858 8858
0723 2330 3846 5383 6871 8886
0887 2387 3903 5565 6939 9047
0987 2449 3910 5623 7038 9315
1054 2593 3983 5644 7233 9505
1080 2685 4075 5656 7496 9522
1335 2706 4268 5847 7565 9702
1399 2742 4368 5908 7615
1400 2812 4546 6016 7889

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 859635
2nd Prize Rs.7000/- 83800
3rd Prize Rs.3500/-
15108 15867 26306 37145 37900
48478 61456 72242 83177 94322
4th Prize Rs.200/-
0780 1542 1750 4563 4645
4730 5150 5198 6590 7894
5th Prize Rs.100/-
0968 2047 2552 5212 8117
8257 8799 9177 9556 9866
6th Prize Rs.50/-
0008 2082 3837 5641 7041 8993
0020 2156 3856 5675 7192 9022
0076 2166 3941 5719 7300 9067
0179 2178 4190 5861 7587 9090
0331 2216 4198 6018 7653 9133
0405 2273 4342 6267 7748 9169
0577 2495 4415 6344 7811 9192
0581 2526 4611 6463 7852 9374
0656 2621 4619 6495 7854 9389
0724 2765 4667 6511 7940 9419
0766 3071 4720 6614 8031 9439
0906 3182 4836 6626 8034 9463
0961 3318 4913 6630 8137 9464
1233 3465 5354 6720 8401 9676
1488 3577 5371 6867 8588 9899
1513 3673 5448 6893 8689
1911 3691 5553 6921 8735


# 16, 17న మహారాష్ట్రలో
# పవన్ ఎన్నికల ప్రచారం

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నారు.ఇటీవల కేంద్ర మంత్రి అమిత్‌షా ఆదేశాలను అనుసరించి ఆ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ పర్యటిస్తారు. ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పవన్ కల్యాణ్‌తో పాటే ఉంటారు. బిజెపి పెద్దల ఆహ్వానం మేరకు వారు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

ఆ రెండు రోజుల్లో అసెంబ్లీ సమావేశాలకు ఆ ఇద్దరు నేతలు అందుబాటులో ఉండకపోవచ్చు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో పార్టీలన్నీ ప్రచార సభలతో హోరెత్తిస్తున్నాయి. ఇప్పటికే మ్యానిఫెస్టోలు విడుదల చేశాయి. ఈ ఎన్నికల ఫలితాలను ఈ నెల 23న ప్రకటిస్తారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 20న జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 16, 17న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఎన్డీఏ తరఫున మహారాష్ట్రలో ప్రచారంలో పాల్గొననున్నారు.

# 22వరకు అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరిగే రోజులను చర్చల సమయాన్ని మరింత పెంచాల్సిన అవసరంఉందని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గతంలో బడ్జెట్ సమావేశాలు కనీసం 30 రోజుల జరిగేవని స్పీకర్ అనగా బడ్జెట్, డిమాండ్లు, గ్రాంట్లపై చర్చలకే మూడు వారాలకుపైగా సమయం ఉండేది. 1995 లో ఒకరోజు సభ నిరంతరాయంగా నిర్వహించడంతో తెలవారుజామున 4 గంటలకు భోజనాలు చేశామని సమావేశాల్లో అలాంటి సీరియస్‌నెస్ ఉండాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. సభాపతి అయ్యన్నపాత్రుడి అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఈ ఆసక్తికరచర్చ జరిగింది. సిఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కేశవ్ జనసేన తరపున మంత్రి నాదెండ్ల మనోహర్ బిజెపి పక్షనేత విష్ణుకుమార్‌రాజు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్, ముఖ్యమంత్రి ఈ విధంగా స్పందించారు. ఈసమావేశాలను 22వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు.

# చీఫ్ విప్‌గా జిఆర్ ఆంజనేయులు

>> మల దివ్య, థామస్, తోయక జగదీశ్వరి, కాలవ శ్రీనివాసులు, రెడ్డప్పగారి మాధవీ రెడ్డి, పిజివిఆర్ నాయుడు (గణబాబు), తంగిరాల సౌమ్య, యార్లగడ్డ వెంకట్రావు, జనసేన నుంచి అసెంబ్లీ విప్‌లుగా ఆరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, బిజెపి నుంచి విప్‌గా ఆదినారాయణ రెడ్డి నియామకం శాసనమండలి చీఫ్ విప్‌గా పంచుమర్తి అనురాధ, విప్‌లుగా కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, శాసన మండలి విప్‌గా జనసేన నుంచి హరిప్రసాద్‌లు నియమితులయ్యారు.

శాసన మండలిలో చీఫ్ విప్‌గా పంచుమర్తి అనురాధ నియమితులయ్యారు,విప్ పోస్టులో అయిదు జనసేనకు,ఒకటి బిజెపికి లభించింది.మండలిలో చీఫ్ విప్‌తో కలిపి ముగ్గురు విప్‌లో టిడిపికి రెండు,జనసేన ఒకటి లభించాయి. ఎపిలో నేటి మధ్యాహ్నం ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో విప్‌ల నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. ఇక ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు ఎంఎల్‌ఎలకు క్లాస్ పీకారు.ఎవ్వరు ఏమీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు.తన సహనానికి పరీక్ష పెట్టవద్దని అసహనం వ్యక్తం చేసారు.విపక్షాలకు అవకాశం ఇచ్చే రీతిలో మీ ప్రవర్తన ఉంటే సహించనన్నారు.

## జగన్ కేసు విచారణను మరో బెంచ్‌కి మార్చిన సిజెఐ

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టులో వై.కాంగ్రెస్ పార్టీ, మాజీ సిఎం జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిజెఐ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసు విచారణను మరో ధర్మాసనానికి అప్పగించింది. ఇప్పటి వరకు ఈ కేసులో వాదనలు విన్న సిజెఐ బెంచ్ తాజాగా మరో బెంచ్ ముందుకు పంపిస్తూ నిర్ణయం తీసుకుంది. అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ పై బయట ఉన్నారు,ఈ బెయిల్ ను రద్దు చేయాలంటూ రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పాటు ఈ కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి మార్చాలంటూ రఘురామకృష్ణరాజు మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే, సుప్రీంకోర్టు బెంచ్ మార్పు నిర్ణయానికి రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషనే కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అనేది తెలియరాలేదు.

## రఘురామ కృష్ణరాజు

>> ధ్వనులుచేసారు.మొదట ఈపదవికి జనసేన నుంచి అభ్యర్ధిని ఖరారు చేస్తారని అభిప్రాయ పడినప్పటికి తరువాత ఎన్డీఎ పక్షాల నాయకులు ఆ ఆలోచన మానుకున్నారు. ఆర్ఆర్ఆర్‌గా పేరుపొందిన కనుమూరి రఘురామ డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకోవాలని శాసనసభా పక్షనేత చంద్రబాబు స్పష్టం చేసారు. డిప్యూటీ సిఎం పవన్‌తో చర్చించిన మీదటనే కృష్ణరాజును అభ్యర్ధిగా అధికారికంగా ప్రకటించారు.

## వారం - వర్జ్యం

తేది : 13-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
ద్వాదశి మ.1.02
రేవతి రా.3.10
వర్జ్యం : సా.4.25-5.51
దు.ఉ.11.37-12.22
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరటచెందుతారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని ఎంతటి పనినైనా సాధిస్తారు.

**సింహం:** సాంకేతిక విద్యలపై ఆసక్తిచూపుతారు. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** ఉద్యోగులకు పదోన్నతులు, ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**తుల :** ముఖ్యమైన విషయాలలో నిదానంగా వ్యవహించటం మంచిది. తొందరపాటు నిర్ణయాలు తగదు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. మీ మాటకు సంఘంలో విలువ పెరుగుతుంది.

**మకరం:** అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలుయత్నాలు సాగిస్తారు.

**కుంభం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఊహించని విధంగా ఆహ్వానాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-11Pg3exHMNWJQERCL.qxd:13-11Pg3exHMNWJQERCL.qxd 1/1/02 6:37 AM Page 1



### మహిళల ఆర్థిక సహకారానికి బడ్జెట్‌లో

# రూ.3,341.82 కోట్లు



**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆడబిడ్డ నిధికి భారీగా నిధులు కేటాయించింది.19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు నెలకు రూ.పదహేను వందల (రూ.1,500) చొప్పున ఆర్థికసాయం అందిస్తామని కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారంలో ప్రకటించాయి. సూపర్‌సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో కీలక హామీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించింది. ఈ పథకానికి అప్పట్లో ఆడబిడ్డ నిధి అనే పేరు .పెట్టాటరు.తాజాగా మహిళాశక్తిగా నామకరణం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. మహిళలకు ఆర్థిక సహకార్థం పేరుతో ఆయా వర్గాలకు చెందిన వారికి 2024-25 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.3,341.82 కోట్లు కేటాయించింది. బీసీ మహిళలకు రూ.1099.78 కోట్లు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రూ.629.37 కోట్లు, మైనారిటీలకు రూ.83.79 కోట్లు, ఎస్సీ మహిళలకు రూ.1198.42 కోట్లు, గిరిజన మహిళలకు రూ.330.10 కోట్లు ప్రతిపాదించింది. జెండర్ బడ్జెట్‌లో ఈ నిధుల్ని ప్రత్యేకంగా చూపించింది.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మెకాలం వేతనాలు

**విజయవాడ నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు విడుదల చేసిందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది సర్కార్ ఈ మేరకు అంగీకారం తెలిపారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ . అయితే గత ప్రభుత్వ హయాంలో 20 డిసెంబర్ 2023నుండి 10 జనవరి 2024 వరకు 21 రోజులు సమ్మెలో పాల్గొన్నారు కేజీబీవీలలో పనిచేసే ఉద్యోగులు ఇక ఈ సమ్మె తర్వాత కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గౌరవ వేతనాన్ని 23 శాతం పెంచుతూ జనవరి 2024 లో ప్రభుత్వ మెమో విడుదల చేసింది.

2019కు ముందు గౌరవ వేతనం పెంచని వాళ్లకు 23శాతం మేర పెంచారు. అయితే 21 రోజులు సమ్మె కాలానికి గానూ వేతనం చెల్లించాల్సిందిగా మంత్రి నారా లోకేశ్ ని కోరారు. సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయూస్ ఫెడరేషన్ దీనికి మంత్రి నారా లోకేశ్ అంగీకారం తెలిపారు. ఆ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈ వేతనాలు విడుదల చేస్తూ శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీజేపి కూటమి ప్రభుత్వం.

## రాజ్యాంగ హక్కుల కోసం మాదిగలు ఐక్య పోరాటాలను చేయాలి :

### ఉత్తర కోస్తాంధ్రజిల్లాల ఎమ్మార్పీయస్ అధ్యక్షుడు యం.సుబ్బారావు




రాజవొమ్మంగిలో పాత్రికేయులతో మాట్లాడుతున్న యం.సుబ్బారావు

**రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త** రాజ్యాంగ హక్కులను పొందాలంటే మాదిగలు ఐక్యపోరాటాలను చేయాలని ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల ఎమ్మార్పీ యస్ అధ్యక్షులు ముమ్మిడివరపు చిన సుబ్బారావు పిలుపు నిచ్చారు. మంగళవారం అల్లూరి సీతా రామరాజు జిల్లా రాజవొమ్మంగి ఆండ్‌బి అతిథిగృహ ఆవరణలో జిల్లా ఎమ్మార్పీ యస్ సమావేశం జిల్లా అద్యక్షులు నిడమర్తి చినబాబు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు పాత్రి కేయులు సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి మద్ధత్తుతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ కమిటీని వేయడం, వర్గీకరణ తదుపరే ఉద్యోగాలు భర్తీ అని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. బ్రిటిషు కాలంలో నుండి అల్లూరి జిల్లాలో మాదిగలు ఉన్నారన్నారు. 1970సం. చట్టానికి ముందు ఏజెన్సీలో గల మాదిగలను కొండమాదిగలుగా గుర్తిస్తూ జీవో విడుదల అయినట్లు ఆరోపించారు. కాని నేటికీ మాదిగలుగానే జీవనాలను వెళ్ళదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మాదిగలకు అందించడంలో ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 2016సం.లో ఎమ్మార్పీయస్ వ్యవ స్థాపకులు మందకృష్ణమాదిగ రంపచోడవరం, దేవీపట్నం మండలాల్లో పర్యటించారన్నారు. వారికి ఉండటానికి ఇళ్ళు, రుణాలను ఇవ్వాలని మందకృష్ణ మాదిగ అన్నారన్నారు.

## వన్యకుల క్షత్రియుల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి సవిత



వన్యకుల క్షత్రియ నాయకులతో మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను నూతనంగా నియమితులైన ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సీఆర్ రాజన్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను సీఆర్ రాజన్ మంగళవారం కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ తో పాటు మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయబోనని, ప్రభుత్వ కార్యాక్రమాలను, పథకాలను ప్రజల్లో తీసుకెళతానని మంత్రికి వివరించారు. వన్యకుల క్షత్రియుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎంపికైన సీఆర్ రాజన్ కు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమందించే పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని రాజన్ కు మంత్రి సవిత సవిత సూచించారు. అనంతరం మంత్రి సవితను రాజన్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు గడువు పెంపు

**విజయవాడ,నవంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు 2024- 25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ప్రకటన జారీ చేసింది.ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతున్నంది. అక్టోబర్ 21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవగా.. తుది గడువు నవంబర్ 11వ తేదీతో ముగిసింది. తాజాగా ఈ గడువును పొడిగిస్తూ ఇంటర్ బోర్డు ప్రకటన జారీ చేసింది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును నవంబర్ 21వ తేదీ వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కృతిక శుక్లా ప్రకటన జారీ చేశారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 5వ తేదీ వరకు ఫీజు చెల్లించొచ్చని తెలిపారు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. మొదటి, రెండో ఏడాదికి కలిపి థియరీ పరీక్షలకు రూ. 1200 చెల్లించాలని ఆమె సూచించారు. హాజరు మినహాయింపు కోరేవారు ప్రైవేటు అభ్యర్థులుగా పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని, వీరు నవంబరు రూ. 1500 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఇక ఇంటర్మీడియల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1 నుంచి నిర్వహించే అవకాశం ఉంది. ఫిబ్రవరి రెండోవారంలో ప్రాక్టికల్స్ ఉంటాయి. వీటితోపాటు నైతికత, మానవ విలువలు, పర్యావరణ పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉంది.

## టిడిపి వీరాభిమాని మోహన్‌రావు

### - రూ.లక్షచెల్లించి పార్టీలో శాశ్వత సభ్యత్వం



**తిరుపతి,నవంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** ఆరుపదుల వయస్సు లోనూ తెలుగుదేశం పార్టీపట్ల వీడని అభిమానం...పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీరామారావుతో ఉన్న సాన్నిహిత్యం ఇప్పటికీ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నారు తిరుపతికి చెందిన మందలపు మోహన్‌రావు. ఎన్ని ఆటుపోట్లు, ఒడిదుడుకులు వచ్చినా,పదవులు లేకున్నా ఆయన పార్టీపట్ల అసహనం వ్యక్తం చేయలేదు. తిరుమలకు చెందిన ఈయన వ్యాపారరీత్యా భక్తుల సేవలో తరించి హోటల్ నడిపినా తదదనంతరం ఆయన తిరుపతికి దిగారు. తిరుపతిలో ఉంటున్న ఆయన ప్రతి ఏడాది పార్టీ చేపట్టే సభ్యత్వనమోదును తూచా తప్పకుండా తీసుకుంటారు. అయితే ఈ ఏడాది చంద్రబాబుపై వున్న విశ్వాసం, తెలుగుప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడాలనే ఆకాంక్షతో మందలపు మోహన్‌రావు లక్షరూపాయలు నగదు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం పొందారు. ఆయన మంగళవారం ఉదయం తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వం తీసుకున్నారు. సినీయర్‌నాయకుడు మందలపుమోహన్‌రావును పలువురు పార్టీ నేతలు అభినందించారు.

## అరబ్ దేశాల శిక్షలు, చట్టాలు చెప్పి భయపెడుతున్నారు

**మాజీమంత్రి అంబటి రాంబాబు**

**విజయవాడ నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పులి మీద స్వారీ చేస్తున్నాడనీ ఆ పులి మిమ్మల్నే తింటుందని వైసీపీ సీనియర్ నేత గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోషల్ మీడియాపై కక్ష్య గట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియాను చిందర వందర చేయాలని చంద్రబాబు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీకి చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టులను అక్రమ అరెస్టు చేశారని విమర్శించారు. సుధారాణి ఆమె భర్త ఎక్కడికో తీసుకు వెళ్లిపోయారని అన్నారు. సోషల్ మీడియాలో ఏం పోస్టులు పెట్టారు అనేది నిర్ణయించేది పోలీసులు కాదు అందుకు న్యాయస్థానాలు ఉన్నాయన్నారు. వర్రా రవీంద్రారెడ్డిని సుధారాణిని అర్ధరాత్రి న్యాయమూర్తి ఇంటి వద్ద హాజరు పరిచారని అర్థరాత్రి న్యాయమూర్తులు ఇళ్ల వద్ద హాజరు పెట్టాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. పౌర సమాజంలో ప్రజాస్వామ్యంఉందా అని అడిగారు. కోయా ప్రవీణ్ అనే సీనియర్ అధికారి మాటలు దారుణంగా ఉన్నాయన్నారు.

# రైలింజన్‌కే ఓటు.. అభివృద్ధికి చోటు!

### - రైల్వే సిబ్బంది ప్రధాన డిమాండ్ల సాధనకు అవిశ్రాంత పోరాటం - ప్రత్యర్థి యూనియన్ అసత్య ప్రచారాలను నమ్మవద్దు - ఎన్నికల సభలో ఎన్‌ఎఫ్‌ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య




కార్మికులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎన్‌ఎఫ్‌ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాఘవయ్య

**గుంతకల్లు రైల్వే,నవంబరు 12,ప్రభాతవార్త** రైల్వే సిబ్బంది ప్రధాన డిమాండ్ల సాధనకై అవిశ్రాంతంగా పోరాడుతున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్‌ఎఫ్‌ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి,దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య రైల్వే సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న నేపథ్యంలో ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన, అదనపు ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్, గుంతకల్లు డివి జనల్ అధ్యక్ష, కార్యదర్శులు బాబు, ప్రభాకర్‌లు ప్రసం గించారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి యూని యన్ అసత్య ఆరోపణలు, ప్రచారంపై ఆయన తనదైన విశిష్ట శైలిలో సుతిమెత్తగా మెత్తగా చురకలంటించారు. ఎంప్లాయిస్ సంఘ్ రైల్వే కార్మికులకు చేసిన ప్రయోజనాలను ఆయన వివరించారు. రైల్వేరన్నింగ్ సిబ్బందికి 70శాతం కిలోమీటరేజ్ అలవెన్స్‌ను ఆదాయపు పన్నును నుంచి మినహాయించడంతో పాటు రన్నింగ్,భద్రతా విభాగాలకు చెందిన సిబ్బందిపై వేధింపులు,కక్షసాధింపు చర్యలను నిరోధించడం,స్పాడ్ నిర్వచనాన్ని సమీక్షించాలని, ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానానికి సమానంగా,ఏకీకృత పెన్షన్ విధానాన్ని అమలుకై కృషి చేస్తామన్నారు. డాక్టర్. ఆక్రాయిడ్ ఫార్ములా మేరకు కనీస వేతనాన్ని నెలకు రూ.32,500ను చెల్లించడంతో పాటు,8వ వేతన సంఘాన్ని తక్షణ ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వంపై పోరాడి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ విధానంపై గల వేతన సీలింగ్‌ను తొలగించే డిమాండ్‌తో పాటు కోవిడ్ మహమ్మారి కారణంతో 2020జనవరి నుంచి 2021వరకు నిలిపివేసిన కరువు భత్యాన్ని/డిఆర్‌లను తక్షణం చెల్లించేందుకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని,12గంటల పనివిధానాన్ని రద్దు చేసి 8గంటల పనివిధానాన్ని సాధించేందుకు టెక్నీషియన్ గ్రేడ్-02పోస్టులను,గ్రేడ్-1 పోస్టు లతో విలీనం చేసేందుకు రైల్వేలోని అన్ని కేటగిరీలకు గ్రేడ్ పే రూ.4,600లకు బదులుగా రూ.4,800(లెవెల్-8)ను అమలు చేయడంతో పాటు రైల్వే సిబ్బందికి సంబంధించిన అనేక ప్రధాన సమస్యల సాధనకై అవిశ్రాంతంగా పోరాడుతున్నట్లు తెలిపారు. కావున రైల్వే సిబ్బంది ప్రతిఒక్కరు కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఎన్నికల గుర్తు అయిన రైలింజన్‌పై తమ అమూల్యమైన ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సభలో పూర్వపు డివిజనల్ అధ్యక్షుడు ఖాజాగరీబ్ అన్ నవాజ్,సిడబ్ల్యు సభ్యులు కుళ్లాయప్ప,డిప్యూటీ డివిజనల్ కార్యదర్శులు డిఎన్‌రెడ్డి, కె మల్లికార్జున,అధిక సంఖ్యలో సంఘ్ నాయకులు,కార్యకర్తలు,రైల్వే సిబ్బంది పాల్గొన్నారు. బ్రాంచిల వారిగా సమీక్ష : అనంతరం స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని 25బ్రాంచిల అధ్యక్ష,కార్యదర్శులతో సమావేశమైనారు.



టిడిపి రాష్ట్ర కార్యదర్శి హేమ భారదరావు శాప్ ఛైర్మన్ రవినాయుడు సత్కరిస్తున్న దృశ్యం

## దేశంలోనే అత్యుత్తమంగా క్రీడా రంగాన్ని అభివృద్ధిపరుస్తాం

### శాప్ అధ్యక్షుడు రవినాయుడు

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యుత్తమంగా క్రీడా రంగాన్ని అభివృద్ధిపరిచే విధానాన్ని తీసుకొచ్చామని, అంతే చిత్తశుద్ధితో ఆ విధానాన్ని అమలు చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమ భారదరావు శాప్ ఛైర్మన్ రవినాయుడిని మంగళవారం కలిశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆమోదించిన స్పోర్ట్స్ విధానం పట్ల భారదరావు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ క్రీడారంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. అనంతరం పలు అంశాలపై వారిరువురూ చర్చించారు.ప్రభుత్వం తీసుకుని వచ్చిన నూతన క్రీడా పాలసీకి మంచి స్పందన లభిస్తోంది,.ఉద్యోగాల్లో క్రీడా కోటాను 3శాతం పెంచామన్నారు.ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవినీతి,అక్రమాలు వెలుగులోకి తీసుకుని వస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## నేడు కైశికద్వాదశి ఆస్థానం

### - ఉగ్ర శ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వం స్వామిగా అవతరించారని, కార్తీకమాసంలో వచ్చే ద్వాదశిని పవిత్రమైన కైశికద్వాదశిగా పేర్కొన్నారు. నేటి వేకువజామున కైశికద్వాదశి ఆస్థానం ఆలయంలో జరగనుంది.నేడు సూర్యోదయానికి ముందే ఆలయంలో కొలువైన శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాస మూర్తి ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు వేంచేపుచేసి మాఢవీధుల్లో ఊరేగిస్తారు. ఏడాదిలో ఒక్క కైశికద్వాదశిరోజు మాత్రమే ఈ ఊరేగింపు ఉంటుంది. అనంతరం ఆలయంలోపల బుధవారం ఉదయం 6గంటల నుండి 7.30వరకు ఆస్థానం పురాణపారాయణం నిర్వహిస్తారు.

## 17న తిరుమలలో కార్తికవనభోజనం

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసం పురస్కరించుకుని కలియుగ వైకుంఠం తిరుమలలో 17వతేదీ ఆదివారం కార్తీకవనభోజనాన్ని టిటిడి నిర్వహిస్తోంది. తిరుమలలో పార్వేటమండపం సమీపంలో ఉసిరిచెట్ల మధ్య ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పరిపాటి. ఆ రోజు ఉదయం ఆలయం నుండి మలయప్పస్వామి చిన్న గజవాహనంపై, శ్రీదేవిభూదేవి అమ్మవారుప్ల పల్లకీపై ఊరేగింపుగా బయలుదేరి పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం చేరుకుంటారు. ఉదయం అక్కడ ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం కార్తీకవనభోజన కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంతో ఆలయంలో జరిగే ఆర్జితసేవలు రద్దుచేసింది.

## 15న దత్తక్షేత్రంలో రుద్రహోమం

**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకపౌర్ణమి సందర్భంగా 15వతేదీ శుక్రవారం నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలోని అవధూత శ్రీదత్తాత్రేయ మందిరంలో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేక సహిత రుద్రహోమం నిర్వహిస్తున్నారు. దత్తమందిరం ఆలయం ప్రాంగణంలో ఉదయం 8గంటలకు జరిగే ఈ రుద్రహోమంలో పాల్గొనే భక్తులు నేరుగా రావచ్చన్నారు. ఇంకా హోమంలో పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు 9908973699, 6302616897 నంబర్లకు సంప్రదించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## 'కన్నప్ప' చిత్రం డిసెంబర్‌లోనే

### - తిరుమలలో నటుడు మంచు విష్ణు



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** భక్తిరసచిత్రం కన్నప్ప విడుదల ఇంకా ఆలస్యమవుతుందని, డిసెంబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నట్లు సినీనటుడు మంచు విష్ణు తెలిపారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మించడం జరుగుతుందన్నారు. సినీనటుడు మంచు విష్ణు మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి రావడంతో టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు

### రాష్ట్రపతి, గవర్నర్‌లకు ఫిర్యాదుచేసిన వైఎస్సార్సీ

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలతో తమ సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి, గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో వాక్‌స్వేచ్ఛ లేకుండా పోయిందని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. కస్టడీలో కార్యకర్తలు ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారని తెలిపింది. కల్పిత కేసులు పెడుతున్నారని, ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ జోక్యం చేసుకోవాలని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభ్యర్థించింది. "ఆంధ్రప్రదేశ్‌లో వాక్‌స్వేచ్ఛను అణచివేయడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. సోషల్ మీడియా కార్యకర్తలపై ఏపీ పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారు. దాఖలైన పన్నెండు హెబియస్ కార్పస్ పిటిషన్‌లతో అక్రమ నిర్బంధాలు, అర్ధరాత్రి అరెస్టులు, కుటుంబాలపై వేధింపులు. కస్టడీలో కార్యకర్తలు ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారు. విమర్శకులు, పాత్రికేయులు, రాజకీయ సంబంధం లేని వ్యక్తులను కూడా లక్ష్యంగా చేసుకోవడానికి కల్పిత కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై బీఎన్ఎస్ సెక్షన్ 111(2)ని ప్రయోగిస్తున్నారు. ఇది అన్యాయం.

ఇటువంటి చర్యలు రాజ్యాంగ స్వేచ్ఛ, సుప్రీంకోర్టు తీర్పులు, ప్రజాస్వామ్య పాలనపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయి. న్యాయాన్ని కాపాడానికి, భావప్రకటనా స్వేచ్ఛను రక్షించడానికి మీరు జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తున్నాం" అని వైకాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది.

## టిడిపి అంటేనే నాయకులను తయారుచేసే కర్మాగారం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**నచివాలయం,నవంబర్ 12,ప్రభాతవార్త :** బడ్జెట్ సమావేశాలపై సభ్యులందరికి అవగాహన సదస్సులో పాల్గొన్నామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి,జనసేన,బిజేపి సభ్యులందరూ పాల్గొన్నారు.టిడిపి అంటేనే నాయకులను తయారుచేసేకర్మాగారం. చంద్రబాబు తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు అంత సీనియర్ నాయకుడ ఎవరూ ఉండరు.ఈనేపథ్యంలో మొదటిసారి ఎమ్మెల్యే ఐనప్పుడు,మంత్రి ఐనప్పుడు,ముఖ్యమంత్రి ఐనప్పుడు సభ ఏలా నడిచేదో,ఇప్పుడేలా జరుగుతుందో మాకందరికీ వివరించారు.సభ అంటే గతంలో హుందాగా జరిగేదని చెప్పారు.గత ప్రభుత్వంలోసభా సాంప్రదాయాలను తుంగలో తొక్కారు. 2019-24మధ్య జరిగింది గౌరవ సభ కాదు కౌరవ సభ. చంద్రబాబు నాయకత్వంలో సభను హుందాగా నడిచేలా తీర్దిదిద్దుతారు.మాకు కూడా జిల్లా,నియోజకవర్గం,రాష్ట్రస్థాయి సమస్యలు చర్చించాలని సీఎం సూచించారు.ప్రజా సమస్యలపై మాట్లాడాల్సి వస్తుందనే వైసిపి నాయకులు సభకు దుమ్మా కొట్టారు. నేడు సభ్యులందరికి బడ్జెట్ సమావేశాలపై అవగాహన కలిగించారు.జరిగిన ఎన్నికల్లో గెలిచి నేటు 84 మంది కొత్త ఎమ్మెల్యేలు సభకు వచ్చారు.వారందరికీ ఈ అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది.గతంలో సభ ఎలా ఉండేది,ఇప్పుడు ఎలా ఉంటుంది అనేది మాకు వివరించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వానికి మొదటి బడ్జెట్.అందుకే సభను హుందాగా నిర్వహిస్తున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, నసీర్ అహ్మద్

13-11pg6exHMNWJQEP.qxdo/p:13-11pg6exHMNWJQEP.qxd 1/1/02 7:27 AM Page 1



# సామాజిక మాధ్యమాల్లో నాపై తప్పుడు పోస్టింగులు పెట్టిస్తున్నారు

## - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో తన అన్న తనపై తప్పుడు పోస్టింగులు పెట్టిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరో పర్యాయం తీవ్ర ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో తాను కూడా బాధితురాలేనని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల ద్వారా తనపై ప్రచారం వెనుక ఉన్నది జగనే అని స్పష్టం చేశారు. నాపై దుష్ప్రచారం జరుగుతుంటే ఆయన ఆపలేదు... దానర్థం ఏమిటి? ఆ అసభ్యకర ప్రచారాన్ని ఒకరకంగా ఆయన ప్రోత్సహించినట్టే కదా! అని షర్మిల వ్యాఖ్యానించారు. జగన్ వద్దు అని చెప్పి ఉంటే ఆ ప్రచారం అప్పుడే ఆగిపోయి ఉండేదని అన్నారు. వైసీపీ సోషల్ మీడియా ఓ సైతాన్ ఆర్మీలా తయారైందని పేర్కొన్నారు. వాళ్లకు వ్యతిరేకంగా ఉండేవారిపై సోషల్ మీడియాలో దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలు రాజకీయాల్లో కొనసాగాలంటే భయపడే పరిస్థితి తెచ్చారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పుడు పట్టుబడ్డ వాళ్లంతా విషనాగులేనని, ఆ సోషల్



మీడియా విషనాగులతో పాటు అనకొండను కూడా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందని షర్మిల ఉద్ఘాటించారు. ఇక, అసెంబ్లీ సమావేశాలకు వెళ్లను అనడం జగన్ అహంకారానికి నిదర్శనం అని విమర్శించారు. జగన్ కు ఒకప్పుడు 151 స్థానాలు ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు 11 స్థానాలకే పరిమితం చేశారని, జగన్ అక్రమాలు, అవినీతిని ప్రజలు గమనించారని షర్మిల వివరించారు. ప్రజల తీర్పుపై జగన్ కు గౌరవం ఉండాలని హితవు పలికారు. సభలో మైకు ఇవ్వలేదంటే, అది మీ స్వయంకృతాపరాధమే అని వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెళ్లడానికి కాదా? మరి ప్రజల ఓట్లతో గెలిచి అసెంబ్లీకి హాజరుకాకపోవడం అంటే ప్రజలను వెన్నుపోటు పొడిచినట్టు కాదా? అని షర్మిల విమర్శించారు.

అసెంబ్లీకి గైర్హాజరవడం ద్వారా వైసీపీ ఎమ్మెల్యేల అజ్ఞానం ఏంటో బయటపడిందని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు, అసెంబ్లీకి వెళ్లబోమని చెప్పి ఓట్లు అడిగారా? అని నిలదీశారు. మీకు సత్తా లేకపోతే రాజీనామా చేయండి అంటూ డిమాండ్ చేశారు.



**విజయనగరం, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి :**

# మాదక ద్రవ్యాలను సంకల్పంతో నియంత్రిద్దాం

## - విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి

యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చూడడంతో పాటు వాటి అలవాటు నుంచి వారిని దూరం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు విశాఖ రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టామని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు రూపొందించిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి రోజూ చర్యలు చేపడుతుందని ఆయనన్నారు. విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆధ్వర్యంలో జరిగిన సంకల్పం కార్యక్రమంలో డీఐజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని డ్రగ్స్‌ను న్యాయబద్ధంగా తయారు చేస్తూ వైద్యంలో వినియోగిస్తుంటే మత్తు కలిగించే గంజాయి, నల్ల మందు పంటలను అక్రమంగా పండిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో పది వేల ఎకరాల్లో గంజాయి పంటను నాశనం చేసి మూడు వేల మందిని అరెస్టు చేశామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం ఏవిధంగా ఉంటుంది, మాదక ద్రవ్యాల ప్రభావం వ్యక్తుల కేరియర్‌ను, మానవ జీవితాలను ఏ విధంగా నాశనం చేస్తాయన్న విషయాలు వైద్య వృత్తిలో ఉన్న విద్యార్థులకు తెలుసునన్నారు. డ్రగ్స్ నియంత్రణ అన్నది సమాజానికి పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు అరెస్టులతో పాటు ఆ యా మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించడంతో సమాజానికి మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఒక్కసారి డ్రగ్స్‌ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కానీ వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశీల, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎస్.అప్పలనాయుడు, పలు వురు సిఐలు, ఎస్.ఐలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త** నగరంలో గోపాలపట్నం 89వ వార్డు యల్లపువాని పాలెంలో విషాధం నెలకొంది. 10వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్వేశ్వరరావు అనే విద్యార్థి మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డడు. ఆయనకు ఆరోగ్య బాగుండలేక కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు సమాచారం మేరకు ఘటన స్థలానికి గోపాలపట్నం పోలీసులు చేరుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న గోపాలపట్నం పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

# హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌చేస్తున్నారు

## - సిఎం చంద్రబాబుపై వైఎస్సార్సీ నేత బి.కరుణాకర్‌రెడ్డి ధ్వజం

**చిత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతి నెలా ఎదో ఒక డైవర్షన్ పాలిటిక్స్‌తో రాజకీయం చేసి సిఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజలను ప్రక్కతోవ పట్టిస్తున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా అధ్యక్షులు బి.కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. చిత్తూరు వైకాపా కార్యాలయంలో మంగళవారం చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి అధ్యక్షతన చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా వైకాపా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వంను తరిమికొట్టడానికి ప్రతి వైకాపా నాయకులు, కార్యకర్త కలసికట్టుగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి నాయకత్వంను బలపరచడానికి తాను ఒక సైనికుడిగా పని చేస్తానన్నారు. అలాగే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో చిత్తూరు నుండి ఎంసి విజయానందరెడ్డిని గెలిపించడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ ప్రస్తుత సిఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేజిక్కించుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటి వరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ సిఎం నారా చంద్రబాబునాయుడు తనకు కావాల్సిన వారికి నిధులు కుమ్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని వైకాపా కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు జనసేన పార్టీ అధ్యక్షుడి హోదాలో ఏది పడితే అది మాట్లాడిన ప్రస్తుత డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ప్రస్తుతం ఏమి చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జిల్లా పార్టీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.



వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైకాపా అధ్యక్షులు బి.కరుణాకర్‌రెడ్డి.

చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకున్న సిఎం నారా చంద్రబాబు నాయుడును ప్రజలు ప్రస్తుతం ప్రశ్నిస్తున్న ప్పటికీ సమాధానాలు ఇవ్వడం లేదన్నారు.

# ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం!

**నంద్యాల,నవంబరు 12,ప్రభాతవారతప్రతినిధి** మానవునిమేదాశక్తి నానాటికి పెరిగే కొలది మనుషులు మృగాలుగా మారుతున్నారు. ఏడు సంవత్సరాల చిన్నారిపై అత్యాచారం చేసిన సంఘటన నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది, బేతంచెర్ల మండలంలోని కొలుముల పల్లి గ్రామంలో 7 సంవత్సరాల చిన్నారి ఇంటి బయట ఆడుకుంటుండగా ఇంటిపక్కలో ఉన్న ఎల్లయ్య 35 సంవత్సరాలు వయస్సు ఉండే మానవ మృగం ఆ చిన్నారిని ఈ నెల 7 తేదిన అత్యాచారం చేశాడు.చిన్నారికి తీవ్ర రక్త స్రావం కావడంతో చిన్నారి కేకలు వేసింది.ఆ చిన్నారి కేకలు విన్న స్థానికులు కామాంధుని పట్టుకునేందుకు ప్రయత్నిం చేశారు కాని పలితం లేదు. తప్పించుకుని పరార్ అయ్యాడు. బేతంచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసుకుని కామాందుని కోసం గాలిస్తున్నారు.

# లోకో పైలట్‌లు అప్రమత్తంగా ఉండాలి

## రైల్వే భద్రతా సమావేశంలో జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే,నవంబరు 12,ప్రభాతవార్త** రోజురోజుకు చలితీవ్రత పెరుగుతున్నందున శీతాకాలంలో రైల్వే లోకో పైలట్‌లు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ కోరారు. తెలుగు రాష్ట్రాల రైల్వే భద్రతా సమీక్ష సమావేశం మంగళవారం రైల్ నిలయంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన భద్రతాధికారి కె వెంకట రమణారెడ్డి, పిసిసిఎం కె.పద్మజ,పిసిఎండి డాక్టర్ సి.కె. వెంకటేశ్వర్లు ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ప్రధాన ఉన్నతాధికారులతో పాటు,వీడియో కాన్ఫరెన్స్ లో గుంతకల్లు డిఆర్ఎం విజయ్‌కుమార్ సహ హైదరాబాద్,సికింద్రబాద్, విజయవాడ,గుంటూరు,నాందెడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్ఎంలు పాల్గొన్న ఈ సమావేశంలో జిఎం జైన్ మాట్లాడుతూ పొగమంచు గుర్తించే పరికరాల సహాయంతో శీతాకాలంలో రైళ్ల సమయపాలన,భద్రత నిర్ధారణలను దృష్టిలో ఉంచుకుని రైలు మార్గాల నిర్వహణ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలన్నారు. జోన్‌లో మంచును,పొగను గుర్తించే పరికరాలు,అగ్నిమాపక పరికరాల నిల్వల స్థితిగతులపై చర్చించి అన్నిరకాల అగ్నిమాపక భద్రతా పరికరాలను సరిపడా నిల్వలు ఉండేలా చూడాలన్నారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగినంత నిల్వలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భద్రతా మార్గదర్శకాలు,సురక్షితమైన పని పద్ధతులను పాటిస్తూ ఆకస్మిక భద్రతా తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండ అన్ని రైల్వే సైడింగ్‌ల వద్ద లోడింగ్/అన్‌లోడింగ్ పాయింట్‌ల వద్ద సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. జోన్‌వ్యాప్తంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల తొలగింపు స్థితిగతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రోడ్ అండర్ బ్రిడ్జిలు(ఆర్‌యుబి) రోడ్ ఓవర్ బ్రిడ్జిల(ఆర్‌ఓబి) నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



భద్రతపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే జీఎం ఎ.కె జైన్

# గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులకు రూ. 2.27 కోట్ల నిధులు విడుదల : మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల ఫీజిబులిటీ స్టడీ కోసం రూ. 2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని అన్నవరం, తాడేపల్లి గూడెం, ఒంగోలులో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ప్రతిపాదనలు చేసామన్నారు..ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అదనంగా మరో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా.. ఆ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మోలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని అన్నవరం, తాడేపల్లి గూడెం, ఒంగోలు ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం ద్వారా ప్రయాణీకులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న ఆలోచన సాకారం అవుతుందన్నారు.. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. దీంతో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దీనికి సంబంధించి కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ - 1670 ఎకరాలు, తాడేపల్లి గూడెం - 1123 ఎకరాలు, శ్రీకాకుళం - 1383 ఎకరాలు, తుని - అన్నవరం 787 ఎకరాలు, ఒంగోలు - 657 ఎకరాలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగింది. అనంతరం ప్రతిపాదిత 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి గుర్తించిన భూమిలో సాధ్యాసాధ్యాలపై ముందస్తు అధ్యయనంకు ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒక సాంకేతిక కమిటీ, అక్కడ అధ్యయనం చేయనుందన్నారు.. ఈ అధ్యయనంలో 9 అంశాలు (ప్రతిపాదిత భూమిలో జూబిలీ 84 వ్యవస్థ, రెవెన్యూ మ్యాప్, ప్రతిపాదిత భూమి లైన్ డైయాగ్రమ్ స్కెచ్, ప్రతిపాదిత భూమి విండోర్స్ డయాగ్రమ్, కాంటూర్ మ్యాప్, ప్రతిపాదిత సైట్ లో ప్లాన్ చేయబడిన క్రిటికల్ ఎయిర్ క్రాఫ్ట్ టైప్, 1:50000 లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, గత 10 ఏళ్లలో మెటలార్జికల్ డిపార్ట్ మెంట్ డేటా, టైప్ ఆఫ్ ఆపరేషన్స్ డిసైర్డ్ (జునీలి) ప్లు (నీలి) ) ప్రతిపాదిత ఎయిర్ పోర్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన భూమిలో అధ్యయనం చేయనున్నారు.

# వైఎస్సార్సీ కార్యకర్తలపై కేసు నమోదుపై న్యాయపోరాటానికి సిద్ధమవుతున్న మాజీ సిఎం జగన్

**ఒంగోలు, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ సోషల్ మీడియా యాక్టివ్ లిస్టులపై కేసులు నమోదు అవుతుండడంతో వైసీపీ అలర్ట్ అయింది. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన నెల రోజుల్లోనే సోషల్ మీడియా బృందాలను యాక్టివేట్ వేసుకుంది. అధికారంలో ఉన్న సమయంలో ఐ ప్యాక్ బృందాలు సోషల్ మీడియా కంటెంట్ తయారీలో భాగస్వాములుగా ఉండేవి. దాంతో పాటు వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు కూడా జిల్లా మండల స్థాయి వరకు ఉన్నారు. పార్టీ అభిమానుల్లో యువకులు, ఉత్సాహవంతులను గుర్తించి వారిని సోషల్ మీడియా ప్రచారానికి వినియోగించుకున్నారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా పలు విమర్శలు వచ్చాయి. న్యాయమూర్తులపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పలువురిపై సీబీఐ కేసులు కూడా నమోదు చేసింది. ఆ తరువాత ఆయా వ్యవహారం సర్దుమనిగి పోయింది. వైసీపీ అధికారానికి దూరమైన తరువాత కొద్ది రోజులకే ఆ పార్టీ సోషల్ మీడియా టీమ్స్ యాక్టివ్ అయ్యాయి. ప్రభుత్వ వైఫల్యాలు, రాజకీయ విమర్శలతో ఆ పార్టీ ఎక్స్, ఫేస్‌బుక్, ప్లాట్‌ఫామ్‌లపై, కూటమి పార్టీలపై విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వైసీపీలో యాక్టివ్‌గా ఉండే వారిని గుర్తిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాజకీయ ప్రత్యర్థులపై అనుచిత వ్యాఖ్యలు అసభ్యదోషణలకు పాల్పడిన ఖాతాలను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తిస్తున్నారు. వీరిలో చాలా మంది పాత ఖాతాలను, పోస్టులను డిలీట్ చేసిన వారిని పోలీసులు గుర్తిస్తున్నారు. ఒక పొలిటికల్ కంటెంట్‌ను వాట్సప్ గ్రూపుల్లో క్షేత్రస్థాయికి చేరుతున్నట్లు గుర్తించిన పోలీసులు వాట్సప్ కంటెంట్ షేర్ చేసే వాళ్ళని కూడా నోటీసులు ఇస్తున్నారు. తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఉన్న వారు వ్యతిగత ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. గత పది రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా కేసులు నమోదయ్యాయి. జగన్ రాజకీయ ప్రత్యర్థులపై అసభ్యదోషణలతో విరుచుకుపడే ఖాతాలను పోలీసులు గుర్తిస్తున్నారు. ట్రోల్ హ్యాండిల్స్‌ను గుర్తించి వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో కీలకంగా ఉండే వారిని పోలీసులు గుర్తించారు. వారిపై పలు ప్రాంతాల్లో ఫిర్యాదులు ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా బృందాలను లీడ్ చేస్తున్నవారిపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తుండటంపై ఆ పార్టీ అధ్యక్షుడు కూడా దృష్టి సారించినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సోషల్ మీడియా కార్యకర్తలను కాపాడుకోవడానికి లీగల్ టీమ్స్‌ను సిద్ధం చేస్తున్నట్లు చెప్తున్నారు. సోషల్ మీడియా వ్యవహారంలో వైసీపీ అధ్యక్షుడు కూడా బాధితుడే అని, జగన్ కుటుంబ సభ్యులపై దుష్ప్రచారం జరుగుతున్నా పోలీసులు కట్టడి చేయడం లేదని, ఆర్గనైజ్డ్‌గా ఈ వ్యవహారం సాగుతుందని వైసీపీ భావిస్తుంది. వైసీపీ కేడర్, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడానికి కొద్ది మందిపై వేర్వేరు ప్రాంతాల్లో కేసులు నమోదు చేసి మిగిలిన వారిని అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ భావిస్తుంది. కేసులు ఎదుర్కొంటున్న

వారికి న్యాయసాయం అందించడంతో పాటు జైలుకి వెళ్లిన వారిని జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అండగా ఉంటామని చెబుతున్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి స్వయంగా కొంత మందిని పరామర్శిస్తారని చెబుతున్నారు. సోషల్ మీడియా

బృందాల్లో మనో ధైర్యం నింపడంతో పాటు వారిని ప్రోత్సహించడానికి ఏమి చేయాలనే దానిపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ కార్యకర్తలపై చేస్తున్న అభియోగాలు, ఆరోపణలు, అధికార కూటమి పార్టీల సోషల్ మీడియా విభాగాలు కూడా చేస్తున్నాయని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆ పార్టీ ప్రశ్నిస్తున్నది

# బయో ఇంధన రంగంలో రిలయన్స్ భారీ పెట్టుబడులు

## మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,నవంబర్ 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తొలి ఐదునెలల్లోనే రిలయన్స్ ఎనర్జీ సంస్థ బయో ఇంధన ప్రాజక్టులో రూ.65వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఐటి,విద్య శాఖలమంత్రి నారా లోకేష్ అన్నారు.రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో బయో ఇంధన ప్రాజెక్టుకు సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు ఏపి ప్రభుత్వ ఉన్నతాధికారుల నడమ అవగాహన ఒప్పందం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ తాను ముంబై లో రిలయన్స్ ఛైర్మన్‌ముఖేష్ అంబానీ,రిలయన్స్ ఎనర్జి అధినేత అనంత్‌అంబానీతో చర్చలు జరిపిన 30రోజుల్లోనే ఒప్పందం జరగడం చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు.డిసెంబర్ 28న ప్రకాశం జిల్లా కనిగిరిలో తొలి బయో ఇంధన ప్రాజెక్టు శంకుస్థాపన జరుగుతుందని,రాబోయే మూడేళ్ళలో రాష్ట్రవ్యాప్తంగా 500ప్లాంట్ల ఏర్పాటు పూర్తిచేస్తారని చెప్పారు.తొలిప్రాజెక్టు వచ్చే ఏడాది డిసెంబర్ 28నాటికి పూర్తిచేస్తామని రిలయన్స్ ఎనర్జీ ఏపి ప్రతినిధి ప్రసాద్ తెలిపారు.మంత్రి లోకేష్‌స్పందిస్తూ రిలయన్స్ బయో ఇంధన ప్రాజెక్టుకు ఏపి ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. రిలయియన్స్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ఏపి ప్రజలతోపాటు పారిశ్రామిక వేత్తల్లో విశ్వాసాన్ని పెంపొ ందిస్తుందన్నారు. 5ఏళ్ళలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాన్నారు.

# ఎఎన్‌యును సందర్శించిన జపాన్ బృందం

## - నలుగురుసభ్యులతో కూడిన టోయమా ప్రిఫెక్చర్ బృందం పర్యటన

### - ఉన్నత విద్య మండలి తాత్కాలిక ఛైర్మన్ ఆచార్య రామ్మోహాన్ రావు వెల్లడి



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 12,ప్రభాతవార్త :** అభివృద్ధి చెందిన దేశంగా పిలువబడుతున్న జపాన్‌లోఉన్న టోయామా ప్రీఫిక్చర్ యూనివర్సిటీలతో ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీలు,విద్యార్థి, అధ్యాపక,పరిశోధన రంగాల్లో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునేందుకు సూత్రపాయ అంగీకారం లభించింది. మంగళవారం టోయామా ప్రీ ఫెక్చర్ నుంచి నలుగురు సభ్యుల బృందం నాగార్జున విశ్వవిద్యాలయానికి వచ్చింది.ఈ బృందం సభ్యులకు ఉపకులపతి ఆచార్య గంగాధరరావు సాధర స్వాగతం పలికారు.అనంతరం కమిటీ సమావేశ మందిరంలో జరిగిన కొలాబరేటివ్ డైలాగ్ ఆన్ ఎడ్యూకేషన్ బిట్వీన్ టోయామా ప్రీఫెక్చర్ అండ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై చర్చ జరిగింది.రాష్ట్ర ఉన్నత విద్యా మండలి తాత్కాలిక చైరమ్మణ ఆచార్య కె.రామ్మోహనరావు జపాన్ బృందాన్ని ఉద్దేశించి మాట్లాడారు.జపాన్ దేశానికి భారతదేశానికి చాలా అంశాల్లో పోలికలు ఉన్నాయన్నారు.భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లోజపాన్ దేశ విద్యావిధానాన్ని కొనసాగించే క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉన్న జపాన్ విద్యా విధానంపై ఏపిలో అమలు చేసే అంశాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైరమ్మన్ పలు యూనివర్సిటీల వీసీలు తెలిపిన వివరాలను పరిశీలించిన జపాన్ ప్రతినిధులు బృందం సానుకూలంగా స్పందించింది.సైన్స్ ఎక్చేంజ్ ప్రోగ్రాంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పాల్గొనడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.వచ్చే నెలలో టోయోమా గవర్నర్ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఉంటుందని ఆ పర్యటనలో ఎంఓయులు చేసుకోనున్నట్లు తెలిపారు.జపనీయులకు తెలుగు ఇంగ్లీష్ కొంచెం కష్టంగా ఉన్నా అక్కడి వారు ఇక్కడికి ,ఇక్కడివారు అక్కడిక వచ్చినట్లయితే వారి మధ్య జరిగే సంభాషణ ద్వారారెండు దేశాలకు భాషాపరమైన వ్యత్యాసాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు.తమ అధ్యాపకులు విదేశాలకు వెళ్ళి భాషా నైపుణ్యాలు నేర్చుకునేందుకు తాము ఎల్లప్పుడు ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో ప్రత్యేక బిల్వార్చన



సినీనటుడు వరుణ్‌తేజ్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు మంగళవారం నిర్వహించారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక బిల్వార్చన సేవను నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. సహస్ర దీపాలంకరణ సేవలో విజయవాడ డిసిపి గౌతమి శాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైన 2వ సోమవారం సందర్భంగా బిల్వార్చన నిర్వహించారు. ఈ బిల్వార్చన సేవను ఈనెల 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మను మంగళవారం సినీనటుడు వరుణ్‌తేజ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, దుర్గమ్మచిత్రపటం, శేషవస్త్రం అందించారు.

13-11Pg5.qxd:13-11Pg5.qxd 1/1/02 6:01 AM Page 1



# ట్రంప్ విదేశాంగమంత్రిగా మార్కో రుబియో



**వాషింగ్టన్, నవంబరు 12:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా బాధ్యతలుచేపట్టబోతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తన కొత్తకేబినెట్ కూర్పులు చేపట్టారు. ఇప్పటికే శ్వేతసౌధం చీఫ్ఆఫ్ స్టాఫ్గా తన ప్రచారకర్తను నియమించుకున్న ట్రంప్ తన విదేశాంగమంత్రిగా సెనేటర్ మార్కో రుబియోను నియమించాలని నిర్ణయించారు. రుబియో, కాంగ్రెస్ ప్రతినిధి మైఖేల్ వాల్జ్ ఇద్దరూ కూడా జాతీయ భద్రతా సలహాదారు పోస్టుకోసం రేసులో ఉన్నారు. చైనాపై వీరిద్దరు నిరంతరం దేగకళ్లతోనే ఉంటారు. వీరిద్దరూ కూడా ఫ్లోరిడా రాష్ట్రానికి చెందినవారే. ట్రంప్ అమలుచేసిన అమెరికా ఫస్ట్ విదేశాంగ విధానానికి రూపకర్తలు కూడా వీరే. అలాగే ఉక్రెయిన్, మధ్యప్రాచ్యంలో యుద్ధాలను విరమింపచేస్తామన్న నినాదం కూడా వీరు ప్రవేశపెట్టినదే. 78 ఏళ్లట్రంప్ రెండోసారి అధ్యక్షపదవిలో తనకు నచ్చినవారినే నియమించుకుంటానని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇమ్మిగ్రేషన్ అధికారి టామ్ హోమాన్ను బోర్డర్ సిజార్గా ప్రకటించారు. అక్రమ వలసదారులను ఆయన సమర్థవంతంగా తిరిగి వెనక్కు అప్పగించే సామర్థ్యం ఉన్నవారని ట్రంప్కు ప్రగాఢ విశ్వాసం. ముస్లిం బ్యాన్ ఇమ్మిగ్రేషన్ విధానాన్ని రూపకల్పనచేసిన స్టీఫెన్ మిల్లర్ను డిప్యూటీ చీఫ్ఆఫ్ స్టాఫ్గా నియమించుకోవాలని భావిస్తున్నట్లు వైట్హౌస్ వర్గాలు చెపుతున్నాయి.

ఇక న్యూయార్క్ కాంగ్రెస్ ప్రతిని ఎలైస్ స్టేఫానిక్ ఐక్యరాజ్యసమితి రాయబారిగా నియమితులయ్యారు. స్టెఫానిక్ ముందునుంచి కూడా ఇజ్రాయెల్ మద్దతుదారుగా నిలిచారు. ఆయనకు రాజకీయ మిత్రునిగా పనిచేసిన లీ జెల్డిన్ను పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ చీఫ్గా నియమిస్తారని అంచనా. రెండోసారి బాధ్యతలుచేపట్టబోతున్న ట్రంప్ తన కేబినెట్లో సమర్థులయిన, తనకు విధేయులయిన ప్రతినిధులను మాత్రమే నియమించుకోవాలని చూస్తున్నారు. వ్యక్తిగతంగా తనకు విధేయులుగాను, సన్నిహితంగా మెలిగిన వారికిమాత్రమే ఈసారి కేబినెనట్లో చోటుంటుందని ట్రంప్చర్యలు ఇప్పటికే స్పష్టంచేసాయి. అంతేకాకుండా ఎన్నికల్లో మోసంచేసానన్న తన అభియోగాలపై తనకు అండగా నిలిచినవారిని కూడా ట్రంప్ అక్కున చేర్చుకుంటున్నారు. రుబియో నామినేషన్పై ఇప్పటికే విభిన్న వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. 2016లో వీరిద్దరూ కూడా రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిగా పోటీపడ్డారు. రుబియో తన వ్యాఖ్యల్లోట్రంప్ను అత్యంత నీచమైన వ్యక్తి అని అధ్యక్షపదవికి అనర్హుడని విమర్శలుచేసిన సంగతి తెలిసిందే. క్యూబన్ వారసత్వం ఉన్న రుబియో పేరు మొదట విదేశాంగ విధాన రూపకల్పనలో తెరపైకి వచ్చింది. క్యూబాకు వ్యతిరేకంగాను, లాటిన్ అమెరికాలో ఆయనకున్న వామపక్ష మిత్రులు వెనిజులా పట్ల అనుసరించే విధానాల రూపకల్పనసందర్భంగా రుబియోపేరు విశ్వవ్యాప్తం అయింది.

**అమెరికా జాతీయ భద్రతా సలహాదారుగా మైక్ వాల్జ్**

మరోవైపు, అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టబోతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ట్రంప్ తన పాలనవర్గం కూర్పును వేగవంతం చేశారు. ఇప్పటికే పలు కీలక బాధ్యతలకు నియామకాలు చేపట్టిన ఆయన.. తాజాగా అమెరికా తదుపరి జాతీయ భద్రతా సలహాదారుగా కాంగ్రెస్ సభ్యుడు మైక్ వాల్జ్ను నియమించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమెరికా సైన్యంలోని ప్రత్యేక భద్రతా దళం అయిన గ్రీన్ బెల్ట్లో ఆర్మీ కల్నల్గా పదవీ విరమణ చేసిన వాల్జ్ 2019 నుంచి ప్రతినిధుల సభలో సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఇండియా కాకస్కు సహఅధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.




# మిస్ టీన్ యూనివర్స్గా భారత్కు చెందిన తృష్ణా రే!

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఈ యేడాది మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని భారత్కు చెందిన తృష్ణారే దక్కించుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని క్లింబరీ వేదికగా ఈపోటీలు జరిగాయి. ఇందులో పెరూ, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, కెన్యా, పోర్చుగల్, నమీబియా, నెదర్లాండ్స్తో సహా వివిధ దేశాలకు చెందిన మోడళ్లు పాల్గొన్నారు. వీరిందరినీ వెనక్కినెట్టి మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని 19 ఏళ్ల తృష్ణా రే సొంతం చేసుకున్నారు. పెరూకు చెందిన అన్నే థోర్సెన్, నమీబియాకు చెందిన ప్రెషియస్ ఆండ్రీలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. తృష్ణా రే కల్నల్ దిలీప్ కుమార్ రే, రాజశ్రీ రేల కుమార్తె. ఈమెది ఒడిశా రాష్ట్రం. ప్రస్తుతం భువనేశ్వర్లో కెఐఐటి యూనివర్సిటీలో ఫ్యాషన్ టెక్నాలజీ చదువుతున్నారు. గతేడాది ఏప్రిల్లో జరిగిన మిస్ టీన్ యూనివర్స్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచిన ఈమె తాజాగా అంతర్జాతీయ వేదికగా జరిగిన పోటీలోనూ విజయం సాధించారు. ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకురాలు డా.అచ్యుత సమంత ఈ సందర్భంగా తృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన వీడియోను నిర్వాహకులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా పలువురు నెటిజన్లు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు ఈమె విజయానికి సంబంధించిన విషయాలను కెఐఐటి ఇన్స్టిట్యూట్ తన వెబ్సైట్లో పోస్ట్చేసింది. ఈమె గెలుపు దేశానికి గర్వకారణమని అందులో పేర్కొన్నారు.



చైనా వీసా కేసు

# జగదీష్ టైట్లర్, అభిషేక్ వర్మ నిర్దోషులు

**న్యూఢిల్లీ, నవంబరు 12:** చైనా వీసా కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్, ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మలకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దరిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. కాంగ్రెస్ నేత లెటర్హెడ్తో నకిలీ లేఖను సృష్టించినట్లు నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఓ చైనా టెలికాం కంపెనీ అధికారులకు వీసా నిబంధనల్లో సడలింపు ఇవ్వాలని అభ్యర్థిస్తూ అప్పటి ప్రధాని మన్మోహన్సింగ్కు కాంగ్రెస్ నేత లేఖ రాసినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఫోర్జరీ లెటర్హెడ్ ఉపయోగించారని పేర్కొంటూ నాటి హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మాకెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీనిపై జగదీష్ టైట్లర్, అభిషేక్ వర్మలపై ఐపిసితో పాటు అవినీతి నిరోధక సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. దర్యాప్తు చేపట్టిన సిబిఐ ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మతో కలిసి జగదీష్ టైట్లర్ కుట్ర పన్నారని ఆరోపించింది. చైనా టెలికాం కంపెనీని మోసం చేసేందుకు ప్రయత్నించినట్లు అనుమానించింది. ఇందులో టైట్లర్ను సూత్రధారిగా పేర్కొంది. ఈ కేసులో గతంలో అర్టెయిన టైట్లర్ బెయిల్పై బయటకు వచ్చారు.

# ఇన్నోవా, ట్రక్కు ఢీ ఆరుగురు మృతి



[illegible], నవంబరు 12: [illegible] రోడ్డుప్రమాదం విషాదాన్ని నింపింది. ఆ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్లో జరిగిన కారుప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు మృతిచెందారు. ట్రక్కు, ఇన్నోవా కారు ఢీకొన్న ప్రమాదంలో వీరు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున రెండు గంటలకు ఒఎన్జీసి కూడలివద్ద ఈప్రమాదం జరిగింది. కారులో ఏడుగురు విద్యార్థులున్నారు. వారిలో ముగ్గురు యువతులు, ముగ్గురు యువకులు ఉన్నారు. వీరుమొత్తం స్పాట్లోనే చనిపోయారని పోలీసులు వెల్లడించారు. ఒకే ఒక్కడు మాత్రం స్వల్పగాయాలతో బయటపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆతన్ని ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులంతా ఒక ప్రైవేటు కళాశాలలో చదువుతున్నట్లు తేలింది.

భీకరంగా ట్రక్కు ఢీకొనడంతో ఇన్నోవా ముక్కలయింది. కారును కట్చేసి మృతదేహాలను వెలికితీసారు. ట్రక్కుడ్రైవర్ అక్కడినుంచి పరారయ్యాడు. డూన్ ఆసుపత్రికి విద్యార్థుల మృతదేహాలను పోస్టుమార్టంకోసం పంపించారు. గాయపడిన విద్యార్థిని మహంత్ ఇంద్రేశ్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్కు చెందిన విద్యార్థులున్నట్లు అంచనా వేస్తున్నారు.

# ప్రధానిమోడీ, అమిత్షా బ్యాగేజి చెక్చేశారా?

## యవత్మాల్లో థాకరే బ్యాగేజి తనిఖీ వివాదం



**న్యూఢిల్లీ, నవంబరు 12:** యవత్మాల్లో పార్టీ ప్రచారంలో ఉన్న మాజీ ముఖ్య మంత్రి శివసేన థాకరే అధినేత ఉద్ధవ్ థాకరే బ్యాగేజిని ఎన్నికల అధికారులు తనిఖీలు చేయడం పెద్ద దుమారమేరేపింది. మాజీ ముఖ్య మంత్రి ఒక ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఎన్నికల అధికారులు ఆయన బ్యాగేజిని చెక్చేసారు. దీనితో రెండు శివసేన వర్గాల మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదాలు నడిచాయి. థాకరేసేన కీలకనాయకుడు సంజయ్ రౌత్ వెంటనే స్పందించి అధికారపార్టీ కీలక నాయకులు ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్షా, ముఖ్యమంత్రి ఏక్నాథ్షిండేల బ్యాగేజి తనిఖీలుచేసారా అని ప్రశ్నించారు. వారు ప్రచారంలోఉండగా వారి లగేజి తనిఖీచేసే దమ్ముందా అంటూ ప్రశ్నలువేసారు. షిండే సేన ప్రతినిధి కృష్ణహెగ్డే స్పందిస్తూ సంజయ్రౌత్కు ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని, సార్వత్రిక ఎన్నికల సమయంలో షిండే బ్యాగేజిని కూడా ఎన్నికల అధికారులు నాసిక్లో తనిఖీచేసింది గుర్తులేదా అని ప్రశ్నించారు. మా బ్యాగేజి, హెలికాప్టర్, ప్రైవేట్ జెట్; కార్లు అన్నింటినీ తనిఖీచేసారని, మా ఇళ్లనుకూడా తనిఖీచేసారని అయినా మాకేమి ఇబ్బందిలేదని, నిష్పాక్షికంగా జరగాలన్నదే మాడిమాండ్ అని అన్నారు.

సిఎం ఏక్నాథ్షిండే, డిప్యూటి సిఎంలు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవిస్లు పోటీచేస్తున్నపుడు 25 కోట్లు ఇప్పటికే చేరాయని సేన థాకరే నేత ఆరోపించారు. ఇప్పటికే 25 కోట్లు పంపిణీ చేసారని ఆయన ఆరోపించారు. థాకరే బ్యాగ్ను తనిఖీచేస్తున్న విడియోలు వైరల్ కావడంతో వివాదాస్పదం అయ్యాయి. మీరు మీ నిబంధనలప్రకారం వెళితే మాకేమి అభ్యంతరం లేదంటూ సంజయ్రౌత్ పేర్కొన్నారు. మీకేది కావాలంటే అది తనిఖీచేయండి, దేవేంద్ర ఫడ్నవిస్, నరేంద్రమోడీ, అమిత్షా లగేజిలు కూడా చెక్చేసారా అని ఉద్ధవ్థాకరే సైతం ధ్వజమెత్తారు. దీనితో తనిఖీచేసిన అధికారులు లేదని చెప్పడంతో ఆయన మరింత ఆగ్రహం వ్యక్తంచేసారు. వాని అసెంబ్లీ సీటుకోసం చేస్తున్న ప్రచారంలో థాకరే ఈ సంఘటనను వెల్లడించారు. తనిఖీలకు ముందు వారి గుర్తింపును వివరించాల్సిన అవసరం ఉందని గుర్తుచేసారు. ప్రతి ఎన్నికల్లోను ఈ తనిఖీలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ప్రతి పార్టీ లేదా కూటమి నాయకులు పెద్దపెద్ద వ్యాన్లలో భారీ మొత్తాలను ఓట్లను కొనుగోలు చేసేందుకు తీసుకెళుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడం ఆపై వారిని సమగ్ర తనిఖీలు చేయడం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. థాకరే బ్యాగేజి చెక్చేయడంపై ఎన్నికల సంఘం వివరణ ఇస్తూ ఎన్నికల ప్రోటోకాల్స్ విధిగా పాటించారని, రాజకీయ నేతల హెలికాప్టర్లు కూడా తనిఖీచేస్తారని అన్నారు.

ఏప్రిల్జూన్ సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇదే తనిఖీచేసామని, అమిత్షా హెలికాప్టర్లను కూడా తనిఖీలు చేసామన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈనెల 20వ తేదీ జరగనున్నాయి. మూడురోజుల తర్వాత ఫలితాలు వెల్లడికానున్నాయి. థాకరే సేన గ్రూప్ కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపీతో జట్టుకడితే బిజెపి, షిండేసే, అజితపవార్ ఎన్సీపీలు మహాయుతిగా ఎన్నికల్లో పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రముఖ బెంగాలీ నటుడు మనోజ్మిత్రా కన్నుమూత



**కోల్కత్తా, నవంబరు 12:** ప్రముఖ బెంగాలి చలనచిత్ర నటుడు మనోజ్మిత్ర 85వ ఏట కన్నుమూసారు. బెంగాలి చిత్రపరిశ్రమలోని ప్రముఖ నటుల్లో మనోజ్మిత్రా ఒకరు. నటుడు, డైరెక్టర్గానే కాకుండా థియేటర్ ఆర్టిస్ట్గా పేరు ప్రఖ్యాతులు పొందారు. వృద్ధాప్యసంబంధిత సమస్యలతో ఆయన కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 3వతేదీనే ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించారు. అయినా ఇప్పటికీ కోలుకోలేదని, మంగళవారం ఉదయం 8.50 గంటలకు కన్నుమూసారని ఆయన అన్నారు. నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన మిత్రా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సత్యజిత్రే, తపన్సిన్హా, బసుఛటర్జీ, శక్తి సామంతా వంటి ప్రముఖ దర్శకులతో కలిసి పనిచేసారు. 1980లోవచ్చిన బంచార్మర్ బాగన్ చిత్రంతో ఆయన చిత్రసీమలో పాపులర్ నటుడుగా మారిపోయారు. గతంలోసెప్టెంబరు 20వ తేదీ కూడా ఒకపర్యాయం శ్వాసకోస ఇబ్బందులతో మనోజ్మిత్రా ఆసుపత్రిలో చేరారు. సోడియం, పొటాషియం వంటివి కొరత ఉన్నాయని, ఇతరత్రాకూడా సంక్లిష్టసమస్యలు వచ్చినట్లు తేలింది. సెప్టెంబరునెల చివరిలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సత్యజిత్రే చిత్రాలు ఘరే బైరే, ఘనశత్రు వంటి చిత్రాల్లోకూడా ఆయన కనిపించారు. సత్యజిత్రాయ్తర్వాత బుద్ధదేవ్ దాస్గుప్తా, తరుణ్మంజుందార్, గౌతమ్ఘోష్ వంటి ప్రముఖ దర్శకుల సినిమాల్లోకూడా నటించారు.

# ట్రంప్ ఎన్నికతో అమెరికాలో గర్భనిరోధక పిల్స్కు భారీ డిమాండ్

**వాషింగ్టన్, నవంబరు 12:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్ట్రంప్ జయకేతనం ఎగురవేయడంతో ఇపుడు దేశం మొత్తం గర్భనిరోధక మాత్రలకు భారీ డిమాండ్ ఏర్పడింది ఒక్కరోజులోనే వీటికోసం పదివేలకు పైగా అభ్యర్థనలు రావడం విశేషం. ట్రంప్ అధికారంలోకి వస్తే గర్భవిచ్ఛిత్తి హక్కును నిషేధిస్తారంటూ వదంతులు రావడంతో మాత్రల కొనుగోళ్లు భారీగా పెరిగినట్లు మందుల షాపు వ్యాపారులు వెల్లడించారు. ప్రత్యేకించి అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత వీడికి డబుల్ డిమాండ్ ఏర్పడింది. 24 గంటల్లోనే అబార్షన్ మాత్రలకోసం 10వేలకుపైగా అభ్యర్థనలువచ్చాయి. ఇదిరోజూ ఉండే డిమాండ్ కంటే 17 రెట్లు ఎక్కువని తేలింది. గర్భిణులు కానివారుసైతం ప్రిస్క్రిప్షన్కోసం ముందస్తుగా సంప్రదిస్తున్నారని ఒక ఎన్జీవో సంస్థ ప్రకటించింది. తమవద్దకు వచ్చిన 125 ఆర్డర్లలో 22 మంది గర్భిణిలు కానివారేనని సంస్థ ప్రకటించింది. ఎన్నికలకు ముందు గర్భవిచ్ఛిత్తి మాత్రలు ఎక్కడ లభిస్తాయి అన్న సమాచారంకోసం నిత్యం నాలుగునుంచి 4500 మందివరకూ తమ వెబ్సైట్చూసేవారని ఎన్నికల ఫలితాలు వచ్చాక అలా చూసేవారి సంఖ్యలోభారీ మార్పు వచ్చిందని స్వచ్ఛంద సంస్థ ఒకటి వెల్లడించింది. ఇపుడు కేవలం ఒక్కరోజులోనే 82 వేల మందికి పైగా వెబ్సైట్ను చూస్తున్నారని దీనితోపాటు గర్భనిరోధక పరికరాలు, వేసెక్టమీ శస్త్ర చికిత్సలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆ ఎన్జీఓ వెల్లడించింది.

ట్రంప్ బాధ్యతలు స్వీకరించినతర్వాత అబార్షన్ హక్కుపై నిషేధం విధిస్తారన్న ఆందోళనతో ముందుగానే మాత్రలు నిల్వచేసుకుంటున్నట్లు జాతీయ అబార్షన్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిటనీ ఫోంటెనో అన్నారు. ఇలా అబార్షన్ మాత్రలను నిల్వచేసుకోవడం ఇదే తొలిసారికాదు. గతంలో 2022 మేనెలలో గర్భవిచ్ఛితికి వ్యతిరేకంగా చట్టం తీసుకువస్తారని ప్రచారంజరిగింది. ఆ సమయంలోకూడా ఈ పిల్స్కు విపరీతమైన గిరాకీ ఏర్పడింది.

# కేంద్రమంత్రిపై 'కాలియా' వ్యాఖ్యల దుమారం

## కాంగ్రెస్ జమీర్ అహ్మద్ఖాన్ వర్సెస్ మాజీ సిఎం కుమారస్వామి




**బెంగళూరు, నవంబరు 12:** కేంద్ర మంత్రి కుమారస్వామిని 'కాలియా' అంటూ వ్యాఖ్యలు చేసిన కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ఖాన్ స్పందించారు. తను వ్యాఖ్యలు ఇలా ఆయనపై చేయడం కొత్తేమీ కాదని ఆయనకూడా తనపై వ్యాఖ్యలుచేసిన సందర్భాలున్నాయని అన్నారు. జెడిఎస్ నేత, కేంద్ర మంత్రి కుమారస్వామిని కాలియా అంటూ సంభోదించడంపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. తాము అత్యంత సన్నిహిత మిత్రులుగా ఉన్నపుడు కుమారస్వామి తనను మరుగుజ్జు అని లేదా పొట్టి అని పిలిచిన సందర్భాలున్నాయని, అలాగే తాను సైతం ఆయన్ను కాలియా అంటూ పిలిచేవాడినని గుర్తుచేసారు. ఇలా అనుకోవడం మాకేమి కొత్తకాదని అయినాకూడా తనవ్యాఖ్యలు ఆయన్ను బాధించి ఉంటే క్షమాపణలు చెప్పేందుకు సిద్ధమేనన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఖాన్ సిద్ధరామయ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసారు. హౌసింగ్, వక్ఫ్, మైనార్టీ సంక్షేమ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. చన్నపట్న అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సిపి యోగీశ్వరకోసం ఆయనప్రచారానికి వచ్చారు. సార్వత్రిక ఎన్నికలకుముందు బిజెపిలోకి వెళ్లిన యోగీశ్వర మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. కుమారస్వామి కుమారుడు నిఖిల్పై ఆయన పోటీచేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కుమారస్వామి లోక్సభకు ఎన్నికవడంతో ఆస్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. పార్టీలో కొన్ని అభిప్రాయ భేదాల కారణంగా ఆయన వీడివెళ్లిపోయారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసారని, బిజెపిలో చేరాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ఆయన జెడిఎస్లో చేరేందుకు సిద్ధంగా లేరని, కాలియా కుమారస్వామి బిజెపికంటే ఎంతోప్రమాదకరమని ఆయన అన్నారు. ఇపుడు ఆయన సొంతింటికి తిరిగి వచ్చేసారని అన్నారు.

ఈ సందర్భంగానే ఆయన ప్రయోగించిన కాలియా పదం వివాదాన్ని రేకెత్తించింది. వర్ణ వివక్ష వ్యాఖ్యలుచేసారని విమర్శలు వెల్లువెత్తాయి. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు కూడా కుమారస్వామిపై చేసిన వ్యాఖ్యలకు మండిపడ్డారు. కాంగ్రెస్మంత్రి జమీర్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగబద్ధం కావని ఆయన వర్ణ వివక్ష వ్యాఖ్యలుచేసారన్నారు. గతంలో రాహుల్ గాంధీ సలహాదారు కూడా దక్షిణాది భారతీయులు ఆఫ్రికన్లుగా ఉంటారని, ఈశాన్య ప్రాంతాలవారు చైనీయులుగాను, ఉత్తర భారతీయులు అరబ్బులుగాను ఉంటారన్న వ్యాఖ్యలను ఈసందర్భంగా కిరెన్రిజిజు గుర్తుచేసారు.

# కంగనా రనౌత్కు ఆగ్రా కోర్టు నోటీసులు!

**లక్నో, నవంబరు 12:** ప్రముఖ బాలీవుడ్ నటి, బిజెపి ఎంపి కంగనా రనౌత్ చిక్కుల్లో పడ్డారు. రైతులపై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేసులో కంగనాకు ప్రత్యేకకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆగ్రాలోని రాజీవ్గాంధీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామశంకర్ శర్మ, సీనియర్ న్యాయవాది ఈ యేడాది సెప్టెంబరు 11న కంగనాపై కేసు వేశారు. గత ఆగస్టు 27న పత్రికల్లో కంగనా చేసిన వ్యాఖ్యలు ఆధారంగా ఆయన కేసు నమోదు చేశారు. కేంద్రం తీసుకువచ్చిన చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టిన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బంగ్లాదేశ్ తరహా అశాంతి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉండేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన పోరాటంలో మృతదేహాలు వేలాడుతూ కనిపించాయని, లైంగిక దాడులు చోటుచేసుకున్నాయని.. సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నా నిరసనలు కొనసాగేలా విదేశీ శక్తులు, స్వార్థ ప్రయోజనాలను ఆశించే వారు నిరసనలను ప్రోత్సహించారని ఆరోపించారు. బంగ్లాదేశ్లో ఏం జరిగిందో ఇక్కడ కూడా జరిగే అవకాశం ఉంది, విదేశీ శక్తులు ఇందుకు కుట్ర పన్నాయంటూ ఆరోపించారు.

ఈ వ్యాఖ్యలు దుమారం రేపాయి. అదే సమయంలో ఆమె వ్యాఖ్యలకపై బిజెపి నేతలు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, కంగనా రనౌత్ దేశంలోని కోట్లాది మంది రైతులను అవమానించారని రామశంకర్ శర్మ ఆరోపించారు.

# కిమ్, పుతిన్ మధ్య రక్షణ ఒప్పందం



**ప్యాంగాంగ్, నవంబరు 12:** ఉత్తరకొరియా, రష్యా మధ్య స్నేహం మరింత బలపడుతోంది. శత్రు దేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తరకొరియా మీడియా తాజాగా వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం, కొరియా ద్వీపకల్పంలో అమెరికా మిత్రపక్షాల మధ్య పెరుగుతోన్న సైనిక భాగస్వామ్యంతో కిమ్, పుతిన్ ప్రభుత్వాలు మరింత దగ్గరవుతున్నాయి. ఈ రెండు దేశాల స్నేహం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే ఉక్రెయిన్తో యుద్ధం చేస్తోన్న రష్యాకు సహకరించేందుకు ఉత్తరకొరియా వేలాదిమంది తన సైనికులను పంపిందని కథనాలు వెలువడ్డాయి. దాదాపు 11 వేల మంది కిమ్ సైనికులు తూర్పు రష్యాలో శిక్షణ పొందుతున్నారని ఉక్రెయిన్ వర్గాలు ఇటీవల పేర్కొన్నాయి. శిక్షణ అనంతరం వీరు కదన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ యేడాది రష్యాలో కిమ్ ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24 యేళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ ఉత్తర కొరియాలో సైనిక, సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకునే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు. భద్రత, అంతర్జాతీయ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామనిచెప్పారు. ఇదిలా ఉంటే ఉక్రెయిన్, రష్యాయుద్ధంలో ఉత్తరకొరియా జోక్యం చేసుకోవడం సమంజసం కాదని ఈ చర్య ఉన్న పరిస్థితిని మరింత తీవ్రతరం చేయడమేనని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే గతంలో ఆందోళన వ్యక్తంచేశారు. ఒకవేళ ఉత్తర కొరియా సైనికులు ఉక్రెయిన్ యుద్ధంలోకి చొరబడితే కచ్చితంగా వాళ్లుకూడా లక్ష్యాలుగా మారతారని అమెరికా హెచ్చరించింది. తమతో జరిగిన పోరాటంలో పాల్గొన్న కిమ్ సైన్యం కీవ్ దళాల చేతుల్లో మరణించినట్లు ఇటీవల జెలెన్స్కీ వెల్లడించారు. తాము కఠినచర్యలు తీసుకోకపోతే అక్కడ మరిన్ని బలగాలు మోహరించే అవకాశం ఉందన్నారు. అయితే ఎంతమంది సైనికులు మృతి చెందారన్న దానిపై స్పష్టత లేదన్నారు.

# బోగస్ ఇన్వెస్ట్ స్కీంతో రూ.42 లక్షలకు టోకరా

**న్యూఢిల్లీ, నవంబరు 12:** రాజస్థాన్లోని అజ్మేర్కు చెందిన 19 యేళ్ల యువకుడు 200 మందిని 42లక్షలమేరకు మోసం చేసినట్లు తేలడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బోగస్ ఇన్వెస్ట్మెంట్ పథకం అంటూ ప్రచారం చేసి ఇన్వెస్టర్లను మోసంచేసినట్లు తేలింది. ఖాషిఫ్ మీర్జా 11వతరగతి విద్యార్థి సోషల్మీడియా యూజర్లే టార్గెట్గా బోగస్ హామీలు ఇస్తూ భారీ ఎత్తున లాభాలు గడిస్తారంటూ నమ్మబలికి వారిని ముంచేసినట్లు పోలీసులు గుర్తించారు. మీర్జా సోషల్మీడియా ఇన్ఫ్లూయెన్సర్ అని ఇన్స్టాలో భారీ సంఖ్యలో ఫాలోవర్లు కూడా ఉన్నారన్నారు. బాధితులందరికీ 1,39,999 రూపాయలు అందుకుంటారని, 99,999 రూపాయలు పెట్టుబడిపెడితే 13 వారాల్లోనే లాభాలు పెరుగుతాయంటూ మోసంచేసినట్లు తేలింది. ప్రాథమికంగా కొందరు ఇన్వెస్టర్లకు లాభాలుచూపించాడు. దీనితో వారు మరికొందరికి చెప్పడంతో లాభాలు భారీ వస్తాయని ఆశలు పెంచాడు. మొత్తం బోగస్ అని తేలినతర్వాత పోలీసులు ఆతడినుంచి హుంబయి వెర్నా, నగదు లెక్కింపు మెషిన్, ఫోన్లు, ల్యాప్టాప్లను స్వాధీనంచేసుకున్నారు. ఆతడిని రెండు రోజులపాటు పోలీస్ రిమాండ్కు పంపించారు. ఇలాంటి స్కీమ్లపట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

vsp vaarttha edition 13.11.2024_vsp vaarttha edition 13.11.2024.qxd 11/12/2024 11:25 PM Page 1



## అనకాపల్లి సర్కిల్ ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ గోపు ప్రసాద్‌కి అగనంపూడి టిడిపి నాయకుల శుభాకాంక్షలు



అగనంపూడి, నవంబర్, 12, ప్రభాతవార్త

జిల్లాలు విభజన అయిన తర్వాత అనకాపల్లి సర్కిల్ కి ఏపీ ఈపీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ గా గోపు ప్రసాద్ ని నియమించిన సందర్భంగా ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అగనంపూడి 85 వార్డు టిడిపి నాయకులు బండారు చందు రమేష్ తెలుగు మహిళలు గోపిశెట్టి పద్మ రావాడ శిరీష దుష్వాలువా కప్పి మొక్క కుండి ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసితిరి. అనంతరం గోపు ప్రసాద్ మాట్లాడుతూ కసింకోట ఆర్ఇసిఎస్ గతంలో విశాఖపట్నం ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ ఆధీనంలో ఉండేదని ఇప్పుడు అనకాపల్లి సర్కిల్ ఏపీ ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో ఉంటుందని అగనంపూడి సెక్షన్ కార్యాలయము విశాఖపట్నంలో ఉన్నప్పటికీ అనకాపల్లి సర్కిల్ కార్యకలాపాలు చేస్తుందని అన్నారు. అగనంపూడి పునరావాస కాలనీలో లో వోల్టేజ్ సమస్య ఉన్నదని కావున అగనంపూడి పునరావాస కాలనీ విద్యుత్ వినియోగదారులు సంక్షేమ నిమిత్తం విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలము కావాలని జిల్లా కలెక్టర్ గారికి మా నుండి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని స్థలము కేటాయించిన వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సూర్యగ్రహ యోజన పథకం గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్తు హెచ్చుతగ్గుల వల్ల అగనంపూడి ఉక్కు నిర్వాసితులు చిరువర్తకులు పాఠశాలు బ్యాంకు ఖాతాదారుల స్థానిక ఏరియా ఆసుపత్రి కి వచ్చే రోగులు విద్యుత్ కోతలతో చాలా ఇబ్బంది పడుతున్నారని కావున అగనంపూడి పునరావాస కాలనీలో విద్యుత్ సబ్ స్టేషన్ త్వరగాతిగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ ఇ సి ఎస్ స్టాఫ్ ని ఉద్యోగుల్ని ట్రాన్ఫుర్స్ చేయాలని అగనంపూడి కి తక్షణమే లైన్ ఇన్స్పెక్టర్ ని వేయాలని ఆర్ ఇ సి ఎస్ సి ఒప్పంద కార్మికులకు ఉద్యోగ భద్రత సంక్షేమం చూడాలని కోరారు.

## నార్కోటిక్ స్నిఫర్‌డాగ్ సహాయంతో గంజాయిని గుర్తించిన విశాఖ పోలీసులు

### - 30 కేజీల గంజాయి స్వాధీనం





విశాఖ క్రైం, నవంబర్, 12, ప్రభాతవార్త

నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో రైల్వే స్టేషన్లో విశాఖ పోలీసులు గంజాయిని గుర్తించారు..నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగరంలో గంజాయి , ఇతర నార్కోటిక్ డ్రగ్ కట్టడిలో భాగముగా ఆర్.టీ.సీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, బీచ్ రోడ్ తదితర ప్రాంతాలలో నగర డాగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ మేరకు సిటీ టాస్క్ ఫోర్స్, నాలుగవ పట్టణ పోలీసులు, డాగ్ స్క్వాడ్ తో కలిసి సంయుక్తంగా రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన తనిఖీలలో రైల్వే స్టేషన్ ప్రథమ ప్రవేశ ద్వారం-1 వద్ద సుమారు 30 కే.జిల గంజాయిని నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో గుర్తించి , సదరు గంజాయిని తదుపరి చర్యలకై జి.ఆర్.పి పోలీసులకు అప్పగించారు. గంజాయిని గుర్తించిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సీజర్ నూ, టాస్క్ ఫోర్సునూ, నాలుగవ పట్టణ పోలీసులనూ , డాగ్ హాండ్లర్ రామ్ ప్రసాద్ నూ సిపి అభినందించడం జరిగినది.

## 88వ వార్డులో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్





విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

: వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ పరిధిలోని 6వ జోన్ 88వ వార్డు పరిధిలో దువ్వాడ, ఉప్పర కాలనీ, ఇందిరానగర్, కొత్తూరు, నంగినారపాడు, గంగవరం, సత్తివానిపాలెం, వెదురల్ల నరవ, నరవ తదితర ప్రాంతాలలో ఆ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ స్థానిక సమస్యలను కమిషనర్ కు వివరించగా, కమిషనర్ స్పందిస్తూ దువ్వాడ సెక్టార్ %శ్రీ% లో రోడ్డు విస్తరణ, కాలువల నిర్మాణానికి ప్రతిపాదన లు చేస్తూ, %బాజ్జు% యాజమాన్యానికి వారి రక్షణ గోడ మార్పు చేయుట కొరకు ఒక లేఖను తయారు చేయాలని ఏసిపి వెంకట్రావును ఆదేశించారు. ఉప్పర కాలనీ రహదారి మరమ్మత్తులు, ఇందిరానగర్ కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా సిసి రోడ్డు, బిటి రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కొత్తూరు రోడ్డు విస్తరణ చేస్తూ తారు రోడ్డు ఏర్పాటుకు, రోడ్డు పక్కన నీరు నిల్వ వున్న ప్రాంతంలో కాలువ నిర్మాణానికి వెదురల్ల నరవ నుండి చైల్డ్ ఫైత్ మిషన్ (మెట్ట) వరకు రోడ్డు వెడల్పు తారు రోడ్డు ఏర్పాటు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. చైల్డ్ ఫైత్ మిషన్ నుండి నంగినారపాడు మరియు జడ్పీ హైస్కూల్ వరకు పూర్తయిన రోడ్డు వెడల్పులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నందినారపాడు కల్వర్టు నిర్మాణ పనులు, సత్తివాణి పాలెం రోడ్డు విస్తరణ, నరవ వాటర్ బాడీ సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ పనులు మొదలైనవి అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ అధికారులతో చర్చించి పనులు ప్రతిపాదించాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును ఆదేశించారు. గంగవరం రోడ్లులో విద్యుత్ దీపాల పునరుద్దరన పనులు చేపట్టాలని అలాగే స్థానిక ప్రజలు తాగునీటి సమస్య అధికంగా ఉందని, బోర్లు మరమ్మతులయ్యాయని తెలపగా నీటి సమస్య పై చర్యలు చేపట్టకపోవడంతో సహాయక ఇంజనీరు శ్రీనివాసుపై కమీషనరు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే గంగవరం కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరించాలని సహాయక ఇంజనీర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 6వ జోన్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి, కార్యనిర్వాక ఇంజనీరు అప్పారావు, ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ ఇందల రమణ పాల్గొన్నారు.

## శ్రీరామ పాద సేవా దురంధరునిగా శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి



జగదాంబ, నవంబర్, 12, ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యా నగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి కార్తీకమాసం 2వ మంగళవారం సందర్భంగా ఈరోజు భక్తులకు శ్రీ రామ పాద సేవా దురంధరునిగా భక్తులకు దర్శనమిచ్చారు . ఆలయ అర్చకులు ఏ శ్రీకాంత్ ఆచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు , సింధూర అర్చన ఘనంగా నిర్వహించారు సన్నిధిలో మహిళలచే సామూహికంగా సుందరకాండ పారాయణం జరిగింది . కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు , ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంత వాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ



గాజువాక, నవంబర్, 12, ప్రభాతవార్త

విజయవాడలో గత నెలలో ఏర్పడిన విపత్తు సమయంలో అలుపెరుగని సాహసం చేసిన పారిశుద్ధ్య కార్మికులను 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అభినందించారు. కార్మికులకు ప్రభుత్వం తరపున ఇచ్చిన వస్త్రాలను మంగళవారం వికాస్ నగర్ సచివాలయాల ప్రాంగణంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం,రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనతో ఇక్కడ్నుంచి వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులు వరద సమయంలో ఎంతగానో కష్టపడ్డారని వారి సేవలు వెలకట్టలేనివున్నారు.తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా విధులు నిర్వహించి సేవకులుగా పేరొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 15తో ముగుస్తున్న చివరి దశ సభ్యత్వం

### -గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్



గాజువాక, నవంబర్, 12, ప్రభాతవార్త

గాజువాక బానోజీతోట సంజీవగిరి కోలనీ సామాజిక భవనం వద్ద మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని పలువురికి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు మూడవ దశ నవంబరు నెల 15 తో ముగుస్తుందని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 35 వేలకు పైగా సభ్యత్వాలు పూర్తి చేసుకున్నామని అన్నారు. గాజువాక నియోజకవర్గాన్ని తొమ్మిది మండలాలుగా విభజించి ప్రతి మండలంలో కమిటీలు వేస్తున్నామని అన్నారు. 302 పోలింగ్ కేంద్రాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ,రంగనాయకులు,కృష్ణారెడ్డి,రామునాయుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కర్ణవాని పాలెంలో నూతన బోర్ వెల్ ప్రారంభం



గాజువాక, నవంబర్, 12, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం సామాజిక భవనం ఆవరణలో మంగళవారం నూతన బోరు వెల్ ని స్థానిక కార్పొరేటర్ ఏజె స్టాలిన్ బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జనసేన నాయకులు కరణం కణకారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాలయం, సామాజిక భవనం ప్రాంగణంలో వచ్చే భక్తులకు , నీటి కులాయి లేని వారికి త్రాగు నీటికోసం ఉపయోగపడే విధంగా బోరు బావిని ఏర్పాటు చేసిన శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి అప్పారావు,గొంతిన దేముడు,మడగల కన్నయ్య, సచివాలయం సెక్రటరీ కృష్ణవేణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెల్లి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**కూటమి గెలుపు కోసం కృషి చేసిన రెల్లి కులానికి చైర్మన్ పదవి ఇవ్వాలి**

**రెల్లికులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్**

**టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొడుగు కుమార్ కు పదవి కల్పించాలి**



విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన రెల్లి కులానికి చైర్మన్ పదవి ప్రకటించాలని, ఆ చైర్మన్ పదవిని నిరంతరం రెల్లికుల సంక్షేమం,టీడీపీ పార్టీ గెలుపు కోసం పనిచేసిన రెల్లి కుల సంఘం ఉపాధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొడుగు కుమార్ కి కేటాయించాలని రెల్లికులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లివెంకటేశ్వరరావు సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. రెల్లి కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని రెల్లి ప్రజలు 19 లక్షల మంది వున్నారని,చదువు, ఉద్యగాలు, రాజకీయాల్లో అత్యంత వెనుకబడి వున్నారన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులను ఏ,బీ,సీ,డీ వర్గీకరణతో న్యాయం చేశారని, నామినేటెడ్ పోస్టులు అన్ని సామాజిక వర్గానికి ఇచ్చారని కొనియాడారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. రెల్లి జాతి రాజకీయంగా అత్యంత వెనుకబడి ఉందని,టిడిపి ప్రతిపక్షంలో వున్నపుడు బాగా పనిచేసిన చేసిన పొడుగు కుమార్ కి పదవి ఇవ్వాలని కోరారు. టిడిపి ఎస్సీ సెల్ లో సేవలందించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో రెల్లి, రేల్లి ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. ఆంధ్ర ప్రదేశ్ మానవ హక్కుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మ కాయల శ్రీనివాస రావు మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం రెల్లి నాయకులను ప్రోత్సహించాలని కోరారు. మాల, మాదిగ కార్పొరేషన్ లు మాదిరిగానే, రెల్లి కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పోడుగు కుమార్ సహా, ఉత్తరాంధ్ర లో గల రెల్లి నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు. దళిత సంఘం నాయకుడు కస్తూరి వెంకట రావు, మాట్లాడుతూ ఏ ప్రభుత్వం కూడా రెల్లి కులాలకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ఎందుకు అనగదొక్కుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కష్టపడి పనిచేసిన రెల్లి నాయకులకు నామినేటెడ్ పదవులు తప్పక ఇవ్వాలని కోరారు.సంఘం నాయకుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి రెల్లి నాయకులకు న్యాయం చేయాలన్నారు ఈ విషయంలో సీఎం, పవన్ కళ్యాణ్ కూడా స్పందించాలని కోరారు. ఉప కులాలకు కూడా న్యాయం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో సంఘం నాయకులు సత్యం, బంగారు ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నును సకాలంలో సక్రమంగా వసూళ్లు చేయాలి

### -డీసీఆర్ సత్తార్ శ్రీనివాస్



గాజువాక, నవంబర్, 12, ప్రభాతవార్త

ఆస్తి పన్నును సకాలంలో సక్రమంగా గత సం కంటే 20శాతం అధికంగా వసూళ్లు చేయాలని జోన్ - రెవిన్యూ సిబ్బందికి జీవీఎంసీ రెవెన్యూ విభాగం డిస్ట్రిక్ట్ కమిషనర్ సత్తార్ శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం జోన్-6గాజువాక కార్యాలయంలో వార్డ్ సచివాలయం అడ్మిన్ లతో ఆస్తి పన్ను వసూల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశం లో డీసీఆర్ పాల్గొని మాట్లాడుతూ ఎక్కడైనా ఆస్తి పన్ను లో వ్యత్యాసం ఉంటే సరి చేయాలని,తక్కువగా ఉన్నవాటిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఏడాది ఆస్తి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. అధిక మొత్తంలో వసూళ్లు చేసి జోన్ ను మొదటి స్థానం లో నిలబెట్టాలని జెడ్ సి శేషాద్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ రామ్ నారాయణ్, రవికాంత్, ఆర్ ఐ సుభాన్,శివ సచివాలయం అడ్మిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది సేవలు ప్రశంసనీయం

గాజువాక, నవంబర్, 12, ప్రభాతవార్త



విజయవాడ వరద ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న జీవీఎంసీ 40వ వార్డు పరిధిలో శానిటేషన్ సిబ్బందికి జీవీఎంసీ కార్పొరేటర్ జి. నాగేశ్వరరావు కొత్త వస్త్రాలను అందజేశారు. మల్కాపురంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. వారి సేవలు ప్రశంసనీయం అని అన్నారు. కార్యక్రమంలో సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 80 నుండి 100 డిసిబుల్స్ దాటిన ఎగ్జాస్ట్ సైలెన్సర్లను విక్రయించరాదు

**ఆటోమొబైల్ షాపు ఓనర్స్, మెకానిక్ లకు పోలీసుల అవగాహన సదస్సు**

విశాఖ క్రైం, నవంబర్, 12, ప్రభాతవార్త



80 నుండి 100 డిసిబుల్స్ దాటిన ఎగ్జాస్ట్ సైలెన్సర్లను విక్రయించరాదని ఆటోమొబైల్ షాపు ఓనర్స్, మెకానిక్ లకు పోలీసలు సూచించారు.. మంగళవారం సిటీ పోలీస్ కమిషనర్ గారి ఉత్తర్వులు మేరకు రాయుడు కళ్యాణమండపం, ఓల్డ్ సీబీఐ డౌవ్ లో సిటీ ట్రాఫిక్ జోన్ -1, పరిధి లోగల ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ అమ్మేటటువంటి ఆటోమొబైల్ షాపు ఓనర్లకు, మెకానిక్ లకు ఒక అవగాహన సదస్సు ను నిర్వహించారు. షాపు యజమానులు ఆ తరహా సైలెన్సులను విక్రయిస్తే కరెంట్ చర్యలు తీసుకుంటామన్నారు..మెకానికల్ లు కూడా ఎవరైనా మోడీఫైడ్ సైలెన్సర్స్ తీసుకొని వస్తే,అమర్చకూడదని, ఎవరైనా అలాంటి మోడిఫైడ్ సైలెన్సర్లు తీసుకుని వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.మెకానిక్ లు వాహనాలకు మోడిఫైడు సైలెన్సర్స్ అమర్చినట్లయితే మోటార్ వాహన చట్టం-1988 ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ ట్రాఫిక్ -2 సి.ఐ ఎస్.అమ్మి నాయుడు, ఈస్ట్ ట్రాఫిక్-1 సి.ఐ ఎమ్. శ్రీను,ద్వారకా ట్రాఫిక్ సి.ఐ, కె.ఎస్.ఎస్.వి ప్రసాద్ రావు,పి.ఎమ్ పాలెం సి.ఐ ఎన్.సాయి, ఎస్ఐ లు,ఆటోమొబైల్ షాప్ ఓనర్లు, మెకానిక్ లు పాల్గొన్నారు.

## శిశువు మనుగడకు చికిత్స చేసిన వైద్య బృందం




జగదాంబ, నవంబర్, 12, ప్రభాతవార్త

కేవలం 25 వారాల గర్భధారణ సమయంలో నెలలు నిండకుండా జన్మించిన ఈ శిశువు కేవలం 510 గ్రాముల తక్కువ బరువుతో విపరీతమైన సవాళ్లను ఎదుర్కొంది. తల్లి రమాదేవికి గర్భధారణ సమయంలో రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయింది, ఈ పరిస్థితి ప్రసవాన్ని మరింత క్లిష్టతరం చేసింది. పుట్టినప్పుడు శిశువు యొక్క ఊపిరితిత్తులు తీవ్రంగా అభివృద్ధి చెందలేదు మరియు ఇతర అవయవాలు సరిగా పనిచేయవు. "అతని ఊపిరితిత్తులు మరియు ఇతర అవయవాలు క్రియాత్మకంగా చాలా అపరిపక్వంగా ఉన్నాయి, శిశువు యొక్క అభివృద్ధి కుంటుపడింది మరియు అతను శూన్య రోగనిరోధక శక్తితో ఇన్ఫెక్షన్లకు చాలా అవకాశం ఉంది," అని చీఫ్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయి సునీల్ కిషోర్ వివరించారు. శిశువు యొక్క అభివృద్ధి చెందని ఊపిరితిత్తులకు మద్దతు ఇవ్వడానికి, ఊపిరితిత్తుల పనితీరుకు సహాయపడటానికి వైద్యులు సర్ఫ్యాక్టెంట్ ఇంజెక్షన్లను అందించారు. 107 రోజుల వ్యవధిలో, శిశువు పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. పిల్లవాడు 1.65 కిలోగ్రాముల బరువుతో డిశ్చార్జ్ అయ్యాడు, బరువు మూడు రెట్లు ఎక్కువ పెరిగింది. దేవుని దయ, అత్యాధునిక వైద్య సాంకేతికత మరియు వైద్య బృందం మొత్తం అందించిన నిబద్ధతతో అద్భుతంగా సాగించిందని డాక్టర్ కిషోర్ పేర్కొన్నారు. "నా తోటి నియోనాటాలజిస్ట్‌ల మద్దతు మరియు నియోనాటల్ కేర్‌లో పురోగతితో, మేము అటువంటి పెళుసుగా ఉన్న జీవితాన్ని నిర్వహించగలిగాము మరియు శిశువు మనుగడకు సహాయం చేయగలిగాము," అని అతను చెప్పారు.

## బెంగళూరులో ఎగ్జిబిషన్ సెంటర్‌లో రెండు రోజులు గ్రేస్ హపర్ సెలబ్రేషన్స్

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

భారతదేశంలో గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా అనితబి.ఓఆర్‌జి నిర్వహిస్తుండగా ఇది భారతదేశంలోని మహిళలు , నాన్ బ్కెనరీ సాంకేతిక నిపుణులకు సాధికారతకు అంకితమైన ప్రధాన కార్యక్రమం.వారసత్వపు ప్రభావాన్ని కొనసాగిస్తూ హిమాచల్ ప్రదేశలోని హమీర్‌పూర్‌లో నిర్వహించిన గత జిహెచ్‌సిఐ ఎడిషన్ కు భారతదేశంలోని 205నగరాల నుంచి 6,529 మంది హాజరయ్యారు. విభిన్న రంగాలకు చెందిన ప్రతినిధులు కెరీర్%×%ప్రారంభించి వృత్తి నిపుణులు మిడ్ కెరీర్ ప్రొఫెషనల్స్ విద్యార్థులు ఎగ్జిక్యూటివ్ లు సీనియర్ టెక్నాలజీస్టులు ఉన్నారు. ప్రస్తుత పరిశ్రమ పోకడలకు అనుగుణంగా ఆరు ప్రత్యేకమైన లెర్నింగ్ ట్రాక్ లను అందిస్తూ దీనికి హాజరైన వారికి కార్యాచరణ నైపుణ్యాలను అందిస్తుంది. వీటిలో కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్ ట్రాక్, క్లౌడ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సైబర్ సెక్యూరిటీ ట్రాక్, ఎగ్జిక్యూటివ్ ట్రాక్, స్కాలర్‌షిప్ అండ్ పోస్టర్ ట్రాక్ ఉన్నాయి. ఈసందర్భంగా అనితబి ఆర్గ్ అధ్యక్షుడు సీఈఓ బ్రెండా డార్డెన్ విల్కర్సన్ మాట్లాడుతూ జిహెచ్‌సిఐ అనేది ఒక వేడుక కన్నా ఎక్కువ ఇది సామూహిక వృద్ధి స్థితిస్థాపకతల శక్తివంతమైన ఉద్యమం సమగ్ర ఆవిష్కరణల భవిష్యత్తు ను రూపొందించేందుకు టెక్‌లోని ప్రతి మహిళ నాన్ బ్కెనరీ వ్యక్తి సామర్థ్యాన్ని మేము విశ్వసిస్తున్నాము జిహెచ్‌సిఐ 24 ఆ సామర్థ్యాన్ని ఆవిష్కరించడానికి ఒక వేదికను అందిస్తుంది.గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా 24ఇప్పుడు గూగుల్ వెల&్సఫార్గో ఉబర్ అమెరికన్ ఎక్స్ ప్రెస్ తో వ్యక్తులు సంస్థలు విద్యాసంస్థలు ప్రత్యేకమైన కలయికను సూచిస్తుంది.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 13 నవంబర్ 2024
7




పి జి వి ఆర్ నాయుడు( గణబాబు)



వేపాడ చిరంజీవి రావు

# ఏపీ అసెంబ్లీ, శాసనమండలి విప్‌లుగా గణబాబు, వేపాడ చిరంజీవిలు

## చీఫ్ విప్‌లుగా అసెంబ్లీకి జీవి ఆంజనేయులు, మండలికి అనురాధ

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

ఏపీ శాసనసభ, శాసనమండలిలో చీఫ్ విప్, విప్ లను ప్రభుత్వం నియమించింది. విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు( గణబాబు) కు అవకాశం దక్కగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు కు శాసనమండలిలో అవకాశం లభించింది. శాసన సభలో ముగ్గురు జనసేన, ఒక బిజెపి ఎమ్మెల్యేలకు అవకాశం లభించింది. ఏపీ శాసనసభ చీఫ్ విప్ గా వినుకొండ టిడిపి ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, శాసనమండలిలో చీఫ్ విప్ గా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ నియమిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# శాస్త్రోక్తంగా శ్రీ అమ్మవారి రాట ముహూర్తం

## రాట మహోత్సవ వేడుకలో పాల్గొన్న పద్మజా వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో జరగబోయే మార్గశిరమాసోత్సవములు శుభారంభ సూచికగా జరుపబడు, "రాటమోహూర్తం" నేడు నిర్వహించబడినది. ప్రతి సంవత్సరము కార్తీక శుద్ధ ఏకాదశిరోజున రాట వేసి మార్గశిరమాసోత్సవములను శ్రీకారం చుట్టుట ఆనవాయితీగా వస్తున్నది. ఆ సాంప్రదాయం ప్రకారం నేటి ఉ..9.40 ని..లకు నాదస్వర సుస్వారాలతో, వేదపమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించుట జరిగినది. తదుపరి రాట వేసిన అనంతరం రాట ముహూర్త కార్యక్రమములో పాల్గొన్న ముత్తైదువులకు తాంబూలం పంపిణీ చేయుట జరిగినది. నేటి నుండి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిరమాసోత్సవ అత్యంత వైభవంగా నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేయుటకు ఆరంభించుట జరిగినది. ఈ రాట ముహూర్త కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ వారి సతీమణి శ్రీమతి పద్మజ గారు, ఆలయ ఉపకమీషనరు %డ% కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి కె. శోభారాణి, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీ సిహెచ్.వి. రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ కె. తిరుమలేశ్వర రావు, పర్యవేక్షకులు శ్రీ టి. తిరుపతి రావు, శ్రీ ఎం.వి.రమణ మరియు సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు , స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం 33 వార్డ్ లో స్థానిక కార్పొరేటర్, జీవీఎంసీ జనసేన ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి జికే ఆధ్వర్యంలో వేంకటేశ్వర మెట్ట వద్ద జరిగిన శ్రీ గౌరీ పరమేశ్వరుల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు....



# జనవరి 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై జరిమానాలు...

## నగరంలో ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు 45 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు.

## విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ .

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

మహా విశాఖ నగరంలో 2025 జనవరి ఒకటి నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందని, అతిక్రమించి వినియోగించిన, విక్రయించిన వారిపై జరిమానలు విధించబడతాయని, ఆ దిశగా నేటి నుండి 45 రోజులపాటు ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణపై ప్రజలకు ఎస్.హెచ్.జి. మహిళల భాగస్వామ్యంతో విరివిగా నిత్యం అవగాహన కార్యక్రమాలు నగరంలో నిర్వహించబడునని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. మంగళవారం విఎంఆర్డిఏ వుడా చిల్డ్రన్ ఏరీనాలో నగరంలో పారిశుద్ధ్య మెరుగుదలపై, ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ పై ఆర్పీలు, శానిటేషన్ కార్యదర్శులకు జీవీఎంసీ నిర్వహించిన వర్క్ షాప్ నందు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జీవీఎంసీ నిర్వహించిన వర్క్ షాప్ నందు నగరంలో పారిశుద్ధ్యం మెరుగుదల, పనితీరు, విధి విధానాలపై రూపొందించిన వీడియోను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించిన కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం రాష్ట్రానికి తలమానికమని, దేశంలోనే నాలుగవ పరిశుభ్ర నగరంగా విశాఖ గుర్తింపు పొందినదని, సాక్షాత్తు భారత ప్రధాని ప్రశంసలను విశాఖ నగరం పొందడం విశాఖ నగర ప్రజలకు మరింత ఉత్తేజాన్ని కలిగించిందని గుర్తు చేశారు. విశాఖ నగరంలో గల మారుమూల ప్రాంతాల్లో కూడా శత శాతం పరిశుభ్రతను కలిగి ఉండేలా ప్రణాళికలను జీవీఎంసీ చేపట్టిందని, ఆ దిశగా విశాఖ నగరం నుండి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్.హెచ్.జి. మహిళలు, శానిటేషన్ కార్యదర్శుల భాగస్వామ్యంతో 45 రోజులపాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు, వినియోగదారులు, విక్రయదారులు ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలికి, నగరంలో విరివిగా లభిస్తున్న ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయమై జోనల్ కమిషనర్లు ప్రత్యేక బాధ్యతలు చేపట్టాలన్నారు. నగరంలో గల ఆర్పీలు ఒక మాస్టర్ ట్రైనర్లు గా మిగిలిన ఆర్పీలకు, మహిళలకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 45 రోజులు పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తప్పకుండా నిర్మూలిస్తూ, అతిక్రమించిన వారిపై జరిమానాలు కూడా విధించబడతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్ తో కలిసి "సే నో టు ప్లాస్టిక్" బ్రోచర్ను విడుదల చేసి, విశాఖ నగరాన్ని దేశంలోనే పరిశుభ్ర నగరంగా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ ముఖ్యంగా ఆర్పిలకు






- తరువాయి 8లో..



# బంగాళాఖాతంలో.. అల్పపీడనం

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

నైరుతి బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి ఇప్పుడు నైరుతి అనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు , దక్షిణకోస్తా తీరాల వెంబడి కేంద్రీకృతమైందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.దీని ప్రభావంతో రేపు,ఎల్లుండి కోస్తాంధ్ర,రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు, మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో వరి కోతలు,

- తరువాయి 8లో..

# సెప్టిక్ ట్యాంక్ కార్మికులు "నమస్తే" పథకంలో నమోదు కావాలి

## జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రతా, మెరుగైన ఉపాధికి శ్రీకారం చుట్టే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణలో ప్రవేశపెట్టిన "నమస్తే " పథకం లో విశాఖ నగరంలో గల సెప్టిక్ ట్యాంక్ లను శుభ్రం చేసే కార్మికులు వెంటనే నమోదు కావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహావిశాఖ నగరపాలక సంస్థ పరిధిలో నున్న సెప్టిక్ ట్యాంక్ కార్మికుల జీవన భద్రతా మరియు మెరుగైన జీవన ప్రమాణాలు కొరకు సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ, గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ – "నమస్తే" పథకం ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందన్నారు.ఈ కార్యాచరణలో బాగంగా జీవీఎంసీ లో ఉన్న సెప్టిక్ టాంక్ శుభ్రపరచటం లో ఇప్పటికే ఉన్న కార్మికుల గుర్తింపు ప్రక్రియ జీవీఎంసీ లో ప్రారంబించటం జరిగిందన్నారు. ఇందుకు గాను జీవీఎంసీ పరిధిలో ఉన్న సెప్టిక్ టాంక్ డ్రైవర్లు, హెల్పర్లు ఎవరైతే ప్రత్యక్షం గాను మరియు పరోక్షంగాను పాల్గొంటున్నారో వారు సంబంధిత జోనల్ కార్యాలయాలలో మీ యొక్క వివరాలను నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకంలో నమోదు చేసుకోవాలని తెలియపరుస్తున్నామన్నారు. ఈ పథకంలో నమోదు



- తరువాయి 8లో..


# కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



ఎలమంచిలి, నవంబర్, 12, ప్రభాతవార్త

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మంగళవారం ఉదయం విజయవాడ ఇంద్రకీలాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న కనకదుర్గమని దర్శించుకున్నారు ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకుడు కావాలి



విశాఖ క్రైం, నవంబర్, 12, ప్రభాతవార్త

వర్తమాన రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలించేందుకు సమర్ధవంతమైన నాయకుడు కావాలని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రజల అవసరాలను, ఆకాంక్షలను, లౌకిక భావ జలాలతో కళాత్మిక వ్యక్తికరణతో ఆకట్టుకోగలిగిన స్వార్ధరహిత ఆస్తికుడై నా గొప్ప వ్యక్తి ఒక నాయకుడిగా పరిపాలకుడిగా రాష్ట్రానికి అవసరం ఉందని తెలిపారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలతో మమేకమై నిరంతరం వారి బాగోగులు గురించి ఆలోచించి పాటుపడే నాయకుడు అధికారం చేపట్టవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజల కోసమే జీవించే ఇలాంటి జననేతకు చిత్తశుద్ధి మంచి వ్యక్తిత్వం కావాలని ఆయన ఆకాంక్షించారు.

# అంతరాష్ట్ర ముఠా ధార్ గ్యాంగ్ సభ్యుడు సహదర్ అరెస్ట్

## గతంలో గాజువాక ,దువ్వాడ ,స్టీల్ ప్లాంట్ ప్రాంతాల్లో నేరాలకు పాల్పడిన ముఠా అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లినా మారని నేరస్తులు

## 6 తులాల బంగారు ఆభరణాలు,3. కేజీల వెండి స్వాధీనం



వివరాలు 8లో..

vsp vaarttha edition 13.11.2024_vsp vaarttha edition 13.11.2024.qxd 11/12/2024 11:26 PM Page 3



# పిడిఎస్ బియ్యం చోరీ నిందుతులు అరెస్ట్

## బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్న న్యూ పోర్ట్ క్రైమ్ పోలీసులు



గాజువాక, నవంబర్, 12, ప్రభాతవార్త

పెద గంట్యాడ నడుపూరులోని గల రేషన్ షాప్ (0388338)లో అర్హులకు పంపిణీ చేసేందుకు నిల్వ ఉంచిన జాతీయ ప్రజా పంపిణీ సంస్థ కు చెందిన బియ్యాన్ని చోరీ చేసిన ముగ్గురు నిందుతులను న్యూ పోర్ట్ పోలిస్టేషన్ నేర విభాగం అధికారులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. క్రైమ్ ఎస్ ఐ అప్పలరాజు తెలిపిన వివరాలు ప్రకారం.....న్యూ పోలిస్టేషన్ పరిధి గంట్యాడ మండలం పెదనడుపూరు లో రేషన్ షాప్ (0388338)ను డీలర్ బి. విజయ గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. గత నెల 22వ తేదీన డిపో నుంచి సుమారు 230 బస్తాలు (11470కేజీలు )బియ్యం రేషన్ షాప్ డీలర్ బి విజయకు చెందిన నెం 338 డిపో కు రెవెన్యూ ఆర్ ఐ పద్మ అందజేశారు. అయితే ఈ బియ్యాన్ని అర్హులైన వారికి పంపిణీ చేయవలసి ఉండగా ఈ నెల 5వ తేదీన డీలర్ నిల్వ ఉంచిన ప్రదేశం చూడగా అందులో సుమారు 172 బస్తాలు కనబడక పోవడంతో డీలర్ విజయ న్యూ పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దింతో రంగంలోకి దిగిన పోలీసులు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. చోరీ కి పాల్పడిన 172 బస్తాలను స్వాధీనం చేసుకున్నామని,అలాగే వాటిని తరలించిన వ్యాన్ ను,ద్విచక్ర వాహనాన్ని, సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం నలుగురు నిందుతులు చోరీ కి పాల్పడినట్లు గుర్తించామని అందులో ముగ్గురు నిందుతులు కుంచారావు, హరీష్, లావణ్య కుమార్ లుగా గుర్తించామని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని,ఇంకొక నిందుతుని కోసం గాలిస్తున్నామని వీరంతా స్థానిక సీర వాని పాలెం కు చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ అప్పలరాజు తెలిపారు. కాగా అసలు దొంగలు తప్పించుకున్నారని , ఇందులో ఏ ఎస్ ఓ హస్తం ఉందని ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి. సబ్బవరం నకు చెందిన ఒక మిల్లర్ ప్రమేయంతో అమాయకులపై కేసు నమోదు చేయించి అధికారులను,డీలర్ ను తప్పించారని ప్రచారం జరుగుతుంది. ఇందులో పెదగంట్యాడ కు చెందిన యూనియన్ నాయకుడు చక్రం తిప్పి నట్లు వాదన బలంగా వినబడుతుంది. ఇప్పటికే పెద గంట్యాడ కేంద్రంగా రేషన్ మాఫియా పడగ విప్పి బుసకొడుతోందని,పోలీసులకె సవాల్ విసురుతుందని ప్రచారం జోరుగా సాగుతుంది. దర్యాప్తు పోలీసులు మరింత లోతుగా విచారణ చేపట్టి అసలైన నిందుతులను శ్రీ కృషుడు జన్మస్థానానికి పంపించాలని స్థానికులు,పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## ఘనంగా పాండురంగ స్వామి ఆలయ వార్షికోత్సవం

జగదాంబ, నవంబర్, 12, ప్రభాతవార్త



ఆర్కే బీచ్ దరి పాండురంగపురం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి దేవాలయంలో ఆలయ వార్షికోత్సవాన్ని మరియు కార్తీక శుద్ధ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు వి శ్రీరామూర్తి సుదర్శన గాయత్రి హెూమం , అఖండ పంచామృత అభిషేకం , ప్రత్యేక పూజలు నిర్వహించి విశేష హారతులు అందజేశారు . ఈ సందర్భంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీ సాయి కళానికేతన్ కూచిపూడి నాట్యమండలి వ్యవస్థాపకురాలు ఎం పద్మ రాగిణి నృత్య దర్శకత్వంలో వివిధ సంకీర్తనలకు వారి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది . ప్రముఖ ఆధ్యాత్మిక ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఏ దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు

# మదిని దోచిన రాగ మాలికలు



జగదాంబ, నవంబర్, 12, ప్రభాతవార్త

రాగ మాలిక సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. శివ నారాయణ, హర్ష ప్రియ కలిసి పాడిన ప్రేమ దేశం యువరాణి, రాము, కృష్ణ వేణి పాడిన నువ్వు నేను ఏకమైనాము, ఎంవీఎస్ చలం, అంజలి పాడిన చందమామ కన్ను కొట్టె సందె వేళ, పార్థ సారధి, ఇందిరా సాహిణి పాడిన పరిమలించు పున్నమిలో, మహ్మద్ ఖాన్, సుజాత పాడిన రాళ్ళల్లో ఇసుకల్లో, జి. సత్యనారాయణ, కంత సుజాత పాడిన మామ కూతురా నీతో, కేవీ సత్యనారాయణ, హర్ష పాడిన నీతో చెప్పనా వంటి గీతాలు రస హృదయాల్ని కట్టి పతీసింది. కార్యక్రమంలో సకల కాకాలారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఫణి స్వామి, వి.ఎం గోపాలరావు, కొణతాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు నూతన శాఖలను ప్రారంభించిన కేవీబీ

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

కరూర్ వైశ్యాబ్యాంక్ (కేవీబీ) తన 850వ శాఖను చెన్నైలో ప్రారంబించినట్లు ప్రకటించింది అదే విధంగా మరో 5కోత్త శాఖలను ప్రారంభించిందని తద్వారా కేవీబీ కరూర్ వైవ్యాబ్యాంక్ తన మెఉత్తం బ్రాంచ్ నెట్వర్క్ ను 854కి చేరుకోవడంలో ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని ఆ బ్యాంక్ డ్కెరెక్టర్రమేష్ కుమార్ చెప్పారు. తన 2కొత్త శాఖలను ఏపీలో ప్రారంభించిందని నెల్లూరు లో విజయవాడ లో అందుబాటులో కి తీసుకువచ్చింది అన్నారు. వీటితో ఏపీ తెలంగాణల్లో మెఉత్తం శాఖల సంఖ్య 205 కి పెరిగిందన్నారు. 1916లో స్థాపించడబిన కరూర్ వైశ్యాబ్యాంక్ ఇప్పుడు లక్షలాది మంది వినియెగదారులకు సమగ్రమైన ఆర్థిక సేవలను అందిస్తోందని 56శాతం శాఖలు గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఉన్నందున భారతదేశం అంతటా ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో దాని బలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుందని చెప్పారు. సెప్టెంబర్ 30, 2024 నాటికి కరూర్ వైశ్యాబ్యాంక్ మెఉత్తం వ్యాపారం రూ.1,76,138 కోట్లకు చేరుకుందని ఇందులో రూ.95,839 కోట్ల డిపాజిట్లు రూ.80,299కోట్ల అడ్వాన్స్లు ఉన్నాయని బ్యాంక్ 854శాఖల నెట్వర్క్ ద్వారా పనిచేస్తుంది 9,085మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట ,చెట్లు పడిపోకుండా సపోర్టు అందించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. రాబోయే రెండు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు ఈనెల 13న బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామ రాజు, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి , వైఎస్ఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## జనవరి 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై జరిమానాలు...

అవగాహన కల్పించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ నగరంలో జీరో ప్లాస్టిక్, జీరో గార్బేజ్ దిశగా జీవీఎంసీ కార్యాచరణ రూపొందించిందని, ఆ దిశగా నగరంలో గల అన్ని వార్డుల నందు అన్ని ప్రాంతాలలో శత శాతం పారిశుధ్యం మెరుగుదలకు, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనకు జీవీఎంసీ యంత్రాంగం, వార్డు శానిటేషన్ కార్యదర్శులు, ఎస్.హెచ్.జి. మహిళలు, ఆర్పీలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్రనగరంగా గుర్తింపు పొందుతుందని ఆ దిశగా మరింత పరిశుభ్రతతో విశాఖ నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారని కమిషనర్ తెలిపారు. అందుకే విశాఖ నగర ప్రజలను విషపూరితంగా భయభ్రాంతులకు గురి చేస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ఈ నగరం నుండి తరిమి కొట్టాలని, ప్రజలకు, ప్లాస్టిక్ వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు, విక్రయదారులకు 45 రోజులపాటు ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. 120 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధాన్ని తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలు అనంతరం అతిక్రమించిన వారిపై జనవరి ఒకటి నుండి చట్టపరమైన చర్యలను చేపట్టడం, జరిమానాలను విధించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఆ దిశగా ఎన్ఫోర్స్మెంట్ బృందాలను జీవీఎంసీ త్వరలోనే చట్టపరమైన విధివిధానాల రూపకల్పనతో ప్రవేశపెడుతుందన్నారు. పారిశుధ్య నిర్వహణపై జీవీఎంసీకి ఉన్న యంత్రాలను, వాహనాలను వినియోగిస్తూ పారిశుధ్య నిర్వహణకు అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,వార్డు శానిటేషన్ కార్యదర్శులు, ఎస్సై జి మహిళ లు, ఆర్పీల, భాగస్వామ్యంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు 45 రోజులు పాటు విరివిగా చేపట్టాలని కమిషనర్ తెలిపారు. 2022లో ప్లాస్టిక్ నిర్మూలన పై జీవీఎంసీ చేపట్టిన అవగాహనలో ఎదుర్కొన్న అంశాలపై చర్చ జరిపారు. అనంతరం వర్క్ షాప్ నందు హాజరైన పలువురు ఆర్పీలు, ఎస్.హెచ్.జి మహిళలు, వార్డు కార్యదర్శులతో ప్లాస్టిక్ నియంత్రణపై సందేహాల నివృత్తి పై కలెక్టర్ తో కలిసి చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్ సోమన్నారాయణ , ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ 45 రోజులు పాటు "సే నోటు ప్లాస్టిక్" నినాదంతో జీరో గార్బేజ్ - జీరో ప్లాస్టిక్ పై ప్రజలందరూ సహకరించేలా అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టి విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని ఆర్పీలకు, వార్డు శానిటేషన్ కార్యదర్శులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, యు.సి.డి. ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి, అందరు జోనర్ కమిషనర్లు, సహాయ వైద్యాధికారులు, ఏపీడీలు, డిపిఓలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నిక ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

## ఒక్క రోజు శిక్షణ శిబిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచన



విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

నీటి సంఘాల ఎన్నిక ప్రక్రియపై అధికారులందరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రతువును అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 23న జరగబోయే నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే ఈవో, ఏఈవో, పీవో, ఏపీవోలకు కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం ఒక్క రోజు శిక్షణ సదస్సు ఏర్పాటు చేశారు. మాస్టర్ ట్రైనర్లు వి. చిన్నంనాయుడు, ఆర్. సురేశ్ కుమార్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గత అనుభవాలు, ఇప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. సాంకేతికపరమైన అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ అందజేశారు. అధికారులు, సిబ్బంది అడిగి సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ సదస్సులో భాగంగా జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు. సున్నితమైన ప్రక్రియ కావున ప్రతి దశలో అందరూ అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఏకగ్రీవం లేదా చేతులు ఎత్తే పద్ధతి ద్వారా ఎన్నిక ప్రక్రియ ఉంటుంది కాబట్టి.. రైతులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని చెప్పారు. గ్రామీణ మండాలలైన భీమిలి, ఆనందరపురం, పెందుర్తి, పద్మనాభం మండలాల పరిధిలో మొత్తం 29 నీటి సంఘాలకు ఈ నెల 23వ తేదీన ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది కాబట్టి అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారి జె. స్వామినాయుడు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఏయే స్థాయిలో అధికారి ఏం చేయాలని, వారి విధి నిర్వహణకు సంబంధించిన అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, నీటి పారుదల శాఖ అధికారులు, తహశీల్దార్లు, ఈవోలు, ఏఈవోలు, పీవోలు, ఏపీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర ముఠా ధార్ గ్యాంగ్ సభ్యుడు సహదర్ అరెస్ట్

### గతంలో గాజువాక ,దువ్వాడ ,స్టీల్ ప్లాంట్ ప్రాంతాల్లో నేరాలకు పాల్పడిన ముఠా

### అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లినా మారని నేరస్తులు

### 6 తులాల బంగారు ఆభరణాలు,3. కేజీల వెండి స్వాధీనం

విశాఖ క్రైం, నవంబర్, 12, ప్రభాతవార్త



విశాఖపై అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల ముఠా కన్నుపడింది. ఓవైపు స్థానిక దొంగలు ఎక్కడికక్కడ ఇళ్లను గుల్ల చేస్తుంటే.. ఇతర రాష్ట్రాలకు చెందిన కిరాతక ముఠాల కదలికలు నగరంలో అలజడి రేపుతున్నాయి. ఒకేసారి వరుసగా ఇళ్లల చోరీలతో ఆందోళన పెంచుతోంది. దీంతో విశాఖ పోలీసులు దృష్టి సారించి దొంగల వేట గావించారు. ఈ మేరకు గాజువాక ప్రాంతంలో ఈ మధ్య ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన అంతరాష్ట్ర ముఠా ధార్ గ్యాంగ్ సభ్యుడుని పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసారు .. దీనికి సంభందించిన వివరాలను మంగళవారం గాజువాకా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ ఎడిసిపి మోహన్ రావు వివరాలను తెలిపారు .. శివాజీ నగర్ ప్యాలెస్ హయట్స్ నందు జి-7 బ్లాక్ ఏ లో భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు .. ఈ మేరకు గత నెల 16వ తేదీన మనవడి పుట్టిన రోజు వేడుకలకు తిరుపతి వెళ్లారు .. ఇదిలా ఉండగా ఈ నెల 1వ తేదీన వాచ్ మేన్ ఫోన్ చేసి మెయిన్ డోర్స్ పగులగొట్టి ఉన్నట్టు చెప్పాడు.. దీంతో హడావిడిగా నగరానికి వచ్చి ఇంటికి వెళ్లి చూసే సరికి బీరులో ఉన్న బంగారు ,వెండి వస్తువులు దొంగలించబడినట్టు గుర్తించారు. తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసారు .. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో గాజువాక క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు నేరానికి పాల్పడింది అంతరాష్ట్ర ముఠా ధార్ గ్యాంగ్ సభ్యుడు సహదర్ గా గుర్తించారు.. మంగళవారం ఉదయం 8 గం.లకి శ్రీ ఓం మణికంత జ్యువేలర్స్ షాప్ ఎదురుగా, కుర్మన్నపాలె%శీ% మైన్ రోడ్, వద్ద నేరస్తులను దువ్వాడ క్రైమ్ పోలీస్ ఎస్ఐ అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. వారి నుండి 6 తులాల బంగారు ఆభరణాలు,3. కేజీల వెండి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా, ముద్దాయిలు మధ్య ప్రదేశ్ స్టేట్ కి చెందిన ధార్ గాంగ్ మూఠ సభ్యులుగా గుర్తించి, వారి గతంలో కూడా దువ్వాడ, స్టీల్ ప్లాంట్, గాజువక ప్రాంతాల్లో దొంగతనలు చేయగా, వారిని పట్టికొని రిమాండ్ కి పంపించారు. అయినప్పటకి మళ్ళీ ఆ నేరస్తులు ఇక్కడకి వచ్చి దువ్వాడ , పరవాడ ఏరియా లో దొంగతనలు చేసినట్టు పోలీసులు తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి నేరస్తులు గ్యాంగ్ ల తరారయ్యి ఇక్కడకి వచ్చి రాత్రి పూట తాళం వేసి వున్న ఇంటి తాళాలు పగులగొట్టి వెలువైన బంగారు, వెండి వస్తువులు, నగధు దొంగిలించుకుపోతున్నారని పోలీసులు ఈ సందర్భంగా తెలియపరు. . కావున నగర ప్రజలు వెలువైన బంగారు, వెండి వస్తువులును ఇంటిలో వుంచరాధు, మేరు ఇల్లు విడిచి వూరు వెళ్ళేటప్పుడు పోలీసులకు తెలియపరిస్తే వారి ఇంటికి గస్తీ పెడతామని సూచించారు. అలాగే సిటి పోలీసు కమిషనర్ కల్పించిన ఎల్ఎమ్హెచ్ఎస్ డివైస్ సదుపాయాన్ని వినియోగించాలని విజ్ఞప్తి చేసారు. .

## ఈనెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


ఆనందపురం, నవంబర్, 12, ప్రభాతవార్త




ఆనందపురం శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20 వరుకు 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించనున్నామని లైబ్రేరియన్ బీవీఎస్ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న జాతీయ గ్రంధాలయ వారోత్సవములు ప్రారంభం, జాతీయ పతకా విష్కరణ, జవహర్ లాల్ నెహ్రూ జయంతి ( బాలల దినోత్సవం ) కార్యక్రమం ఉంటుందన్నారు.15 న పుస్తకప్రదర్శన, హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 16 న కవిసమ్మేళనం, హైస్కూల్ విద్యార్థులకు చిత్రాలేఖనం పోటీలు, 17న గ్రంధాలయ రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు నివాళులు, 18 న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చిత్రాలేఖనం, కథలు చెప్పడం, కథలు రాయడం, మ్యూజికల్ చైర్స్ పోటీలు, 19 న భారతదేశతొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం, 20 న గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సభ, మాస్ రీడింగ్, బహుమతి ప్రదాన కార్యక్రమాలు ఉంటాయని అప్పారావు తెలిపారు.

## చికిత్స పట్ల అవగాహనతో పురోగతి : డాక్టర్ ప్రసాద్ నల్లాల

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త



అనారోగ్య సిరలు(వరికోస్ వీన్స్) , ఒకప్పుడు ప్రాథమికంగా సౌందర్య సమస్యగా పరిగణించబడేవి కానీ, ఇప్పుడు భారతీయ జనాభాలో 30% మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో తీవ్రమైన సమస్యగా గుర్తించబడింది. చిన్న వయసు రోగులలో, అనారోగ్య సిరలు తరచుగా అందం మరియు పనితీరును ప్రభావితం చేస్తాయి, అయితే వృద్ధులు నివారణ ప్రయోజనాల కోసం చికిత్సను కోరుకుంటారు. అనారోగ్య సిరలు వాపు, వక్రీకృత సిరలు తరచుగా కాళ్ళపై కనిపిస్తాయి. సిరల్లోని బలహీనమైన లేదా దెబ్బతిన్న కవాటాల వల్ల కలిగే సాధారణ పరిస్థితి ఇది. ఎక్కువసేపు నిలబడటం లేదా కూర్చోవడం, ఊబకాయం, గర్భం లేదా జన్యు సిద్ధత వలన సంభవించవచ్చు. కాలు నొప్పి లేదా వాపు, బరువుగా అనిపించడం మరియు ప్రభావిత ప్రాంతం చుట్టూ చర్మం మార్పులు సాధారణ లక్షణాలు. దురదృష్టవశాత్తు, చాలా మంది రోగులు సరైన చికిత్స తీసుకోవడంలో జాప్యం చేయటం వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారు. దీనికి సామూహిక అవగాహన అవసరం. విజయవంతమైన అనారోగ్య సిరల చికిత్సకు సరైన ముందస్తు పరీక్షలు కీలకం, ఇది పునరావృతమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది" అని డాక్టర్ ప్రసాద్ నల్లాల, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, అపోలో హాస్పిటల్, హెల్త్ సిటీ, వారు చెప్పారు. "తన ప్రాక్టీస్లో, తాను చికిత్స చేసే 90% కేసులలో పునరావృత కేసులు ఉంటాయి, వీటి నిర్వహణ చాలా కష్టం. వివరణాత్మక అల్ట్రాసౌండ్ పరీక్షలు మరియు కౌన్సిలింగ్ కోరుతుంది" అని అన్నారు.

# కళింగ కార్పొరేషన్ డైరెక్టర్గా సనపల వరప్రసాద్

మాధవదార, నవంబర్, 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు పలు కార్పొరేషన్లకు డైరెక్టర్ పదవులను కేటాయించింది.ఇందులో భాగంగా కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా విశాఖ ఉత్తర నియోజకవర్గం నకు చెందిన 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ను కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా వరప్రసాద్ కు కళింగ సామాజిక వర్గపు ప్రజలు అభినందనలు తెలిపారు.

## జగన్నాధపురం కాలనీ స్థలంలో అక్రమంగా గ్రావెల్ తరలింపు



ఆనందపురం, నవంబర్, 12, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని చందక పంచాయితీ పరిధిలోని జగన్నాధపురం జగనన్న కాలనీ స్థలంలో గ్రావెల్ ను అక్రమంగా తరలించుకు పోతున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. జగన్నాధపురం గ్రామ శివారున గల కొండ ప్రాంతంలో సుమారు 30 కాలనీ ఇల్లు నిర్మాణానికి స్థలం కేటాయించి లబ్ధిదారులకు అందజేశారు. కాగా అక్కడ కొంతమంది ఇళ్లు నిర్మించు కోగా కొంత మంది లబ్ధిదారుల స్థలాలు ఖాలీగా ఉన్నాయి. ఇదే అదునుగా కొంత మంది రాత్రి వేళ కాలనీ స్థలాలులోని గ్రావెల్ ను ట్రాక్టర్ లతో తరలించుకు పోతున్నారు. మూడు రోజులుగా గ్రావెల్ తరలి పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని లబ్ధిదారులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రావెల్ తరలింపు తో స్థలాలు లో పెద్ద గోతులు ఏర్పడుతున్నాయని ఇళ్లు ఎలా నిర్మించు కోవాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మతాన్ని శాస్త్రీయ ధృక్పధంతో అవగాహన చేసుకోవాలి

### గీతం బాలల సైన్స్ కాంగ్రెస్ లో ఆర్ కె మిషన్ స్వామీజీ

విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

మతం అంటే పూజలు ఆచారాలు మూఢనమ్మకాలు కాదని సనాతనధర్మం అని మతాన్ని శాస్త్రీయ దృక్పధంతో అవగాహన చేసుకోవాలని రామకృష్ణ మిషన్ స్వామిజి విద్యానంద పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ సమితి (జెఎన్వి) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న ప్రాంతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ 2024 లో మంగళవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. స్వామిజీ తన ప్రసంగంలో విజ్ఞానం (సైన్స్) ధర్మం (రెలిజియన్) మధ్య సంబంధాన్ని వివరిస్తూ ధర్మం అంటే సమాజంలో విలువలు, శాంతి నైతిక ప్రవర్తన అని తెలిపారు. విజ్ఞాన శాస్త్రం ప్రస్తుత్తం వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలను ఆపలేదని అయితే సనాతన ధర్మానికి సమాజంలో శాంతిని నెలకొల్పే శక్తి ఉందన్నారు. ధర్మం మనిషి మనసులో సత్యం, అహింశ, ఇతరుల పట్ల ప్రేమ, ఉత్తమ మానవ సంబంధాలను నెలకొల్పగలదన్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని సమాజ ప్రగతికి ఉపయెఆగిస్తునే ధర్మాన్ని కూడా సమానంగా గౌరవించాలన్నారు. శాస్త్రం సనాతన ధర్మం ఎగిరే పక్షికి రెండు రెక్కలు వంటివన్నారు. బాలలు శాస్త్ర విజ్ఞానాన్ని అధ్యనం చేసినట్లుగానే భారతీయసంస్కృతి సనాతన ధర్మాన్ని అవగాహన చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రముఖ భూ భౌతిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ కెఎస్ కృష్ణ మాట్లాడుతూ సముద్ర శాస్త్ర విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోందని ముఖ్యంగా 2025 నుంచి ప్రారంభం కానున్న భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక సముద్రయాన్ ప్రాజెక్ట్&దేశానికి విలువైన వనరులను అందించగలదని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మానవ మనుగడ సముద్ర సంపదపైనే ఆదారపడి ఉంటుందని తెలిపారు. సముద్రపు అగాధాలలో జరిపే అన్వేషన్ కొత్త విశేషాలను ప్రపంచానికి అందిస్తుందని పేర్కొన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషియానోగ్రఫీ (ఎన్ఐఓ) ప్రధాన శాస్త్రవేత్త డాక్డర్ వివిఎస్ఎస్ శర్మ సముద్ర పరిశోధనలలో సవాళ్ళు మరియు అవకాశాలపై ప్రసంగించారు.కార్యక్రమంలో వోదయ విద్యాలయ సమితి అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఇ ఉమాపతి రెడ్డి,గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, జవహర్ నవోదయ విద్యాలయ సమితి విశాఖ ప్రిన్సిపాల్ డాక్టర్ వై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 15వ తేదీ వరకు జరిగే బాలల సైన్స్ కాంగ్రెస్ లో భాగంగా విజ్ఞాన శాస్త్ర విశేషాలపై ప్రముఖల ప్రసంగాలను ఏర్పాటు చేశారు.

# 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


## పోస్టర్లను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్




విశాఖపట్నం, నవంబర్, 12, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్నారు. వారోత్సవాలను జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ నవంబర్ 14న ప్రారంభించుచున్నారు. వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ మంగళవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఉత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథపాలకల సదస్సు, 17న కవి సమ్మేళనం, 18న వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు దేశభక్తి గేయాలు ఉంటాయని, 19న మహిళా దినోత్సవం వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వెంకటరావు తెలిపారు. 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. తదుపరి ముగింపు సభలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకట్రావు, సీనియర్ అసిస్టెంట్ యోగానంద్, డిప్యూటీ లైబ్రేరియన్ నూకరాజు, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ను నియంత్రించాలి



అగనంపూడి, నవంబర్, 12, ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత సమాజము కోసం ప్రతీవారు పాటుపడాలని స హ చట్టం కార్యసీలుడు నిమ్మకూరి రమేష్ ఈ రోజు చిన్న చిన్న పనులకు కూడా ప్లాస్టిక్ వాడటం మనకోవాలని పిలుపు నిస్తూ సొంత నిధులతో 200 నార సంచులు వూడా ఫెస్ 6 లో పంపిని చేశారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రజా వేగు పట్టా రామ అప్పారావు మాట్లాడుతూ పర్యావరణ హితం కోరుకునే ప్రతీ వారు వ్యక్తిగతగా ప్లాస్టిక్ వాడకం తగ్గించి సొంత చేతి సంచులు చేతిలో పట్టుకునే బజారుకి వెళ్ళాలి అని పేర్కొన్నారు నిమ్మకూరి భానుమతి,హనోష్, మోనిక,సుజాత,ప్రజావేగు పట్టా రామ అప్పారావు,కొర్రాయి కళ్యాణి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంక్ కార్మికులు "నమస్తే" పథకంలో నమోదు కావాలి

(మొదటి పేజీ నుంచి)

చేసుకోకుండా సెప్టిక్ ట్యాంక్ కార్యకలాపాలు చేయడం నిషేధించడమైనదన్నారు. అధనపు సమాచారం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1800-42500009 కు ఫోన్ చేయవచ్చునన్నారు. సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ భరత్ పథకం ద్వారా రెట్టింపు వైద్య సహాయం అంధించటం, వారి పిల్లలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్షిప్ ద్వారా ఉన్నత మరియు మెరుగైన విద్యను అంధిచటం, అధిక సబ్సిడీ ద్వారా సెప్టిక్ టాంక్ (డీ స్లడింగ్ వెహికల్స్ ) ను ఎస్యువై ద్వారా అంధిచటం, భద్రతా మరియు జీవనోపాధి కల్పించుట కొరకు శిక్షణ ఇవ్వటం ఈ పథకం యెక్క ముఖ్య లక్ష్యాలన్నారు. అంతేకాకుండా వారికి పిపిఈ కిట్స్ అందించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు

## అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్‌కు సన్మానం



అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాత వార్త

అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఏపీయు డబ్ల్యూజె) అధ్యక్షునిగా ఎన్నికైన మళ్ల భాస్కర్‌కు సన్మాన కార్యక్రమం జరిగింది. శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారు ఉత్సవాల సందర్భంగా కార్తీకమాసం రెండో సోమవారం అగ్గిమర్రిచెట్టు వద్ద సోమవారం రాత్రి జరిగిన సభలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు, కళ్యాణి నర్సింగ్ హోమ్ ఎండి డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొని అనకాపల్లి శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన జర్నలిస్ట్ భాస్కరరావును శాలువాతో సత్కరించి శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి మెమొంటోని అందించి అభినందనలు తెలిపారు. శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి వ్యవస్థాపక చైర్మన్ కొణతాల కారుబాబు, దాడి ఈశ్వరరావు, సేవా సదన్ కార్యదర్శి కాండ్రేగుల తేజ, కోశాధికారి కొణతాల ఆది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరమెట్ట ఆలయంలో సామూహిక వ్రతాలు

అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త



సుంకరమెట్ట శ్రీ రామ సమేత శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ ఉషా, ఛాయ పద్మినీ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానములో కార్తీక మాసము ఏకాదశి సందర్భంగా మంగళవారం ఆలయ మండపంలో దంపతులచే సామూహికంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతినెల ఏకాదశి తిథి, పౌర్ణమితిథిలో స్వామి వారి వ్రతాలు జరుగుతాయి, వాటిలో భాగంగా వచ్చే శుక్రవారం కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు వ్రతాలు జరుగుతాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆలయ ప్రధాన అర్చకులు విద్యాసాగర్ శర్మ, ఆలయ సిబ్బంది శంకర్రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగడను కలిసిన నారాయణమ్మ...



ఎలమంచిలి నవంబర్ 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రెండో విడత నామినేటెడ్ పోస్టులు భర్తీలో భాగంగా ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ నాగేశ్వరరావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా రాజన నారాయణమ్మ మంగళవారం అచ్చుతాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రగడ నాగేశ్వరరావును కలిసి అభినందన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు రామకృష్ణ, త్రినాధ్ పాల్గొన్నారు.

## జిల్లాలో విధులు నిర్వర్తించేందుకు స్వాట్ టీం సిద్ధం

అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాత వార్త :



ప్రత్యేక శిక్షణ పొందిన స్వాట్ టీం ను అనకాపల్లి జిల్లాలో విధులు నిర్వహించేందుకు సిద్ధం గా ఉందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. 30 మందిలో మహిళలతో కూడిన సభ్యులతో ఈ స్వాట్ టీం ను అత్యవసర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. అనకాపల్లి జిల్లా లో పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాలలో అత్యవసర పరిస్థితులలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ముఖ్యంగా ఆందోళనకారులను, నిరసనకారులను, అదుపు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన 30 మంది సభ్యులతో కూడిన స్వాట్ టీం ను ఉపయోగించి నియంత్రించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. కైలాసగిరి, ఆర్మ్ రిజర్వ్ పోలీస్ ప్రధాన కార్యాలయం నందు శిక్షణ పూర్తి చేసుకున్న స్వాట్ టీం తో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ మహిళలతో కూడిన ఈ బృందం ప్రత్యేక యూనిఫామ్ కలిగి విధులు నిర్వహిస్తారని తెలిపారు. హెల్మెట్, లాఠీ, స్టోన్ గార్డ్, లాంగ్ రేంజ్ మరియు షార్ట్ రేంజ్ షెల్స్ ను, స్మోక్ షెల్సు ను, గ్యాస్ గన్ ఫైర్ చేయడం, రైట్ గేర్ ఎక్విప్మెంట్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఆందోళనకారులను లిఫ్ట్ చేసి వాహనాలు ఎక్కించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, మెళకువలను తమ విధుల్లో భాగంగా నిర్వహిస్తారన్నారు. స్వాట్ టీం తమ విధులు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి అప్రమత్తత తో విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో ఎటువంటి అలక్ష్యం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతర శిక్షణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మన్మధరావు, రామకృష్ణారావు, ఏ.ఆర్ ఎస్సై లు ఆదినారాయణ, ఢిల్లేశ్వర్ రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం



అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాత వార్త

శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో కార్తీక మాసం ఏకాదశి మంగళవారం సందర్భంగా ఆలయ మండపంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల శ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ మహోత్సవం జరిగింది. అర్చకులు ఆలయం వద్ద నుండి స్వామివారిని పల్లకి ఊరేగింపులో మంగళ వాయిద్యాలతో పెతకంశెట్టి సుజాత బృందంతో కోలాటాలతో ఊరేగింపుగా బయలుదేరి మళ్ల వెంకట్రావు గృహం నందు మళ్ల అప్పలనాయుడు ఇందిరా దంపతులచే బొంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎదురు సన్నాహం, ప్రవచనములు జరిగాయి. ఆలయ మండపంలో అంపోలుగోపాలకృష్ణశర్మ, పొందూరు సూర్యనారాయణశాస్త్రి అర్చకులచే శ్రీ గౌరీ పరమేశ్వరరావు శ్రీ లక్ష్మీ నారాయణ కల్యాణం ఘనంగా జరిగింది. మగ పెళ్లి వారి తరపున అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు దంపతులు, ఆడ పెళ్లి వారి తరపున మళ్ల అప్పలనాయుడు, మళ్ల సురేష్, మల్ల బుజ్జి, మళ్ల మహేష్ దంపతులు కల్యాణంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శరగడం జగదీష్, పెంటకోట సుబ్రమణ్యం,పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## అలరించిన చిన్నారుల భరత నాట్యం ప్రదర్శన


అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాత వార్త



గవరపాలెంలో ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పీలా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా ఆలయం వద్ద సోమవారం రాత్రి బుద్ధ గిరిజా స్పందన విద్యార్థులు చేసిన భరత నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి బీమరశెట్టి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మారిశెట్టి జగన్నాథరావు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, బుద్ధ శ్రీనివాసరావు, బీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు కొణతాల కృష్ణ, బుద్ధ శివ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పి.ఆర్.టి.యు సభ్యత్వ నమోదు

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పి.ఆర్.టి.యూ. నక్కపల్లి మండల శాఖ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు టి.వి. రమణ, ప్రగడ శివాజీ తెలియజేశారు. మంగళవారం మండలంలో పెదబోదుగల్లం, నక్కపల్లి, ఉపమాక, సీతంపాలెం,రాజయ్యపేట, చందనాడ, ఎన్.నరసాపురం తదితర పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా జరిగిందని, ఉపాధ్యాయుల నుండి అనూహ్య స్పందన కనబడుతుందని వారు పేర్కొన్నారు. పిఆర్.టి.యూ ఉపాధ్యాయుల పక్షాన నిలిచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటుందని వారు పేర్కొన్నారు. త్వరలో జరుగనున్న శాసనమండలి (ఉపాధ్యాయ) ఎన్నికలలో పోటీలో బరిలో ఉన్న గాదె శ్రీనివాసులు నాయుడును (మాజీ ఎం ఎల్ సీ) అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయుల కు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లచ్చబాబు, రమేష్ బాబు, గోపి, రాజేష్, నీలకంఠకుమార్, బి.వి.రమణ, కె.శ్రీనివాస్, ఆర్.జగదీష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

గంజాయి కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000 జరిమానాను చోడవరం పదవ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. బుచ్చెయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితులైన పడాల నాగేశ్వర రావు, గుర్రం నగేష్ పై తీర్పు వెల్లడించారని తెలిపారు. 2.12.2014 తేదీన బుచ్చెయ్యపేట ఎస్సైకి రాబడిన సమాచారం మేరకు ఎస్సై కె.లక్ష్మణరావు వారి సిబ్బందితో ఉదయం 8 గంటలకు బుచ్చెయ్యపేట మండలం, రాజాం గ్రామ జంక్షన్ దగ్గరలో చెరుకు కాటా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానస్పద వ్యక్తులు ఆటోపై వస్తున్న వారిని తనిఖీ చేయగా అందులో 36 కేజీల గంజాయి ఉండగా బుచ్చెయ్యపేట పోలీసులు కేసు నమోదు చేసి నిందితులని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేయగా ఎస్సై కె.లక్ష్మణరావు న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత చోడవరం పదవ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కె.రత్న కుమార్ ముద్దాయిల అయిన పడాల నాగేశ్వర రావు, గురం నాగేస్‌కు 10 సం.,లు కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.1,00,000 కట్టని ఎడల మరో రెండున్నర సం.,ల జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

## సంకల్పంపై విద్యార్థులచే రూరల్ సీఐ రేవతమ్మ ప్రతిజ్ఞ

గొలుగొండ నవంబర్ 12, ప్రభాతవార్త



భవిష్యత్తును మాదకద్రవ్యాలకు బానిసగా మార్చవద్దని వాటిని నిర్మూలించేందుకు ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ అన్నారు. సంకల్పం కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏ ఎల్ పురం హై స్కూల్, ఎల్ ఎన్ ఎమ్ ప్రైవేట్ కళాశాల విద్యార్థులతో ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాలు వినియోగం కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలంటే దృఢత్వంమైన మనసు ఉండాలని క్షణికమైన ఆనందాలకు దాసోహం కావద్దన్నారు. మత్తు పదార్థాలు వినియోగించడం వలన భవిష్యత్తు నాశనం అవ్వడమే కాకుండా మీ కుటుంబాలు కూడా చిన్న బిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నచిన్న సంతోషాలకు ఉద్రేకమైన అలవాట్లు ఉండకూడదని మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తులో దుర్భరమైన జీవితానికి లోనవుతారని సిఐ అన్నారు. మత్తులో తూగితే జీవితం భవిష్యత్తుతోపాటు సమాజంలో కూడా గుర్తింపు లేని జీవితంగా మారుతుంది అన్నారు. విద్యార్థి దశలో ఉన్నత శిఖరాలపైనే ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తారకేశ్వరరావు, ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం పిడి రమణ, ఉపాధ్యాయులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్ విధానంతోనే వ్యాధులు నిర్మూలన



మాకవరపాలెం నవంబర్ 11 ప్రభాతవార్త

సాధారణ వ్యాధులు నివారణకు ఆయుష్ విధానం మేలైనది అని ఆయుష్ డాక్టర్ కళావతి అన్నారు. ఈ మేరకు మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ విధానములో వైద్య సేవలు అందించడం పట్ల ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళావతి మాట్లాడుతూ సాధారణ వ్యాధులైన డయాబెటిస్ వంటి వ్యాధులు సైతం ఆయుష్ విధానంలో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా ఆయుష్ వైద్య విధానం పై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీవిద్య ఆరోగ్య పర్యవేక్షకులు అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పక్కనే బయో మెడికల్ వేస్ట్

### చర్యలు తీసుకుంటామన్న జాయింట్ కలెక్టర్

అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాత వార్త



ప్రమాదకరమైన బయో మెడికల్ వేస్ట్ శారదానది ఒడ్డున, జాతీయ రహదారి పక్కనే గుట్టలుగా వేస్తున్నారంటూ మునగపాక కు చెందిన దొడ్డి ప్రశాంత్ కుమార్ ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఈ మెడికల్ వేస్టేజ్ తగు జాగ్రత్తలు తీసుకుని స్పాయిల్ చేయాల్సి ఉండగా నిర్లక్ష్యంగా జాతీయ రహదారి పక్కన గుట్టలుగా వేస్తున్నారని అన్నారు. దీని వలన వాయు కాలుష్యం, జల కాలుష్యం తో పాటు అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పట్టణంలోని ఆసుపత్రులకు సంబంధించిన వేస్టేజ్ పట్ల ఇటు నేషనల్ హైవే అథారిటీ కానీ పంచాయతీ కాని పట్టించుకోవడం లేదని అన్నారు. శారదానది పక్కన ఈ బయో మెడికల్ వేస్ట్ వలన జలాలు కూడా కలుషితం అవుతాయని అన్నారు. కెమికల్స్ తో కూడిన వీటికి నిప్పు పెట్టడం వలన చుట్టు పక్కల ఉన్న నివాస గృహాలు వారు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ జాహ్నవి స్పందిస్తూ తక్షణమే చర్యలు చేపడతామని అన్నారు.

## రీ సర్వే సమస్యలపై రెవెన్యూ గ్రామసభ




గొలుగొండ నవంబర్ 12, ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో నిర్వహించిన భూముల రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై రెవెన్యూ గ్రామసభల ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. పప్పుశెట్టిపాలెం రెవెన్యూ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో రైతులు అందించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 22 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తికాక... ఇప్పటివరకు 20 గ్రామాల్లో రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించామని అన్నారు. సభల ద్వారా 700 పైగా ఫిర్యాదులు అందాయని వీటన్నిటిని ఎప్పటికప్పుడు రెవెన్యూ పోర్టల్‌లో ఆన్లైన్ చేస్తున్నామని వివరించారు. వీటిని పై త్వరలోనే పరిష్కారం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా పరిష్కార మార్గం చూపుతుందన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూములపై నమోదైన వివరాల్లో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. పప్పు శెట్టిపాలెంలో 40 దరఖాస్తులు అందయని తెలిపారు. వీటన్నిటినీ పరిశీలించి కేటగిరీలోకి వస్తాయో ఆన్లైన్లో నమోదు చేసి త్వరలోనే పరిష్కారం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి,రీ సర్వే డిటి కొండబాబు, మండల సర్వే సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కూటమి నాయకులు బెల్లపు కొండలరావు, లగుడు లచ్చన్నాయుడు, తోపాటు వీఆర్వోలు అప్పారావు, నారాయణ మూర్తి, అసిస్టెంట్ సర్వేలు, రెవెన్యూ సహాయకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీల గ్రామసభలో పలు అభ్యంతరాలు..

### విచారణ నిర్వహించాలి టిడిపి సభ్యుల డిమాండ్



నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో జరిగిన పనులకు సంబంధించి సంబంధిత తనిఖీల విభాగం సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏపీఓ భాగ్యలక్ష్మి సామాజిక తనిఖీలు విభాగం బాధ్యులు సమక్షంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో కోటి 17 లక్షలకు సంబంధించి 71 పనులకు గాను వివరాలను సభలో చదివి వినిపించగా గ్రామానికి సంబంధించిన టిడిపి నాయకులు పేర్ల శ్రీను పలు అభ్యంతరాలు వ్యక్తపరిచారు. లక్షల రూపాయలు పక్కదారి పట్టి అని చాలా పనులకు సంబంధించిన ఎం బుక్ లో సంతకాలు లేవని లేకుండా సొమ్మును డ్రా చేశారని, మాన్యువల్ సంతకాలతో ఎం బుక్ లో చూపించి రికార్డుల్లో బిల్లులు నమోదు చేసి డ్రా చేశారని ఆరోపించారు. పనులు ఎక్కువగా చూపించి బిల్లులు పక్కదారి పట్టించారని సభలో నిలదీశారు. దీనిపై విచారణ జరిపించాలని లేకపోతే మండల స్థాయిలో జరిగిన సామాజిక తనిఖీల సభలో అధికారుల దృష్టికి తీసుకెళ్తామని శ్రీను తెలిపారు. పూర్తిస్థాయిలో పరిశీలించి అటువంటిది ఏమైనా జరిగితే చర్యలు తప్పని ఏపీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ గ్రామ సభలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోసల చినతాతరావుతో పాటు గ్రామస్తులు ఉన్నారు.






## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బండారు సత్య బంగారు శెట్టి

ఎలమంచిలి నవంబర్ 12 ప్రభాతవార్త



పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు ఎన్నికల్లో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా బండారు సత్య బంగారు శెట్టి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బంగారు శెట్టి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అందర్నీ కలుపుకుంటూ సంఘాన్ని అభివృద్ధి దశలో తీసుకువెళ్తానని తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు బంగారు శెట్టికి అభినందనలు తెలియజేశారు.

## జాతీయ ఆయుష్ మిషన్లో ఆశా కార్యకర్తలకు శిక్షణ : డాక్టర్ కుసుమ

కసింకోట, నవంబర్ 12, ప్రభాతవార్త

జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు శిక్షణ తరగతులు డాక్టర్ కుసుమకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అందరూ సాధారణ వ్యాధులతో పాటు మధుమేహం వ్యాధిపై అందించాల్సిన వైద్య సేవలపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు .ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఆయుష్ వైద్య విధానం పైఅవగాహన కలిగి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో స్థానిక శిబీది ప్రభుత్వ వైద్యాధికారి యు రమేష్ ,ఎంపీహెచ్ఇఓ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## కసిమిలో పొలం పిలుస్తుంది..

గొలుగొండ నవంబర్ 11, ప్రభాతవార్త

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి సాగులో మెలకువలు తెలుసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి అన్నారు. కసిమి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులతో కలిసి వరి పంట పొలాలను సందర్శించారు. ప్రస్తుతం పంటలను ఆశించే చీడపీడలపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వెన్ను వంచే సమయం కావడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వారిని ఆశించే తెగుళ్లను నివారించేందుకు వ్యవసాయ శాఖ ద్వారా సలహాలు సూచనలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యవసాయ శాఖ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సంకల్పంపై విద్యార్థులచే సిఐ కుమారస్వామి ప్రతిజ్ఞ

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



భవిష్యత్తును మాదకద్రవ్యాలకు బానిసగా మార్చవద్దని వాటిని నిర్మూలించేందుకు ప్రతి విద్యార్థి లోకం నేటి సమాజంలో ఉన్నది నడుము కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కుమార్ స్వామి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. సంకల్పం కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాదకద్రవ్యాలు వినియోగం కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలంటే దృఢత్వంమైన మనసు ఉండాలని క్షణికమైన ఆనందాలకు దాసోహం కుమార స్వామి మాట్లాడుతూ కావద్దన్నారు. మత్తు పదార్థాలు వినియోగించడం వలన భవిష్యత్తు నాశనం అవ్వడమే కాకుండా మీ కుటుంబాలు కూడా చిన్న బిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నచిన్న సంతోషాలకు ఉద్రేకమైన అలవాట్లు ఉండకూడదని మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తులో దుర్భరమైన జీవితానికి లోనవుతారని సి ఐ అన్నారు. మత్తులో తూగితే జీవితం భవిష్యత్తు తోపాటు సమాజంలో కూడా గుర్తింపు లేని జీవితం గా మారుతుందన్నారు. విద్యార్థి దశలో ఉన్నత శిఖరాలపైనే ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సన్నీ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివయ్య తో పాటు పలువురు అధ్యాపకులు ఉన్నారు.

## పొలం పిలుస్తుంది..టమోటాలో సూక్ష్మ పోషక లోపం



నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

టమోటాలో సూక్ష్మ పోషకాల యాజమాన్యం పాటించడం ద్వారా మంచి కాపు దిగుబడి సాధించవచ్చని అధికారులు సూచించారు. మంగళవారం డొంకాడ గ్రామంలో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ బిసిటికృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ టమోటా పంటలని సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం చాలా టమోటా తోటలలో పూత, పిందెగా మారకుండా ఆగిపోయిందని, గత నెల రోజులుగా ఇలాంటి పరిస్థితి ఉందని రైతులు తెలియజేశారు. ఎందుకు ప్రధాన కారణం వాతావరణంలో మార్పులని, గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రత తగ్గింది. కాబట్టి సూక్ష్మ పోషకాలైన కాల్షియం, బోరాన్, మెగ్నీషియంలను పిచికారి చేసుకోవడం ద్వారా పిందెలో ఎదుగుదల వచ్చి దిగుబడి సాధించవచ్చని శాస్త్రవేత్త సూచించారు. టమోటా పంటలు ఎండు తెగులు రావడం ద్వారా అక్కడక్కడ మొక్కలు చనిపోతున్నాయని, దీనికి ముందు జాగ్రత్తగా ట్రైకోడెర్మా లేదా సూడోమోనాస్ అనే మందులను వాడే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు రజిత,సురేంద్ర, ఖాళీ, అభ్యుదయ రైతులు దివానం, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

## సీఐ రామకృష్ణను సత్కరించిన టిడిపి నాయకులు

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



ఎస్. రాయవరం సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్య తలు చేపట్టిన లోడ్డు రామకృష్ణను నక్కపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆయన కలిసిన వారిలో వేంపా డు ఎంపీటీసీ కుంచే మధు, టిడిపి నాయకులు పల్లా రాంబాబు, స్కూల్ చైర్మన్‌తో పాటు పలువురు ఉన్నారు.

## ప్రతి పంచాయతీకి పక్కా ప్రణాళిక ఉండాలి ఎండిఓ "దెందుకూరి"



నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

ప్రతి పంచాయతీలోని అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళిక అనేది అవసరం ఉందని దానికి అనుగుణంగా ఉన్న వనరులకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచిం చారు. మంగళవారం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు పై పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళిక లపై పలు సూచనలు చేశారు. అనంతరం కార్యదర్శి నర సింహరాజు ఏ పద్ధతిలో ప్రణాళికలను తయారు చేసుకోవాలి అనేది విభాగాల వారీగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు డిజిటల్ అసిస్టెంట్లు వెలుగు ఈవోలు పాల్గొన్నారు.



## జలాలను పొదుపుగా వాడాలి : ఏ.పి ఓ.సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త

నీటిని పొదుపుగా వాడినప్పుడే నీటి సమస్య రాదని ఉపాధిహామీ ఏ. పి.ఓ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్.యం.నాగసుశీల అధ్యక్షతన యంపీడిఓ లోకుల యాదగిరేశ్వర రావు అద్వరంలో జల ఉత్సవంలో భాగంగా విద్యార్థినులకు నీటి అవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్.డబ్ల్యు.ఎస్ ఏ. ఇ సీతారాంనాయక్ మాట్లాడుతూ నీటిలో ఉండే పోషకాలు, నీటి సామర్థ్యాలను పరీక్షలు చేసే పద్ధతిని వివరించారు. నీటిలో ఫ్లోరైడ్ లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహనను కల్పించారు. భవిష్యత్ తరాలకు నీరు పూర్తిగా అందాలంటే అవసరానికి సరిపడా నీటిని వాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్.యం. సుబ్రమణ్యేశ్వరి, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు, ఏ.పి.ఓ సురేష్ కుమార్, వెలుగు ఏ.పి.యం రామాంజనేయులు, ఆర్.డబ్ల్యు.ఎస్ఎ.ఇ సీతారాం నాయక్, యం.ఇ.ఓ లు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్య రెడ్డి, సి.ఆర్పీ శ్రీనివాస్, బాల శివప్రసాద్, వార్డెన్ పద్మావతి ఉపాధ్యాయులు, ఆలీషా రాణి, ఎన్. వి.ఎల్ దేవి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ శిరీష, విద్యార్థినులు పాల్గొన్నారు

## ఎంపీపీని కలిసిన పంచాయతీ కార్యదర్శులు

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 12ప్రభాతవార్త



మండలంలో సోవ్వా, కంద్రుమ్, అరమ, కొల్లా పుట్టు, కొర్ర, కించు మండ,గసభ, తదితర పంచాయతీల్లో నూతనంగా నియమితులైన పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీపీ బాకా ఈశ్వరి నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేసి, సాలువతో సత్కరించారు. ఎంపీపీ మాట్లాడు తూ నూతనంగా నియమితులైన పంచాయతీ కార్యదర్శులు గిరిజన ప్రాంతంలో అంకితభావంతో పనిచేసి గిరిజనులకు సేవ చేసి పంచాయతీలను అభివృద్ధి పరిచేందుకు తోడ్పాటు నివ్వాలని ఆమె సూచించారు. పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యల సుధా, గురుమూర్తి, విజయ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాక సింహచలం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 12ప్రభాతవార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14 నుంచి 21 వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్థానిక గ్రంధాలయ అధికారిణి ఎస్ సునీత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు రోజువారీగా విద్యార్థులకు, చిన్నారులకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ వారోత్సవాలకు విద్యార్థులు, చిన్నారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## కాలి నడకన సింహాచలం గుడికి భక్తులు

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని వెంకటేశ్వర స్వామి వారి భక్తులు మంగళవారం డుంబ్రిగుడ మండల కేంద్రం నుంచి విశాఖపట్నం సింహాచలం దేవస్థానం వరకు కాలినడకన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులు కాలినడకన దేవస్థానంకి చేరుకుని వారి వారి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు కాలినడకన పయనం అయ్యారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో చేరుకుని ఆశయ సాధనకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఈ కాలినడకన ప్రయాణం చేస్తున్నామని వారు అన్నారు. ఈ పూజలు రెండు రోజుల్లో ముగించుకుని మా గ్రామంలో చేరుకుంటామని వారు అన్నారు. ఈ భక్తుల్లో కుమ్మిడిశెట్టి రాజారావు, పల్లెడి రాజు,అప్పన్న, కొండబాబు, రాముపాల్గొన్నారు.

## బిర్సాముండా వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకం : ఎంపిపి జి.వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త



బిర్సా ముండా జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకమని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం దోనెల పాలెం గ్రామంలో బిర్సాముండ ఉత్సవాల సంద ర్భంగా యువకులకు మూడు రోజులు పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతల కు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బిర్సాముండ చిత్రపటానికి పూలమాలలను వేశారు అనంతరం పోటీల్లో విన్నర్ కిండ్ర టీమ్‌కు సీల్డ్ రూ.10వేలు, రన్నర్‌గా చిన్నయ్యపాలెం టీమ్‌కు సీల్డ్ రూ.5వేలను ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు అందించారు. ఈకార్యక్రమంలో జడ్డంగి సర్పంచ్ కె.మురళీకృష్ణ మాట్లాడుతూ గిరిజన యువకులకు బిర్సాముండ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాల న్నారు. బిర్సాముండ చరిత్రను మాజీ సొసైటీ అధ్యక్షులు జి.తాతారావు వివరించారు. ఈ టోర్నమెం టులో 12 టీములు పాల్గొన్నట్లు తాము సూరిబాబు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్ రాజు, గడుకుర్తి సర్పంచ్ సవిరాల భవాని, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, నిర్వాహకులు సర్పంచ్ మిరియాల గనికృష్ణ, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరావు, వాసంశెట్టి గంగాధర్, కనిగిరి వీరబాబు, రెడ్డి రమణ, చోడి శివకృష్ణ, వడాల మహేష్, వడల నాగేశ్వరరావు, చోడి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు, చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుకు అదనపు ఆదాయంతోనే సుస్థిరత : జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్


పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త



రైతుకు అదనపు ఆదాయంతోనే సుస్థిరత ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక పిఎంఆర్ సి సమావేశ మందిరంలో జరిగిన సెల్లర్స్ అండ్ బయ్యర్స్ మీట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు ఎఫ్ పి ఒ లో చేరాలని తద్వారా రైతు శక్తి పెరుగుతుందని, సమిష్టిగా ఉంటె వారు అనుకున్న ధర సాధించగలరని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత ప్రాముఖ్యత కల్పిస్తున్నప్పటికీ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించట్లేదన్నవారి ఉందని దానిని రూపుమాపాలని, మధ్యవర్తుల ప్రమేయాన్ని అరికట్టాలని సూచించారు. జిల్లాలో మూడు వేల ఎఫ్‌పిఒలు ఉన్నాయని, రైతులు ఎఫ్‌పి ఒలుగా ఏర్పడాలని సూచించారు. మంచి ప్రణాళికలతో ఎఫ్‌పిఒలు విజయ వంతంగా సాగాలని, అందుకు స్టేక్ హోల్డర్స్ సహకరించాలని కోరారు. ఎఫ్‌పిఒలు బయ్యర్స్ మార్కెట్ గా కాక సెల్లర్స్ మార్కెట్ గా ఎదగాలని అప్పుడే పంట బాగా న్యాయవంతంగా పండించ గలరని తెలిపారు. ప్రతి రైతు ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. రైతు ఆదాయమే ముఖ్యమని అందుకు అన్ని విధాల సహకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరటి కోళ్ళు, వివిధ వ్యవసాయ మరియు అనుబంధ ఉత్పత్తులు, మార్కెట్ ట్రెండ్స్, మరియు విలువ అందించే ఉత్పత్తుల గురించి వివిధ కొనుగోలుదారులతో చర్చించడంతో పాటు వివిధ కొనుగోలుదారులు, అమ్మకందారులను ఎఫ్ పీ ఒల మధ్య పలు ఒప్పందాలు ఎంఓయుఎస్ జరిగాయి. ఈ కార్యక్రమం రైతుల ఆదాయాన్ని పెంచడా నికి, సమర్థవంతమైన మార్కెట్ లింకేజీలను సృష్టించడానికి గల అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో నేచర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డా. కట్టా శ్యాం, వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా అధికారులు ఎస్ బి ఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, ద్వామా పిడి ఎం. శివ్యా, నవజీవన్ సంస్థ అధ్యక్షులు సహదేవయ్య, వివిధ ప్రాంతాల నుండి పలువురు రైతులు, కొనుగోలుదారులు, ఎఫ్ పి ఒ లు మరియు ఎఫ్ పిలు పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్‌కి అభినందనలు

పాడేరు, నవంబర్ 12, ప్రభాతవార్త



విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) ఛైర్మన్ గా ఎన్నికైన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి ప్రణవ్ గోపాల్ ని విశాఖపట్నంలోని తన నివాసం వద్ద టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, సర్పంచ్, తామర్ల మద్ది సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు ఎస్టీ సెల్ అరకు అసెంబ్లీ అధ్యక్షులు, సర్పంచ్ పలసి భూషణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసిన నూతన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన గిరిజన కో-ఆపరేటివ్ ఆపరేషన్(జి సి సి) చైర్మన్ నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర విద్య శాఖ నారా లోకేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే ఇచ్చి దుస్సలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని జీసీసీ ని ప్రగతి పథంలో నడిపిస్తానని గిరిజనులకు మరింత అండగా ఉంటానని గిరిజనులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని జీసీసీ ఉత్పతులు అన్ని వర్గాలకు చేరువ చేయడానికి నా వంతు కృషి చేస్తానని రాష్ట్రంలో 26జిల్లాలకు జీసీసీ ముడి సరుకులు చేయడానికి జీసీసీ అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు

## గుత్తులపుట్టు సచివాలయంలో ఫుల్ టైం సెక్రటరీని నియమించాలి

### తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్



పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త:

పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీ గ్రామ సచివాలయంలో ఫుల్ టైం పంచాయతీ కార్యదర్శిని నియమించాలని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. గుత్తులపుట్టు సెగ్మెంట్ పరిధిలో గుత్తులపుట్టు, గబ్బంగి, జి.ముంచింగిపుట్టు పంచాయతీలున్నాయి అయితే గుత్తులపుట్టు మేజర్ పంచాయతీ అలాగే పంచాయతీ హెడ్ క్వార్టర్ అయినప్పటికీ ఇక్కడ గబ్బంగి సెక్రెటరీని ఇంచార్జ్ గా నిమామించారు.దింతో ఇక్కడ ప్రజానీకం జనన,మరణ విద్యుత్ మీటర్లు,ఇంటిపన్ను రశీదులు,సూరిటీ సర్టిఫికెట్లు,అంతే కాకుండా సచివాలయ సిబ్బంది నెలవారీ జీతాలు పొందుటకు కూడా పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.కావున సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఫుల్ టైం కార్యదర్శిని నియమించాలని ఆయన కోరారు.

## ఖంద్రుమ్‌లో పొలం పిలుస్తుంది..

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 12ప్రభాతవార్త



మండలంలోని ఖంద్రుమ్ పంచాయతీ గ్రామాల్లో స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షుడు కే హరి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బంది పంట పొలాల్లో నూతన పద్ధతి ద్వారా అధిక దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయం సాగు చేసే విధానంపై గిరి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సలహా సూచనలు తీసుకుని రైతులు పంటలను పండించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని నీలవేణి, సిబ్బంది పురుషోత్తం, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ

రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త



మండల మహిళా సమైఖ్య కార్యాలయం లో ఎంపీడీవో అధ్యక్షతన వెలుగు ఐసిడిఎస్, విద్యాసంస్థల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ జరిగింది. ఈసందర్భంగా ఏ.పి.యం రామాంజనే యులు మాట్లాడుతూ మండలంలో 400 మంది నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తయారు చేయడానికి ఎంపిక చేసిన 40 మంది విద్యా వలంటీర్లు గ్రామాల్లో ప్రతీరోజు విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, కార్యదర్శి దేవి,ఎంపీడీవో లోకుల యాదగిరేశ్వరరావు, ఎంఈఓ కె.వి.వి.సత్యనారాయణ దొర, ఏపియం రామాంజనేయులు, ఐసిడిఎస్ సి.డి.పి.ఓ దేవమణి, సూపర్ వైజర్ అరుణలత, సీసీలు సుధాకర్, లక్ష్మీ నారాయణ, సత్యనారాయణ, రామకృష్ణ, లింగమ్మ, కళ్యాణ చక్రవర్తి, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వివోఏలు విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో మెరిసిన అల్లూరి జిల్లా క్రీడాకారులు



పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని మర్రిపాలెం రైల్వే స్టేడియంలో 9,10న జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పాడేరు మండలం గొండెలి పంచాయితీ వంచడిగొంది గ్రామానికి చెందిన కిల్లో సిద్దు బంగారు పతకం, హుకుంపేట మండలం, బర్మన్ గూడ గ్రామానికి చెందిన బొడ్డే నవీన్ కుమార్ వెండి పతకం,సత్తా చాటి ఫైటింగ్ విభాగంలో బంగారు, వెండి పతకాలతో మెరిశారు. అలాగే కోచ్ నందక దొర, రామారావు, ఆధ్వర్యంలో జిల్లా కరాటే మాస్టర్లు, శ్రీనివాస రావు వారికీ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, అడపా బొంజు నాయుడు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి, చందర్ రావు మహిళా అధ్యక్షులు శ్రీమతి సావిత్రి రాష్ట్ర యువజన విభాగం, జి.డేవిడ్ రాజు అలాగే కార్యవర్గ సభ్యులు అభినందించారు. మరెనో బంగారు పథకాలు సాధించాలని,ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

### కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో

## బడ్జెట్‌లో కనీస ప్రస్తావన లేదు: సీపీఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్శ

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త



తెలుగుదేశం కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను ఎప్పటినుండి అమలు చేస్తారో బడ్జెట్‌లో కనీస ప్రస్తావన చేయకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందనీ ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనిందతో నిండిపోయిందనీ, రాష్ట్ర ప్రజలకు నిర్దిష్టంగా కలిగే ప్రయో జనాల గురించి ప్రస్తావనే లేదనీ,బడ్జెట్ పూర్తి రాజ కీయ పత్రంగా ఉందనీ, అనేక పేరాల్లో ముఖ్యమంత్రిని కీర్తించడం, అలాగే గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని వర్ణించడానికే సరిపోయిందనీ సిపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్శ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివాసులు, దళితులకు, మహిళలు, మైనార్టీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయించడం అన్యాయం. సబ్‌ప్లాన్‌గా దళితులకు కేవలం 6.28 శాతం, గిరిజనులకు 2.56 శాతం మాత్రమే కేటాయించారు. మహిళా శిశు సంక్షే మకేటాయింపులు ఇంకా దిగనాసిగా రూ. 4,285 కోట్లు మాత్రమే! ఇదీ సమాజంలో సగంగా ఉన్న స్త్రీలకు ప్రాధాన్య! మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారా లప్రస్తావన లేదు. ఇక వివిధ పథకాలు వల్లె వెసిన మంత్రి వాటిని బాల బాలికలకు బాలింతలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లకు పెండిగ్‌లోవు న్నవేతన పెంపు హామీల గురించి మాత్రం ప్రస్తావించలేదు. సంక్షేమ పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం గురించి ఘనంగా చెప్పిన ఆర్థిక మంత్రి మహిళకు ఉచిత బస్ ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని చెప్పారేతప్ప సుపర్ 6లో భాగమై నఅన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటివి ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకపోవడం ఆయా తరగతులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. పంటల బీమా స్వచ్ఛంద నమోదు అ న్నఆకర్షణీయ మాటల వెనుక ఇప్పటివరకున్న ఉచిత బీమా ఇకపై రైతు ప్రీమియం చెల్లిస్తేనే అమలవుతుందన్న విషయాన్ని దాచిపెట్టడం అన్నదాతను మభ్యపుచ్చడమే! అలాగే మత్స్యకారుల గురించి చాలా చెప్పినా ఇప్పటివరకూ చెల్లించని వేట నిషే ధభృతి గురించి ప్రస్తావిం చకపోవడం వారిని గందరగోళానికి గురి చేస్తోంది. మెగా డిఎస్‌సి ద్వారా 16,347 పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను ప్రస్తావించారుకానీ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి గురించి, జివో నెం.3 పునరుద్దరణ గురించి పేర్కొనకపోవడం అన్యాయం. పట్టణాభివృద్ధికి 11,490 కోట్లు ప్రస్తావించారు. అయితే, ఇటీవల కాలంలో తరచు సంభవిస్తున్న తాగునీరు కలుషితం కావడం, అకస్మిక భారీ వర్షాలు కారణంగా నీటమునగడం వంటి సంఘటనలను ప్రస్తావించడం కానీ, పరిష్కార మార్గాలకు చర్యలను గానీ ప్రస్తావించలేదు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం ప్రభు త్వప్రాధాన్యత అని చెప్పారు. కానీ, నిర్వాసితుల గురించి మాటమాత్రమైనా ప్రస్తావించలేదు. ఎప్పటిలోగా ప్రాజెక్టును పూర్తి చేస్తారన్నదీ స్పష్టంగా చెప్పలేదు. పరిశ్రమలకు, పెట్టుబడులకు గమ్యంగా రాష్ట్రాన్ని మారుస్తామన్నారు కానీ సంపద సృష్టించే కార్మికుల సంక్షేమం ఊసు లేదు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పిన కూటమి బడ్జెట్‌లో చార్జీల తగ్గింపు గురించి ప్రస్తావనే చేయకపోవడం విడ్డూరం. అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్రం నుండి పొందామని చెప్పి ప్రపంచబ్యాంకు దగ్గర అప్పు అన్న విషయాన్ని దాచి పెట్టింది. మొత్తంమీద బడ్జెట్ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించింద సిపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్శ అన్నారు.




## ఏజెన్సీలో మెరుగైన వైద్య సేవలు అందించాలి : ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం

రంపచోడవరం, నవంబర్ 12, ప్రభాతవార్త



ఏజెన్సీలోని మాతృ మరణాలు, శిశు మర ణాలు సంభవించకుండా ఎక్కడికి అక్కడ ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ సమావేశపుహాల్లో అడిషనల్ డి.ఎం అండ్ హెచ్ఓ, గర్భకోస వ్యాధులకు సంబంధించిన రాజమండ్రి, కాకినాడ ప్రభుత్వాసుపత్రులకు సం బంధించిన వైద్యాధికారులతో, ఏఎన్ఎంలతో, సూపర్వైజర్లతో, అంగన్వాడి సూపర్వైజర్లతో, ఆశ సవ ర్కర్లతో ప్రాజెక్ట్ అధికారి మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించకుండా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో మాతృ మరణాలు, శిశు మరణాల సంభవించకుండా కన్వర్జెన్సీ సమా వేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఎక్కడైనా మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించిన ఎడల సంబంధిత వైద్యాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని ఆయన అన్నారు . ఏజెన్సీల్లోని ఎప్పటికప్పుడు ఫీవర్ కేసులు సంభవించకుండా డోర్ టు డోర్ సర్వే చేయాలని ఆయన అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించాలని అదేవిధంగా శిశు మరణాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యాధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడియం హెచ్ఓ జి.శిరీష, వైద్యాధికారులు వినోద్, షాహిన్, సంతోష్, గర్భాశయ వైద్య నిపుణులు లక్ష్మి, ఒమీనా, ఝాన్సీ, సుప్రియ, హిమజ, ఎంపీహెచ్ఓ పీటర్, హెల్త్ మానిటరింగ్ సెల్ అధికారి ఝాన్సీ అన్ని మండలాలకు సంబంధించిన ఎయన్‌యంలు, సూపర్వైజర్లు, ఐసిడిఎస్ ప్రజలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, హెల్త్ ఎడ్యుకేటర్స్,ఎంపీహెచ్వోస్ తదితరులు పాల్గొన్నారు.

## దీపం పథకం మంజూరు చేయాలి

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 12ప్రభాతవార్త



మండలంలోని కొరాయి పంచా యతీ పెదపాడు, గొంది గూడా, బలియాగుడ తదితర గ్రామంలో 2017 టీడీపీ ప్రభుత్వంలో దీపం పథకం గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంలో టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతోనే లబ్ధిదారుల కు గ్యాస్ సందడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలరాజు మంగళ వారం తెలిపారు. గ్యాస్ కార్యాలయంలో అడిగిన తమకు సంబంధం లేదని అంటున్నారని ఆయన అన్నారు. తక్షణమే గిరిజనులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### స్విమ్మింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన

## మినుములూరు వైద్యాధికారిణీ డా.సాయిశ్రీ

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త



అఖిల భారత సివిల్ సర్వీసెస్ 2024 25 ఈతల పోటీలను ఈ నెల 9న విజయవాడ ఈడుపుగల్లు డీఎస్ఏ స్విమింగ్ ఫూల్‌లో నిర్వహించగా రాష్ట్ర స్థాయి ఈత పోటీల లో అల్లూరి సీతారామ రాజు జిల్లా మినుములూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా విధులు నిర్వహి స్తున్న డా.వి.సాయిశ్రీ పాల్గొని 50 మీటర్లు, 100 మీటర్లు ఫ్రీ స్టైల్, 50 మీటర్లు బ్రెస్ట్ స్ట్రోక్‌లో విజయం సాధించి తదుపరి ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి ఈత పోటీలకు అర్హత పొందారు. వైద్యాధికారిణి డా.వి.సాయిశ్రీ పాత్రికేయుల తో మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహం తో (సం. 2003) 4సం.ల వయస్సు నుండి విజయవాడ సర్వీజి స్విమింగ్ ఫూల్‌లో కోచ్ ఆధ్వర్యంలో ఈత ప్రాక్టీస్ మొదలుపెట్టడం జరిగిందని చిన్ననాటి నుండి ఇప్పటివరకు జాతీయ స్థాయిలో 5 బంగారు పతకాలు ,రాష్ట్ర స్థాయిలో 72 బంగారు పతకాలు, 24 వెండి పతకాలు, 11 కంస్య పతకాలు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మరియు అనేక మంది జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, మేధావుల నుండి జ్ఞాపికలు అందుకోవడం సంతోషాన్నిచ్చిందని డా.. వి.సాయి శ్రీ అన్నారు. వెన్నంటి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కోచ్‌కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ప్రభుత్వం సహకరిస్తే జాతీయ, అంత ర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విజయం సాధించి మరెన్నో పతకాలను కైవసం చేసుకొని వైద్యశాఖ కీర్తిని పెంచుతానని డా.సాయిశ్రీ అన్నారు. జాతీయ స్థాయి ఈత పోటీలకు అర్హత పొందిన డా. వి సాయి శ్రీకి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాషా, పి.హెచ్.సి వైద్యాధికారి డా. గోపాలకృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, వైద్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## మండల పరిషత్‌లో జిపిడిపిపై శిక్షణ

కొయ్యూరు నవంబర్ 12 ప్రభాతవార్త



మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో ఎస్‌కె వి.ప్రసాద్ నేతృత్వంలో పంచాయతీ కార్య దర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సీవోలు, విఏలకు జిపి డిపి(గ్రామపంచా యతీ డెవల ప్మెంట్ ప్రాజెక్ట్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు నిర్వహించిన ఈ శిక్షణలో పంచాయతీలలో ఏఏ పనులకు ఎంతెంత పర్సంటేజీలో నిధులు ఉపయోగించాలో, టైడ్ ఆన్ టైడ్ ఎలా ఖర్చు చేయాలో అలాగే గ్రామపం చాయతీల్లో ఏఏ పనులకు అత్యవసరంగా నిధులు ఖర్చు చేయాలో అనే అంశాలపై శిక్షణను ఇవ్వడం జరిగింది. ఎంఈఓ రాంబాబు, పిఆర్ఏఈ జ్యోతి బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ, ఎస్ఎంఐ జేఈ రామకృష్ణ, ఏటిడబ్ల్యూ ఓ.క్రాంతి కుమార్, హోయ్ సిడిఎస్‌సిడి పిఓ విజయ కుమారి, వెలుగు ఏపిఎం సాధన, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి...!



కొయ్యూరు నవంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రానికి దగ్గరలోని అడ్డతీగల మండ లం, దాకోడు గ్రామానికి చెందిన పొడుగు సత్య నారాయణ(32) మంగళవారం విద్యుత్ షాక్ గురై, మండలంలోని రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణంగా ప్రైవేటుగా ఎలక్ట్రికల్ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే సత్యనారాయణ, మంగళవారం యధా ప్రకారం విద్యుత్తు సంబంధిత పనిచేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై క్రింద పడిపోవడంతో, కుటుంబీకులు హుటాహుటిన మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా, వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించే ప్రయత్నంలోనే బాధితుడు పొడుగు సత్యనారాయణ మృతి చెందాడు. కాగా మృతుడు సత్యనారాయణ కు భార్య కమల, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్టు తెలుస్తోంది. కాగా పొడుగు సత్య నారాయణ మృతితో ఆ కుటుంబీకుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కసిమిలో పొలం పిలుస్తుంది..

గొలుగొండ నవంబర్ 11, ప్రభాతవార్త



రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి సాగులో మెలకువలు తెలుసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి అన్నారు. కసిమి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులతో కలిసి వరి పంట పొలాలను సందర్శించారు. ప్రస్తుతం పంటలను ఆశించే చీడపీడలపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వెన్ను వచ్చే సమయం కావడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వారిని ఆశించే తెగుళ్లను నివారించేందుకు వ్యవసాయ శాఖ ద్వారా సలహాలు సూచనలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యవసాయ శాఖ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం

నర్సీపట్నం, నవంబర్ 12,(ప్రభాతవార్త):



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం టౌన్ ఎస్సై జి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పాడేరు తదితర గిరిజన ప్రాంతాలలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయిని ఇక్కడ నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి సుదూర ప్రాంతాలకు తరలించేందుకు పోలీసులు, అధికారులకు అనుమానం రాకుండా విద్యార్థులను పావులుగా వాడుకునే అవకాశం ఉందన్నారు. కావున అపరిచిత వ్యక్తుల నుండి ఎటువంటి వస్తువులను తీసుకోరాదన్నారు. అటువంటి గంజాయిని స్వీకరించినా, తరలించడంలో సహకరించినా చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు తాత్కాలికంగా ఆనందాన్ని ఇచ్చినా వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల నిషేధం కోసం సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**GREATER VISAKHAPATNAM SMART CITY CORPORATION LIMITED**

Ref. Nos: GVSCCL/PROJECTS/384(Additional Items of Office Building)/2024-25/Dt:12-11-2024

| | | |
|---|---|---|
| 01. | No.of Works | : 01 (One) |
| 02. | Value of works (ECV) | : Rs.24.43 Lakhs |
| 03. | Downloading Starting Date | : 12-11-2024 |
| 04. | Downloading End Date | : 27-11-2024 @ 3.00 PM |
| 05. | Last date for Submission of bid | : 27-11-2024 @ 4.00 PM |

Further details at http://www.apeprocurement.gov.in , visakhapatnamsmartcity@gvsccl.in

Mobile No. 7729995934 Sd/- For MD & CEO, GVSCCL



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.523/2022**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (SARB), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ కాంపౌండ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ... దరఖాస్తుదారు

మరియు

కె.జి.వి. గౌరి రెడ్డి

టు,

డి3: శ్రీ కింతలి మురలీధర్, తండ్రి : సుబ్బారావు, డి.నెం.57-24-54, తుమ్మాడపాలెం, చర్చ్ ఎదురుగా, కంచరపాలెం, విశాఖపట్నం. ... ప్రతివాది

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.523/2022, తేది.27.12.2024న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.25,58,761.06 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయడమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.

2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.

3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.

4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.

5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.27.12.2024న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 11వ రోజు నవంబరు, 2024న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
అసిస్టెంట్ రిజిస్ట్రార్


## విద్యార్థులు బాలభటు ఉద్యమంపై అవగాహన కలిగి ఉండాలి

### బాలభటు అల్లూరి జిల్లా కార్యదర్శి లవకుశ

గూడెంకొత్తవీధి, నవంబర్ 12 ప్రభాతవార్త



బాల బాలికలలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొం దించే వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి బాల భటుల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని స్కౌట్స్ అండ్ గైడ్స్ అల్లూరి జిల్లా కార్యదర్శి బాకా లవకుశ పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం జీకేవీధి మండలం రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలను తమ బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డాక్టర్ బాక లవకుశ విద్యార్థులతో మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమాన్ని సర్ రాబర్ట్ బెడన్ పవల్ 1907 సంవత్సరం దక్షిణాఫ్రికాలో జరిగిన బోయర్ యుద్ధాలలో గాయపడిన వారికి సేవచేయడానికి ప్రారంభించారని అయితే పిల్లలలోని సహనం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదలను చూచిన పవల్ ఈ ఉద్యమాన్ని యుద్ధాల తర్వాత కూడా కొనసాగించరాని, ఉద్యమంలో చేరిన పిల్లలకు సేవా పద్ధతులను అనుసరించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి ఈతకొట్టడం, వంతెనలు, రోడ్ల నిర్మాణం, ప్రథమ చికిత్స పద్ధతులను వీరికి సైనికుల వలె ప్రత్యేక దుస్తులు మెడలో ఒక స్కార్ఫ్ ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ఈ ఉద్యమంలో చేరినవారు దళాలుగా ఏర్పడి ప్రతి దళానికి ఒక పతాకం, వాయిద్యాలు ఉంటాయని సదా సమాజసేవలో ఉంటాం అనే నినాదం ఈ పతాకంపై రాసి ఉంటుందని ప్రతి జట్టు ఒక నాయకుడి ఆధీనంలో ఉంటుందని అవగాహన కల్పిం చారు. ఈ ఉద్యమంలో విద్యార్థులందరూ స్వచ్ఛందంగా చేరి సత్యం పలకడం, కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవడం, రోగగ్రస్తులకు సేవచేయడం, పోలీసు వ్యవస్థకు అత్యవసర సమయాల్లో సాయపడటం ద్వారా బాలభటులు సమాజసేవ చేయవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పాపియమ్మ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణలో అలవర్చుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో అవసరమని అభినందించారు. కిముడు బిలాస్కర్, సోమేష్ కుమార్, పిడి రామలక్ష్మి, పిఈటి గంగ భవాని, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద కార్యక్రమం

పాడేరు, నవంబర్ 12, ప్రభాతవార్త



పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో పప్పల బుచ్చినాయుడు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి బుచ్చి నాయుడు కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు ఈ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు, శివ స్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, సభ్యులు బోనంగి వెంకటరమణ రమాదేవి దంపతులు చల్ల రామకృష్ణ పెన్ రెడ్డి దేవుడు కొణతాల సతీష్ మెకానిక్ రమణ నానాజీ కిల్లు రాధాకృష్ణన్ నాయుడు టీ ఈశ్వరరావు లకే రత్నబాయి చిన్ని టీ కుమార్ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు వర్తన అమరావతి ద్రాక్ష వరపు శిరీష నాగేష్ డ్రైవర్ ఈశ్వరరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆ..పంచాయతీ ట్రాక్టర్‌ను పారిశుధ్య పనులకు ఉపయోగించండి : పిక్కి స్వామి డిమాండ్

నక్కపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉపయోగించే పంచాయతీ ట్రాక్టర్ ఉపయోగంలో లేకుండా మూలన పడి ఉందని తక్షణమే దాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు పిక్కి స్వామి కోరారు. రాజయ్యపేట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు అనుకూలంగా గ్రామాన్ని ఆరు నెలల క్రితం శుభ్రపరచడానికి వచ్చిన ట్రాక్టర్ వినియోగించకుండా పక్కన పడేసి పారిశుద్ధ కార్మికులను ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఏర్పాటు చేశారని తక్షణమే మండల స్థాయి అధికారులు దృష్టి పెట్టి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని హోంమంత్రి అనిత జిల్లా కలెక్టర్, తోపాటు నక్కపల్లి మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకువెళ్లి పారిశుద్ధ కార్మికులు సమస్యను వివరిస్తానని స్వామి చెప్పారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు

నర్సీపట్నం, నవంబర్ 12,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ ఉత్తరవాహిని తీరంలో గల శ్రీసత్యనారాయణస్వామివారి దేవాలయంలో మంగళవారం కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనాచాయణస్వామి వత్రాలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు, 10 గంటలకు ఈ వ్రతాలు జరిగాయి. వ్రతాల అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి, కార్తీక బహుళ ఏకాదశి రోజు కూడా స్వామి వారి వ్రతాలు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు.

## అరకులోయలో ముగిసిన ఐసిఎంఆర్ నేషనల్ టాస్క్ ఫోర్స్ ప్రాజెక్ట్ సమావేశం

అరకులోయ, నవంబర్ 12, ప్రభాతవార్త



అరకులోయ పర్యాటక శాఖకు చెందిన హరిత వేలీ రిసార్ట్స్ లో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్న( ఐ సి ఏం ఆర్ ) నేషనల్ టాస్క్ ఫోర్స్ ప్రాజెక్ట్ మంగళవారంతో ముగిసింది. గత మూడు రోజుల గా జరుగుతున్న ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్స్ మరియు నిపుణుల సమావేశంలో ఖిసికిల్ సెల్ వ్యాధిసంబంధిత కళంకం, ఆర్థిక నష్టం మరియు జీవన నాణ్యత పై నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సి టి యు ఏ పి వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ టి వి కట్టి మణి ఎస్ సి డి పై పని యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రభుత్వ ప్రయత్నాలను వివరించారు. భారతీయ జనాభాలో మెరుగైన ఎస్ సి డి స్క్రీనింగ్ మరియు సంరక్షణ కోసం 2021లో సికిల్ సెల్ మిషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ఎన్ ఐ ఐ ఆర్ ఎన్ సి డి డైరెక్టర్ మీట్ యొక్క పోషకుడు డాక్టర్ బొంత బి బాబు చికెన్ సెల్ రోగులలో కలంకాసాన్ని తగ్గించే వ్యవహారాలపై కీలకమైన ప్రసంగం చేశారు . ప్రోగ్రాం కన్వీనర్ పరికిపండ్ల శ్రీదేవి మాట్లాడుతూ అనంతగిరి కొండల వద్ద ప్రదేశ్. సికిల్ సెల్ వ్యాధి అనేది జన్యుపరమైన రక్త వ్యాదని, ఇది బాధిత రోగి యొక్క మొత్తం జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ప్రాజెక్ట్ పరిశోధకులు తమ పరిశోధన చర్చల సందర్భంగా పారుల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డాక్టర్ ఎస్.బి. సూర్తి, ప్రాంతీయ వైద్య పరిశోధన కేంద్రం డాక్టర్ మధుస్మిత బాల్, ఒడిశా, డాక్టర్ దీపా భట్, కర్నాటకలోని జె ఎస్ ఎస్ మెడికల్ కాలేజ్ మరియు అస్సాంలోని బోడోలాండ్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ జతిన్ శర్మ సామర్థం పెంపుదల మరియు బలోపేతం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో న్యూ ఢిల్లీకి చెందిన శాస్త్రవేత్త డి, డాక్టర్ యోగితా శర్మ, ప్రాజెక్ట్ కో పిఐ డాక్టర్ అనిరుధ్ కుమార్ మరియు ప్రాజెక్ట్ యొక్క వివిధ ప్రాంతాల నుండి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కు ప్రాజెక్ట్ సిబ్బంది డాక్టర్ రవిబాబు , అనిల్ మరియు చిన్నతల్లి సహకరించారు.

## పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మనగుడి కార్తీక మాస మహోత్సవాలు

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ప్రాచీన శైవ క్షేత్రం స్వయంభు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద జరుగుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను గుర్తించి తిరుమల తిరుపతి దేవస్థానం వారు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చారు.ఇందులో భాగంగా కలియుగ ప్రత్యక్ష దైవము శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు. భూత నాధుడు శ్రీ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులు సకల జనులకి కలగాలని ఖిమన గుడి కార్తీక మహోత్సవములుఖిఖి నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఖిమన గుడి కార్తీక మహోత్సవములుఖిఖి భాగంలో ఈ నెల 11 వ తేదీన కార్తీక సోమవారం వ్రతప్రాశర్యం 12న స్నాన,దీప,దాన,ఉపవాస మహిమలు,13 న కార్తీక ద్వాదసి అంబరి షో ప్రాఖ్యానం,14 న సుశీల మందర వృత్తాంతం,పురాణ శ్రావణ్. విశిష్టత,15న కార్తీక పౌర్ణమి వైశిష్టం,కార్తీక దీపోత్సవం నిర్వహణ,16 న ధర్మా చరణఅజామీలుని వృత్తాంతం 17న చాతుర్మాస వ్రత ప్రభావ నిరూపణ కార్యక్రమాలు తిరుమల తిరుపతిందేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించనున్నామణి కావునా భక్తులు పాల్గొని కార్తీకమాస పుణ్యఫలం పొందాలని శ్రీ ఉమానీలకుంటేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు కోరారు.

## సీనియర్ పాత్రికేయులు రాము అకాల మరణం ఏపీయూడబ్ల్యూజే సంతాపం..

### రాము మృతికి పలువురు ప్రముఖులు ఘన నివాళులు..

నక్కపల్లి,నవంబర్ 12 ప్రభాతవార్త



సీనియర్ పాత్రికేయులు అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం ఆంధ్రజ్యోతి పాత్రికేయులు వడ్డాది గ్రామానికి చెందిన సిరిగిరి శెట్టి రాము (58 )అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. బుచ్చయ్యపేట మండలంలో ఒక మంచి పాత్రికేయుడుగా పేరు ప్రఖ్యాతలు సాధించిన రాము మృతి ఆ మండలంలో తీరని లోటుగా అధికారులు, ప్రజాప్రతినిధులు వారి ప్రగాఢ సంతాపంలో పేర్కొన్నారు. రాము మృతి విషయం తెలిసిన వెంటనే పెద్ద ఎత్తున అభిమానులు, కుటుంబ సభ్యులు, మండల ప్రజలు, అధికారులు తరలివచ్చి మృతదేహం వద్ద నివాళులర్పించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన రాము లాంటి వ్యక్తి మరణం చాలా బాధాకరమని, ఆయన లోటు తీర్చలేనిదని, ఒక మంచి మిత్రుని కోల్పోయానని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ తాతయ్య బాబు కుటుంబాన్ని పరామర్శిస్తూ సంతాపంలో పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులతో పాటు జాతీయ ఉపాధ్యక్షులు ఐ వి సుబ్బారావు, చందు జనార్ధన్ ,స్వామి సుందర్, లతోపాటు పలువురు రాష్ట్ర కమిటీ నాయకులు మద్దాల రాంబాబు, సిహెచ్ఎల్బి స్వామి, పెంటకోట జోగినాయుడు ,కిషోర్ లు ఫోన్ ద్వారా ప్రగాఢ సంతాపాన్ని కుటుంబానికి తెలియజేశారు విషయం తెలిసిన వెంటనే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు రాము మృతదేనికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఏపీయూడబ్ల్యూజే అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి రాముని రాములేని లోటు యూనియన్ కు తీరని చందద్రావు అన్నారు. రాము మృతి పట్ల మాడుగుల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## హక్కులు, చట్టాలను మనమే కాపాడుకోవాలి : ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు

కొయ్యూరు నవంబర్ 12 ప్రభాతవార్త



భారత రాజ్యాంగంలో పొందుపర్చిన మన ఆదివాసి హక్కులు, చట్టాలను మనమే కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు పిలుపునిచ్చారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (కొయ్యూరు)లో ప్రిన్సిపాల్ డా. సతీష్ కుమార్ అధ్యక్షతన జరుగుతున్న భగవాన్ బిర్సాముండా జయంతి ఉత్సవాలు సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాజబాబు మాట్లాడుతూ ఆదివాసి పూర్వీకులు ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు హక్కులు,చట్టాలు పొందుపరిచారన్నారు. భారత రాజ్యాంగంలో రాజ్యాంగ రచనా కమిటీ సభ్యుడుగా ఉన్న మొట్టమొదటి ఆదివాసి ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ విద్యార్థి, ఐసిఎస్ అధికారి,భారత దేశ హాకీ టీం కెప్టెన్ అయినా జైపాల్ సింగ్ ముండా రాజ్యాంగంలో 5,6వ షెడ్యూలను పొందుపరిచి ఆదివాసులకు హక్కులు చట్టాలు ఇవ్వటం జరిగిందని, హై స్కూల్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఇప్పుడే తెలుగు భాషతో పాటు ఇంగ్లీష్,హిందీ భాషలపై పట్టు సాధించాలని, విద్యార్థులు ఇంగ్లీష్,హిందీ పై పూర్తి పట్టు సాధించాలని,భవిష్యత్తు మీదేనని,చక్కగా చదువుకొని రాష్ట్రంలో,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలలో పోటీ పడాలని, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీమతి ఆర్. ఉషా కుమారి, భర్త : రంగభట్ల వెంకట సాయి రఘు తుంబనాథం, డి.నెం.1వ బొగ్గుల వీధి, సిటీ హాస్పిటల్ దగ్గర, బరంపూర్, గంజాం, ఒడిశా - 760001. శ్రీ ఆర్‌వి గురునాథ్, తండ్రి : రంగభట్ల వెంకట సాయి రఘు తుంబనాథం, డి.నెం. 1వ బొగ్గుల వీధి, సిటీ హాస్పిటల్ దగ్గర, బరంపూర్, గంజాం, ఒడిశా - 760001. డిమాండ్ నోటీసు తేది: 05-01-2022

బకాయి మొత్తం : తేది.05-01-2022 నాటికి రూ.37,71,757/- + తేది.06-01-2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.(మునుపటి జమలు మినహాయించిన తరువాత).

**షెడ్యూలు ఆస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం.56/2 లోని 3555 చ॥గ॥లు లేదా 2972.44 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 2600 చ॥గ॥లు లేదా 2173.6 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 1060 చ॥గ॥లు లేదా 886.29 చ॥మీ॥ల మొత్తంలో 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "బాబీ ఎన్‌కెఎమ్ అపార్ట్‌మెంట్స్" మొదటి అంతస్తు నందు 1410 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (25% కామన్ ఏరియాలతో కలిపి)తో మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.ఎఫ్-2 యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1909/2015, తేది.26.03.2015 ప్రకారం ఆర్.వి.ఎస్.ఆర్. తుంబనాథం గారి పేరున కలదు. స్థలం హద్దులు : తూర్పు : పుప్పాల తులసీరామ్ మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : నెదురి శ్యామలరావు, గోపాలరావు, అనసూయమ్మ గార్లకు చెందిన స్థలం, ఉత్తరం : 80 అ॥ల వెడల్పు రోడ్డు. మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్-2 హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ డక్ట్ మరియు ఫ్లాట్ నెం.ఎఫ్-3, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

రిజర్వు ధర : రూ.36,75,000/- ధరావత్తు : రూ.3,67,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 04-12-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:13-11-2024 నుండి 03-12-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐడి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https:// www.ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.ebkray@psballaince.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 12-11-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వినతి

నక్కపల్లి,నవంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని ధోనివాని లక్ష్మీపురం ఎస్సీ కాలనీలో ఉన్న నేలబావని శుభ్రం చేసి ప్రజల కోసం ఉపయోగించకుండా ఆ భావిని మూసి వేయడానికి ప్రయత్నిస్తున్నారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తేజ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దూలపల్లి నాగేశ్వరరావు అమరావతిలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ భావిని మూసివేసేందుకు సుప్రీంకోర్టు నిబంధనలను దాటి పంచాయతీ తీర్మానం చేసి జిల్లా అధికారులు దగ్గర నుంచి గ్రామస్థాయి అధికారుల వరకు ప్రయత్నం చేస్తున్నారని, తక్షణమే దానిపై విచారణ జరిపించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, SHAIK MOHAMMAD KHASIM S/O MOHAMMAD GOUSE previously called SHAIK MOHAMMAD KASSIM, R/O 44-15-67/1, GAVARA THATICHETLA PALEM, VIZAG, now changed my name from SHAIK MOHAMMAD KASSIM to SHAIK MOHAMMAD KHASIM Henceforth I will be called as SHAIK MOHAMMAD KHASIM for all purposes. (Ro.30553)

★ I, VARADA KANAKARAJU S/O VARADA APPALARAJU, previously called VARADHA KANAKARAJU, R/O SUNKARAMETTA, ARAKU VALLEY, ALLURISITARAMARAJU now changed my name from VARADHA KANAKARAJU to VARADA KANAKARAJU (New Name) Henceforth I will be called as VARADA KANAKARAJU for all purposes. (Ro.No.30602)

★ I, KARUKU HEMANTH KUMAR S/O KARUKU SATYA RAO, previously called KARUKU HEMANTH SATISH KUMAR R/O LIG-10, FNO.18, APHB COLONY, KOMMADI, MADHURAWADA, VIZAG now changed my name from KARUKU HEMANTH SATISH KUMAR to KARUKU HEMANTH KUMAR Henceforth I will be called as KARUKU HEMANTH KUMAR for all purposes. (Ro.No.30643)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.526/2024**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (SARB), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ కాంపౌండ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ... దరఖాస్తుదారు

మరియు

మోపాడ రాములు & 2 ఇతరులు

టు,

డి3: శ్రీమతి జి. దుర్గ (హామీదారు), ఫ్లాట్ నెం.202, డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం. ... ప్రతివాది

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.526/2024, తేది.29.01.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.25,37,858.10 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయడమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.

2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.

3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.

4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.

5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.29.01.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 11వ రోజు నవంబరు, 2024న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
అసిస్టెంట్ రిజిస్ట్రార్



**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.1339/2023**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఇ బ్రాంచ్, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ... దరఖాస్తుదారు

టు,

డి1: మెస్సర్స్ స్మైల్స్ ఆన్ మైల్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నది (1) మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ కిలపర్తి శివ శంకర్, తండ్రి : తవిటి నాయుడు, (2) డైరెక్టర్, శ్రీమతి ధర్మవరపు ఆదిలక్ష్మి, భర్త : శివ శంకర్, (3) డైరెక్టర్, శ్రీ కిలపర్తి రామకృష్ణ, తండ్రి : తవిటి నాయుడు, 1వ అంతస్తు, 10-299, పాత డెయిరీ ఫారం, విశాలాక్షి నగర్, విశాఖపట్నం. వేరొక చిరునామా: డి.నెం.2-32-13, సెక్టార్-7, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530016.

డి2: శ్రీ కిలపర్తి శివ శంకర్, తండ్రి : తవిటి నాయుడు, మెస్సర్స్ స్మైల్స్ ఆన్ మైల్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, పోరం, కిలపర్తి వీధి, మెంటాడ, పోరం, విజయనగరం - 535580.

డి3: శ్రీమతి ధర్మవరపు ఆదిలక్ష్మి, భర్త : శివ శంకర్, మెస్సర్స్ స్మైల్స్ ఆన్ మైల్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, పోరం, కిలపర్తి వీధి, మెంటాడ, పోరం, విజయనగరం - 535580.

డి4: శ్రీ కిలపర్తి రామకృష్ణ, తండ్రి : తవిటి నాయుడు, మెస్సర్స్ స్మైల్స్ ఆన్ మైల్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, పోరం, కిలపర్తి వీధి, మెంటాడ, పోరం, విజయనగరం - 535580. ... ప్రతివాది

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.1339/2023, తేది.01.01.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.28,21,987.24 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయడమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.

2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.

3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.

4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.

5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.01.01.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 11వ రోజు నవంబరు, 2024న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
అసిస్టెంట్ రిజిస్ట్రార్

## మలుపులు ప్రమాదాలకు పిలుపు



మెరకముడిదాం, నవంబరు 12 ప్రభాతవార్త

మండలంలోని పలు మలుపుల వద్ద ఏళ్ల తరబడి జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడం వల్ల మలుపుల వద్ద అక్రమ నిర్మాణాల వల్ల ఇటీవల తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే బైరిపురం స్మశాన వాటిక నుంచి గర్భాం, బుదరాయవలస మీదుగా మండల కేంద్రానికి వెళ్ళే తారు రోడ్డు మలుపుల వద్ద పండ్ల, పూల తోటలు పెంచుతున్నారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న ఎర్త్‌బెర్త్ తొలగించాలి. అదేవిధంగా అక్కడ ఉన్న పూరిగుడిసె నిర్మాణం కూడా తొలగించాలి. మరోవైపు జనవాసాలకు రోడ్డుకు నడుమ మట్టి దిబ్బలు ఉండటం మరికొంత వాహనదారులకు భయాందోళన కలగిస్తోంది. అదేవిధంగా మలుపులు వద్ద అక్రమంగా ప్రైవేటు వ్యక్తులు స్పీడు బ్రేకర్లు వేశారు. ఇది కొంత మంచిదే గాని తెలియక స్పీడ్ బ్రేకర్లు వద్ద వాహనాలు స్కిడ్ అయి పడే పోయిన దాఖలాలు ఉన్నాయి. ఇదే మలుపు వద నాగులచవితి రోజున ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయినా అదికారులు చోద్యం చూస్తున్నారు. ఏదిఏమైన మలుపుల వద్ద జంగిల్ క్లియరెన్స్ చేయిస్తేనే కొంత ఊరట కలుగుతుందనడంలో అతిశయోక్తి లేదు.

## శ్రీవైష్ణవ ఆలయంలో భక్తి పారవశ్యంలో భక్తులు

సాలూరు, నవంబరు 12 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున నుంచి భక్తులు పోటెత్తారు. పురాతన ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం 1863 సంవత్సరంలో నిర్మించి స్వామి వారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఈ ఆలయంలో వైష్ణవ సంప్రదాయ ప్రకారం ఆషాడస్థితి ఏకాధశి, కార్తీక ఏకాదశి, ముక్కోటి ఏకాదశి, బీష్మ ఏకాదశి అలాగే శ్రీకృష్ణ జన్మాష్టమి, శ్రావణ దనుర్మాసంలో శ్రీ వేణుగోపాలస్వామి వారికి విశేష పూజలు జరుపుతారు. ఏకాదశి రోజున వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. అలాగే మహిళలు ఆలయ ధ్వజస్తంభం వద్ద పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి దీపారాధన చేసి ఎంతో పవిత్రంగా స్వామిని కోలుచుకుంటారు.

## రైతుల పంటలను పరిశీలించిన పాడేరు ఏకలవ్య పౌండేషన్



పాచిపెంట, నవంబరు 12 ప్రభాతవార్త :

మండలంలో పాదు కూరగాయల సాగును పాడేరు ఏకలవ్య పౌండేషన్ వాటర్ మేనేజర్ ఎం.ఉమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 20 మంది రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. తెట్టేడు వలస, మాతమూరు పాచిపెంట గ్రామాలలో సాగులో ఉన్న వివిధ కూరగాయాల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాచిపెంట మండల వ్యవసాయ కార్యాలయంలో ఉన్న ప్రకృతి సేద్య వనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మాట్లాడుతూ రైతులను వేరే జిల్లాలో క్షేత్ర సందర్శనకు తీసుకొచ్చినందుకు ఏకలవ్య పౌండేషన్ అభినందించారు. అనంతరం రైతులకు పాచిపెంట మండలంలో సాగవుతున్న పంటల స్థితిగతులు ప్రకృతి సేద్యానికి అమలు చేస్తున్న ప్రణాళికలు వివరించారు. జీవామృతాలు కషాయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పౌండేషన్ టెక్నికల్ కోఆర్డినేటర్ జి.చంటిబాబు ప్రకృతి సేద్య సీఆర్పీ సురేష్, విజయ్, రైతులు పాల్గొన్నారు.

## హైందవ శక్తి సంస్థ వితరణ

తెర్లాం, నవంబరు 12 ప్రభాతవార్త :



మండలంలో డి.గదబవలస ఎంపియుపి స్కూల్ విద్యార్థిలకు హైందవశక్తి సంస్థ తరపున విజయనగరం జిల్లా ప్రతినిధి ఉత్తరాపల్లి సంధ్యారాణి 30 మంది పేద విద్యార్థులకు లెగ్గిన్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని కోరారు.

## అధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలి



గరుగుబిల్లి, నవంబరు 12 ప్రభాతవార్త :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని అదేవిధంగా అధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా వైద్య ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాల్సి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ క్లినికల్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రతిభ, స్టేట్ ఎస్.వి.బి.డి.సిపి కన్సల్టెంట్ శ్రీకాంత్‌లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆరా తీయడంతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సిలో మౌళిక సదుపాయాలు ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత తీరు, ల్యాబ్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ ప్రతిభతో పాటు, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను మరింతంగా బలోపేతం చేసే దిశగా వైద్య ఆరోగ్యశాఖ ముందుడుగు వేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆరోగ్య క్యాక్రమాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రగతి నివేదికలు మెరుగునకు కృషి చేయాల్సి ఉందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అనిన వేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర కె.సాగర్‌వర్మ, తదితరులు కూడా పాల్గొన్నారు.

## విద్య వైద్య రంగాలతో పాటు సంక్షేమమే ధ్యేయం

రామభద్రపురం, నవంబరు 12 ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని మేళవిస్తూ విద్య వైద్య రంగాలతో పాటు రైత సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షణీయమని ఇంటర్నేషన యునైటెడ్ కలాం పౌండేషన్ ఏపి అధ్యక్షుడు జిల్లా స్వచ్ఛంద సంస్థల సమైక్య కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన స్థాని విలేకర్లతో మాట్లాడుతూ విద్య,వైద్య రంగానికి బడ్జెట్లో పెద్దపీట వేయడమే కాకుండ రైతులకు సుమార నాలుగు వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ పెట్టడంలోనే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అభివృద్ధికి ప్రతిబింబం ఈ బడ్జెట్ అని కొనియాడారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సు

కురుపాం, నవంబరు 12 ప్రభాతవార్త




కుల వివక్షలేని సమాజం సాధ్యం కావాలంటే ఎస్.సి, ఎస్.టి చట్టాలు సమర్థవంతంగా అమలు కావాలని సిఐడి విశాఖ రీజియన్ అడిషనల్ ఎస్పీ డాక్టర్ జి.ప్రేమకాజల్ అన్నారు. మంగళవారం కురుపాంలో ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంటు ఆధ్వర్యంలో ఎస్.సి, ఎస్.టి చట్టాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, అత్యాచారాలు పూర్తిగా అంతరించాలంటే చట్టాలను పకడ్బందీగా అమలు జరగాలన్నారు. తప్పు చేసిన వారిపై పూర్తిస్థాయిలో ఎఫ్ఎఆర్, చార్జిషీట్ పోలీసులు నమోదు చేయడం సాక్ష్యాలు బలంగా ఉండేలా చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. అయితే వ్యక్తిగత కక్షల కోసం ఈ చట్టాన్ని ఉపయోగిస్తే కోర్టుల్లో శిక్ష పడే అవకాశం ఉందన్నారు. విశాఖ రీజయన్ డిఎస్పీ కె.కుమారస్వామి సి.ఐ ఎం.బుచ్చిరాజు మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్టాలు 35 ఏళ్ళు క్రితం ప్రారంభమైనా ఇంకా కులవివక్ష కేసులు నమోదు కావటం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.జోగారావు,. పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఎస్.సి, ఎస్టీ సాధికారత షెడ్యూల్ట్ అధికారి గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 72 మద్యం బాటిల్ సీజ్



చీపురుపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త

మండలంలో దేవరపు పొదిలాం గ్రామంలో అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తూ మద్యం అమ్మకాన్ని జరుపుతున్న జి.నీలంనాయుడు అనే వ్యక్తిని చీపురుపల్లి పోలీసులు సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుని వద్ద నుంచి సుమారు 72 మద్యం సీసాలను చీపురుపల్లి ఎస్.ఐ ఎల్.దామోదరరావు స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## సూర్యపీఠంలో స్వర్ణ కమలార్చన



పార్వతీపురం, నవంబరు 12 ప్రభాతవార్త

బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి దంపతులచే శ్రీ రామ సత్యనారాయణ స్వామి వారికి స్వర్ణకలలార్చన జరిగింది. అనంతరం సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరించారు. వేమకోటి వేవేకానందశర్మ, రామకృష్ణ శర్మల వైదిక సహకారం అందించారు. అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు సత్యనారాయణస్వామి వారిని దర్శించుకున్నారు. నారాయణ ఉపనిషత్ విష్ణు సహస్రనామ పారాయణాలు చేశారు.

## బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశాభివృద్ధి : మాజీ ఎంపి



శృంగవరపుకోట, నవంబరు 12 ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వ హాయంలోనే దేశాభివృద్ధి జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని ఆర్కే గ్రౌండ్ పంక్షన్ హాల్లో మంగళవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి జీవిఎల్ ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడుతూ ప్రదానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి సాధ్యమని అభివృద్ధికి కావాల్సిన అన్ని రంగాల్లో అనేక కొత్త సంస్మరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఇక పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమావేశం కార్యక్రమం ఎస్‌కోట బిజెపి నాయకులు, మాజీ మండల కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కొట్యాడ లోకాబి రామకోటి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ర్యా పార్టీ అధికారి రపతినిధి సుహాసిని ఆనంద్, విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, జిల్లా పారీ కో కన్వీనర్ సి.హెచ్. అప్పారావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సి.హెచ్ ఆర్కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే సక్రమంగా నిర్వహించండి

వేపాడ, నవంబరు 12 ప్రభాతవార్త



మండల పరిధలో నిర్వహిస్తున్న సర్వేలను సిబ్బంది సక్రమంగా జరపాలని వేపాడ ఎంపిడివో సి.హెచ్.సూర్యనారాయణ ఆదేశించారు. మంగళవారం జాకేరు పంచాయతీలో జరుగుతున్న శానిటేషన్, హౌస్‌హోల్డ్, జియో లోకేషన్ సర్వేను, ఎస్.పి.సిఐ ఆ స్టేషన్‌ను ఎంపిడివో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయి ఎన్ని మరుగుదొడ్లు వాడుతునానరు. ఇంకా మరుగుదొడ్లు నిర ఇమంచుకోని వారు ఎంత మంది ఉన్నారు. గ్రామంలో బహిరంగ మలవిసర్జన జరుగుతుందా లేదా అనే విషయాలు సిబ్బంది తెలుసుకుని సర్వే సక్రమంగా చేయాలని సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. అలాగే గ్రామస్థాయిలో ప్రజలందరూ మరుగువొడ్లను వినియోగించుకుని పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంను పరిశీలించారు. ఈ క్యాక్రమంలో సర్పంచ్ భర్త బుద్ది అప్పలనాయుడు, గ్రామ కార్యదర్శి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిసిఎల్ డ్రైవ్ పరిశీలన



మెంటాడ, నవంబరు 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పోస్టాఫీసులో ఎన్‌సిపెల్ లింకు కోసం పెట్టిన ప్రత్యేక శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కుంటినవలస, మెంటాడ పోస్టాఫీసులో జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిసిఎల్ లింకు కోసం అన్ని పోస్టాఫీసులలో తమ సిబ్బంది సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎంపిడిఒ మాట్లాడుతూ వెల్పేర్ అసిస్టెంట్‌లు తమ సహకారం అందిస్తారని తెలిపారు. ఆయనతో పాట గజపతినగరం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉపేంద్ర ఉన్నారు.

## ఓటర్ల జాబతాలో ఉన్న పేర్లను ఎలా తొలగించారు

దత్తిరాజేరు, నవంబరు 12 ప్రభాతవార్త



దత్తిరాజేరు గ్రామ సాగునీటి చానల్ పరిధిలో ఉన్న కొండపత్తి చానల్ ముగిలిగుడ చానల్ సంబందించిన ఓటర్లు జాబితాలో ఉన్న పేర్లను ఎలా తొలగించారని చుక్కపేట, దత్తిరాజేరు, వైసిపి నాయకులు చుక్క మురళి, మజ్జి అప్పలనాయుడు, గ్రామ సచివాలయం వద్ద మంగళశారం విఆర్‌ఓని నిలదీశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ భూమి ఉన్న రైతులు పేర్లును తొలగించి భూమి లేని రైతులు పేర్లును ఓటరు జాబితాలోకి ఎలా ఎక్కించారని తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. ఎమ్మార్వో స్పందించి మీ సమస్యను ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చప్ప అప్పలనాయుడు, కృష్ణ పాల్గొన్నారు.

## గరివిడి పశువైద్య కళాశాలను సందర్శించిన వి.సి.ఐ బృందం



గరివిడి, నవంబరు 12 ప్రభాతవార్త

గరివిడి పశువైద్య కళాశాలను వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యూడిల్లీ) బృందం మంగళవారం సందర్శించారు. కళాశాలకు అనుమతులు మంజూరు అంశంపై కళాశాల భవనాలు, ల్యాబ్, ఇతర తరగతి గదులను పరిశీలించిన బృందం కళాశాల పరిసరాలను ఇతర మౌళిక సౌకర్యాలను పరిశీలించారు. గరివిడి వచ్చిన వెటరనరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం సభ్యులైన ఎనిమిల్ ఫీషరీస్‌సైన్స్ వెస్ట్ బెంగాల్ యూనివర్సిటీ పార్కర్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర తపన్ కుమార్‌మండల్, ఎనిమల్ న్యూ ట్రేషన్ మహారాష్ట్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.కె.డోక్, కేరళ పశు పరిశోధన ఉత్పత్తులు సాంకేతిక విభాగాధిపతి డాక్టర్ వాసుదేవన్‌లు పశువైద్య కళాశాలను సందర్శించారు. కాగా గరివిడి పశువైద్య కళాశాల అసోసియేషన్ డీన్ మక్కెన శ్రీను ఇతర అద్యాపకులు విసిఐ బృందానికి స్వాగతం పలికారు.

## ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా ఐజియ

చీపురుపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త



ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా కె.ఐజియు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చీపురుపల్లి నియోజవర్గం లో ఉన్నా నాలుగుమండలాల ఫాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నిక సోమవారం చీపురుపల్లి బైబిల్ మిషన్ చర్చి నందు జరిగింది. ఈ ఎన్నిక ద్వారా నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షులుగా కె.ఐజియ, ప్రెసిడెంట్‌గా జి.బోసెఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.స్టీవెన్, సెక్రటరీ టి.యేసురత్నం, జాయింట సెక్రటరీ యు చిరంజీవి, ట్రెజరర్‌గా బి.స్టీవెన్ జాయింట్ ట్రెజరర్ ఎల .సుహర్తరాజు, కార్యవర్గ సభ్యులు జె.నాయుడు, కె.రాము, ఆర్ మత్తయి, ఎల్.రాము, బి.శామ్యూల్. కె.ఉదయ్ కుఆర్వే వీరందరినీ పాస్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా గరివిడి మండల వెదుళ్ళవలస పాస్టర్ మజ్జి స్టీవెన్, విజయనగరం జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ సెక్రటరీ గాను కొనసాగుతున్నారు.

## మహాత్మగాంధీ చిత్రపటం బహూకరణ



మెరకముడిదాం, నవంబరు 12 ప్రభాతవార్త

మండలంలోని చినబంటుపల్లి ఎంపియుపి స్కూల్‌కి స్థానిక నాయకులు, ఎక్స్ డిజిఎం ఎన్‌టిపిసి కోట్ల కృష్ణమూర్తి నాయుడు మహాత్మగాంధీ చిత్రపటానిన బహూకరించారు. గతంలో ఇదే పాఠశాల విద్యార్థులకు పెన్‌లు, పుస్తకాలు అదేవిధంగా పాఠశాల ఆవరణ సుందరీకరణలో భాగంగా మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.అప్పలనాయుడు, ఆర్.నారాయణరావు, వి.మోహనరావు, కె.త్రివేణి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

రామభద్రపురం, నవంబరు 12 ప్రభాతవార్త :



ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నిబందనలు పాటించాలి బొబ్బిలి రూరల్ సి.ఐ కె.నారాయణ రావు అన్నారు. మంగళవారం వాహణ చోదకులు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా మోటారు వెహికల్ చట్టం ప్రతి ఒక్కరూ నిబందనలు పాటించాలన్నారు. 18 సంవత్సరాలు లోపు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని ఇలా ఇచ్చి ప్రమాదాలకు గురైతే తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహన చోదకుడు లైసెన్స్, ఇన్సూరెన్స్ సిబుక్కులు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించాలన్నారు.

## శాసన మండలి ఉప ఎన్నికలకు వాలీడ్ అయిన మూడు నామినేషన్లు



విజయనగరం, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికలకు నావినేషన్ పత్రాల స్క్రూట్నీ రిటర్నింగ్ అధికారి సేతు మాధవన్ ఎం.ఎల్.సి ఎన్నికల పరిశలకులు ఎస్.ఎం.నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చాంబర్‌లో పరిశీలన చేశారు. స్క్రూట్నీ అనంతరం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఎటువంటి అభ్యంతరాలు లేనందున వాలిడ్‌గా జెసి ప్రకటించారు. అభ్యర్థుల వివరాలను నోటీసు బోర్డులో పెడతామని తెలిపారు. స్క్రూట్నీ కార్యక్రమంలో డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, ఎన్నికల విభాగపు సిబ్బంది, అభ్యర్థులు తరపు ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## 15న జన్ జాతీయ గౌరవ దివాస్



పార్వతీపురం, నవంబరు 12 ప్రభాతవార్త

జన్ జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని ఈ నెల 15న ఘనంగా నిర్వహించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో అందరి సెక్టోరల్ అధికారులతో సమీక్షించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించాలన్నారు. ఆ రోజు వీర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం కూడా అంకితం చేయబడిన సంగతిని పివో గుర్తు చేశారు. జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున అందుకు అనుగుణంగా నియమ నిబంధనలను పాటిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పరిపాలన అధికారి, ఏపిడి వెలుగు, ఎస్.ఒ ఐటిడిఎ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దృష్టి పరీక్షల వైపే



తెర్లాం, నవంబరు 12 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దృష్టి పరీక్షల కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత మన వైద్య సిబ్బందిపై ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెర్లాం వైద్యాధికారి డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు అనా న్నరు. జాతీయ అంధత్వ, దృష్టి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ విజయనగరం ఆధ ్వర్యంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెర్లాం ఆవరణలో పెరుమాళి తెర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సామాజిక ఆరోగ్య అధికారులకు పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షలపై నిర్వహించిన శిఓణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమం దావరా కంటి సంరక్షణ, విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసే విధానం అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో పని చేయాలని కోరారు. ఏడాది అంధత్వ నివారణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెల్ వెల్నెస్ కేంద్రాల్లోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ చైతన్య మౌనికలను ప్రబావతి జాగృతి ట్రస్టు ఆద్వర్యంలో వ్యవస్థాపకులు రొటిరియస్ ఎస్.వసంతరావు, దుశ్శాలువ సర్టిఫికేట్, మెమోంటోతో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది సామాజిక ఆరోగ్య అధికారి బి.బాస్కరరావు, ఏపి ఎన్జీవో తాలూకా అద్యక్షుడు నర్సుపల్లి నాగేశ్వరరావు, సూపర్‌వైజర్లు వి.గోపాలాయుడు తదతరులు పాల్గొన్నారు.

## జోగిరాజుపేటలో ఘనంగా కార్తీక దీపోత్సవం



నెల్లిమర్ల,నవంబరు 12 ప్రభాతవార్త

మండలంలోని జోగిరాజుపేట గ్రామంలోని శివ పంచాయితన ఆలయాల ఆవరణలో కారీ ్తక రెండోసోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి కార్తీక దీపోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ దీపోత్సవానికి జోగిరాజుపేట, అలుగోలు, కొత్తూరు , పల్లిపేట, బొప్పడాం గ్రామాలకు చెందిన మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీపపు కాంతులతో ఆ ప్రాంతం వెలుగులీనింది. ఆలయ నిర్వాహకుడు సీతారామస్వామి ఆధ్వర్యంలో ఈ దీపోత్సవం భారీ స్థాయిలో జరిగింది. ఏటా కార్తీక మాస సోమవారం నాడు ఈ దీపోత్సవం పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు హాజరయ్యారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికలను పగడ్బందీగా తయారుచేయాలి : జెడ్‌పి సిఇఓ సత్యనారాయణ

నెల్లిమర్ల,నవంబరు 12 ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధి ప్రణాళికలను కార్యదర్శులు పగడ్బందీగా తయారుచేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.వి.సత్యనారాయణ సూచించారు. స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్ అసిసె ంట్‌లకు గ్రామాభవృద్ధి తయారీ ప్రణాళికలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఇఓ సత్యనారాయణ హాజరై జ్యోతిని వెలిగించి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఇఓ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రణాళికలో ప్రజా ప్రయోజనకరమైన, గ్రామాభివృద్ధికి కీలకమైన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణా అధికారి దేవుడు, ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఇఓపిఆర్‌డి జి.శంకర జగన్నాథం, ఎఓ పప్పు సుదర్శనం , మండల స్థాయి అధికారులు, గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షురాళ్ల, ఎంఓటిలు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమం మేళవింపునకు ప్రతిబింబంగా ఉన్న బడ్జెట్

విజయనగరం, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి

అభివృద్ధి, సంక్షేమం మేళవింపునకు ప్రతిబింబంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిందని జనసేన నేత గురాన అయ్యలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలుకు అద్దం పట్టి విధంగా బడ్జెట్ ఉందన్నారు. సంపద సృష్టించాలన్న సీఎం ఆలోచలను ఆచరణలో పెట్టి విధంగా ఆర్థిక మంత్రి కేశవులు అదు ్భతమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారన్నారు. అమ్మఒడి, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. గత పాలనలో మోసపోయిన అన్ని వర్గాలకు అన్ని రంగాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం కేటాయింపులు చేసిందన్నారు. జగన్ బడ్జెట్ సమావేశాలకు మొహం చాటేయడం బాద్యత రాహిత్యమన్నారు. బాద్యత లేని వారు ప్రతిపక్షం అనే మాట ఉచ్చరించే అర్హత లేదన్నారు.

## ప్రజలను తప్పుత్రోవ పట్టించే మాటలు మానుకోండి : టిడిపి నేతల హితవు

గజపతినగరం, నవంబరు 12 ప్రభాతవార్త

వైకాపా నేత, మాజీ ఎంఎల్ఎ బొత్స అప ్పలనర్సయ్య ప్రజలను తప్పు త్రోవ పట్టించే మాటలు మానుకోవాలని , నిర్మాణాత్మక సలహాలను ఇవ్వాలని నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి పివి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి హితవు పలికారు. మంగళవారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్టాడారు. గోపాల్‌రాజు మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ అప్పలనర్సయ్య చేత నీతులు చెప్పించుకునే దౌర్భాగ్య స్థితిలో తమ పార్టీ లేదని అన్నారు. రాజకీయాల్లో కొండపల్లి కుటుంబానికి ఎంతో గౌరవం ఉందని అన్నారు. అనుభవ రాహిత్యం అంటేఏమిటో అప్పలనర్సయ్య చెప్పాలని అన్నారు. రెండు పర్యాయాలు ఎంఎల్ఎగా పనిచేసిన అప్పలనర్సయ్య ఈ విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. గడచిన ఐదేళ్లలో వైకాపా పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని అన్నారు. దానికి సరిచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో శ్రమిస్తున్నారని అఅన్నరు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు , కించపరిచే విమర్శలు చేయడం సరికాదని, అటువంటి వారినే తమ ప్రభుత్వం అరెస్టు చేస్తున్నదని అన్నారు. ఇందులో అక్రమ అరెస్టులు అంటూ ఏమీ లేవని అన్నారు. మక్కువ శ్రీధర్ మాట్లాడుతూ కాపు సమాజాన్ని కించపరిచే వారిని, మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టేవారిని అరెస్టులు చేస్తే అక్రమ అరెస్టులు ఎలా అవుతాయని ప్రశ్నించారు. గజపతినగరం నియోజకవర్గంలో ఎక్కడైనా వైకాపా నాయకుల అరెస్టులు జరిగాయా అంటూ ప్రశ్నించారు. ఇటువంటి వారిని మాజీఎంఎల్ఎ అప్పలనర్సయ్య ప్రోత్సహించడంవిడ్డూరంగా ఉందని అన్నారు గజపతినగరంలో వంద పడకల ఆసుపత్రి పనులు అప్పలనర్సయ్య హాయాంలోనే నిలిచిపోయాయని ఆ పనులను పున: ప్రారంభించే దిశగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృషిచేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోనికివచ్చి ఇంకా ఐదునెలలు మాత్రమే అయిందని డిగ్రీ కళాశాల పనులు కూడా చేసే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఒకప్పుడు మద్యం వ్యాపారంలో చక్రం తిప్పిన మీ కుటుంబం , కొండపల్లి కుటుంబంపై బురద జల్లడం సరైంది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి,మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కరరావు, కోరాడ కృష్ణ, రాంజీ రాజు, వైకుంఠం ప్రదీప్‌కుమార్, లంక బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు

## రూ.40వేల మందుగుండు సామగ్రి పట్టివేత

గజపతినగరం, నవంబరు 12 ప్రభాతవార్త



స్తానిక దిగువ వీధికి చెందిన తీగలె చైతన్యకుమార్ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన మందుగుండు సామగ్రి ని మంగళవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ కె.లక్ష్మణరావు ఆద్వర ్యంలోపోలీసులు దాడి చేసి చైతన్యకుమార్ ఇంటిలో నిల్వ ఉంచిన రూ.40 వేల విలువ గల మందు గుండు సామగ్రిని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. చైతన్యకుమార్‌ను అదుపులోనికి తీసుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు నమోదయింది.

## జిల్లాస్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**కంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త**

మండలం నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బూరగాం ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నిరంజన్ ఖడంగా, మండల ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జర్జాన భగవత్‌రావు, నువాగడ ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాడి, నువాగడ ఉన్నత పాఠశాల సెంకడరీ గ్రేడ్ ఉపాధ్యాయులు చంద్రమణి గొమాంగోలను కంచిలి మండల కేంద్రంలో గల సీఐటియు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కంచిలి మండల శాఖ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లడ బాబూరావు, జిల్లా కార్యదర్శి మురళీ ప్రకాష్, మండల అధ్యక్షులు మురళీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, కోశాధికారి టి.త్రినాథ్, సహ అధ్యక్షులు జాకబ్ లిమ్మో, పూర్వ జిల్లా కార్యదర్శి సమల్ల వెంకటరావు, క్రాంతికుమార్, శ్యాంసుందర్, పురుషోత్తం, త్రిలోచన ప్రధాన్, చంద్రమౌళి, బుల్లు బెహరా, నిరంజన్ పాల్గొన్నారు.

## కంచిలి యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**కంచిలి, నవంబర్ 12 ప్రభాతవార్త**



స్థానిక సిఐటియు భవనంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఎపియుటిఎఫ్) కంచిలి మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికైంది. ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షులు ఎల్.బాబూరావు, జిల్లా కార్యదర్శి మురళి, ప్రకాష్‌లు ఎన్నికల అధికారిగా, సీనియర్ యుటిఎఫ్ సభ్యులు ఎస్.వెంకటరావు, బి.క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. గౌరవ అధ్యక్షులుగా త్రిలోచన ప్రధాన్, అధ్యక్షులుగా మురళి నాయక్, ప్రధాన కార్యదర్శిగా నల్లాన రవి, సహాధ్యక్షులుగా జాకబ్ లిమ్మ, మహిళా సహాధ్యక్షురాలుగా కె.అనురాధ, కోశాధికారిగా టి.త్రినాధ్, అడిట్ కమిటీ కన్వీనర్‌గా జె.భగవతిరావు, సీపీఎస్ కన్వీనర్‌గా బుల్లు బెహరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా హేమసుందర్, లక్ష్మణరావు, సరిత, లక్ష్మి మినిసి, నిరంజన్ బెహరా, బొడ్డేపల్లి క్రాంతికుమార్, నిరంజన్ బెహరా, మండల కార్యదర్శులుగా పురుషోత్తంరెడ్డి, కుమార్‌స్వామి, మోహనరావు, భాస్కరరావు, బి.చంద్రమౌళి, అమిత్ గౌడో, నిరంజన్ ఖడంగా, డి.దుర్గాప్రసాద్, రంజిత్ గౌడ్, మహిళా కమిటీ సభ్యులుగా బి.సంధ్య, జీవనజ్యోతి, రంజిత నాయికో, జెడ్డాద సునీతమ్మ, పరిమిల కుమారి, నిన్న జరిగిన మండల మహా సభకు 45 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. మండల మహాసభలో పైన తెల్పబడిన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే జిల్లా మహాసభలు హరిపురంలో నవంబర్ 24, 25 తేదీల్లో జరగనున్నాయి. మండలం తరపున ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు బాబూరావు పిలుపునిచ్చారు. అలాగే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉద్యమ కెరటం, పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీని మనం గెలిపించి శాసన మండలికి పంపించాలని ఉపాధ్యాయులను కోరారు.

## మరువాడలో బోరుబావుల ఏర్పాటుకు భూమిపూజ



**సంతబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని సముద్ర తీరానికి ఆనుకుని ఉన్న మరువాడ పంచాయతీలో నూతనంగా బోరుబావులు ఏర్పాటుకు మంగళవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యంలో భూలోకమ్మ, నూకాలమ్మ తల్లి ఆలయాలు ప్రాంగణంలో నూతనంగా బోరుబావులు ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మరువాడ పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ మేరుగు నూకయ్య, గ్రామ పెద్దలు సూరాడ కృష్ణమూర్తి, నిరకారి వీరభక్తులు నర్సింహులు, కృష్ణ, లోకేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల విద్యార్థినిలకు అవగాహన

**సంతబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త**



సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సంతబొమ్మాళి ఎస్సై వై.సింహాచలం అన్నారు. ఎస్పి ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా సంతబొమ్మాళి కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు మంగళవారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలకు ఎక్కువగా యువత మోసపోతున్నారన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ముఖ్యంగా క్రమశిక్షణతో చదువు పట్ల శ్రద్ధ వహించాలని ఎస్సై సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉమెన్ పీసీ ఉమ, ఈశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో వీరఘట్టంకు ప్రథమం

**వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి బాలుర విభాగంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించిన పోటీల్లో వీరఘట్టం బాలురు హైస్కూల్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలురు వాలీబాల్ క్రీడలను విజయనగరం జిల్లా భోగాపురంలో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించారు. ఇందులో వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అరగలి, సాత్విక్ ప్రథమస్థానం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. పాఠశాల హెచ్‌ఎం సంబర పిడి ఉమా మహేశ్వరరావు, సుధీర్ మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కూన

**ఆముదాలవలస, నవంబర్ 12 ప్రభాతవార్త:**



రాష్ట్ర రాజధాని అమరావతిలో బడ్జెట్‌పై సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. సభలో తొలిసారి ఎన్నికైన 84 మంది, రెండోసారి ఎన్నికైన 39 మందికి సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకు ఉన్న ప్రక్రియపై అవగాహన కల్పించారు.

## వైన్‌షాప్ సిబ్బందికి, ఉద్యోగభద్రత కల్పించాలి

**ఆముదాలవలస, నవంబర్ 12 ప్రభావార్త**



ప్రభుత్వ మద్యం షాపుల్లో పని చేసిన సేల్స్‌మెన్‌లు, సూపర్‌వైజర్లను విధుల్లోకి తీసుకుని ఉద్యోగభద్రత కల్పించాలని ఏఐటియుసి నాయకులు కొన్న శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం స్థానిక ఎన ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో ఆ సంఘ సమావేశంను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బకాయిపడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఔట్‌సోర్సింగ్ ప్రాత్రిపదికన ప్రభుత్వ మద్యం షాపుల్లో పలువురిని ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల్లోకి తీసుకుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మద్యం పాలసీ విధానాన్ని మార్చి వారి యొక్క కుటుంబాలను వీధిన పడేసిందని ఆవేదన చెందారు. వారికి రావల్సిన బకాయి పడ్డ జీతాలు, బోనస్‌లు కూడా ప్రభుత్వం చెల్లించాలని కోరారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా బొత్స సంతోష్, కార్యదర్శిగా టి.కిషోర్, ఉపాధ్యక్షులుగా పి.కిరణ్‌కుమార్, టి.రాజా, సహాయ కార్యదర్శులుగా కె.శ్రీను, అనిల్, కోశాధికారిగా కె.రామోజీరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు, మద్యం దుకాణాల కార్మికులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**సీతంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త**

గిరిజన చట్టాలపై ఈ నెల 14న సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో గిరిజన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్సై అమ్మన్నరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధన విభాగం అధిపతి రవిశంకర్ అయ్యన్నార్, అడిషనల్ డీజీపీ ఆదేశాల మేరకు సిఐడి విశాఖ రీజనల్ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు గిరిజన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక రోజు నిర్వహించే అవగాహన కార్యక్రమానికి కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరు కావాలన్నారు.

## కొట్లాటలో ముగ్గురికి గాయాలు... కేసు నమోదు

**కోటబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త**

మండలం మంచాలపేట గ్రామానికి చెందిన మంచాల చంద్రరావు, తన తమ్ముడు రాజగోపాలరావు, మరదలు సరోజినిలపై అదే గ్రామానికి చెందిన బాడాన చక్రధర్, మరికొంత మంది దాడి చేయడంతో ముగ్గురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే చంద్రరావు కుమార్తెకు కొంత కాలంగా చక్రధర్ ప్రేమించుకుని పెల్లికి సిద్ధమయ్యారు. అయితే చక్రధర్ మంచివాడు కాదని, అటువంటి వాడితో పెళ్లి వద్దని ఆమె తండ్రి నిరాకరించడంతో అది మనస్సులో పెట్టుకుని ఆగ్రహంలో చక్రధర్ మరికొంత మంది చంద్రరావు ఇంటిపైకి దాడికి వెళ్లారు. అయితే దాడిని అడ్డుకున్న రాజగోపాలరావు, మరదలు సరోజినికి కూడా గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, గాయపడిన వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచామని ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

## ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి



**కోటబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త**

ప్రజలకు ఉపయోగపడేలా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని టెక్కలి డివిజనల్ అభివృద్ధి అధికారి అలివేలు మంగమ్మ అన్నారు. ఆమె మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెలుగు వీఓఏలతో ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై వారికి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి ఆనందరావు, ఉపాధిహామీ ఏపీఓ జి.హరిప్రసాద్, మాస్టర్ ట్రైనర్ బాలకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై శిక్షణా కార్యక్రమం

**శ్రీకాకుళం, నవంబర్ 12 ప్రభాతవార్త**

ఆముదాలవలసలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల వర్క్ స్పాట్‌లో హని మిషన్ ప్రోగ్రామ్ ద్వారా గ్రామీణ వికాస్ యోజన ఆంధ్రప్రదేశ్‌లో గల వివిధ జిల్లా అభ్యర్థులకు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ విశాఖపట్నం ద్వారా 12 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. శిక్షణ అనంతరం ఒక్కొక్కరికి పది చొప్పున తేనెపెట్టలు, కావల్సిన ఇతర పరికరాలు, తేనెటీగలతో పాటు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఐ.సి శిక్షణ నిర్వాహకులుగా కెవిఐసి బీ కీపింగ్ ఆఫీసర్ రెడ్డి, కెవిఐసి ప్రతినిధి జివిఎస్ ప్రసాద్, మరియు వర్మీకంపోస్టు క్లస్టర్ అధ్యక్షులు గురుగు లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## శుభ్రత పాటించకుంటే కేసులు తప్పవు

**రేగిడి, నవంబర్ 12 ప్రభాతవార్త**



దుకాణదారులు వారి వారి దుకాణాల వద్ద శుభ్రత పాటించకుంటే షాపు యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై పి.నీలావతి హెచ్చరించారు. ఈ మేరకు ఉంగరాడ మెట్ట వద్ద షాపు యజమానులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నీలావతి షాప్ యజమానులతో మాట్లాడుతూ దుకాణాల వ్ద అపరిశుభ్రత వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అలాగే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే చెతా్త చెదరాన్ని దూరంగా పారవేయాలని అన్నారు. హోటల్ యజమానులు రోడ్డుపైనే కడిగిన నీరు పారవేయడంతో దుర్గాంధానికి రోగాలు వస్తున్నాయని అన్నారు. ఇకపై దుకాణాల వ్ద శు భ్రత పాటించకపోయినా హోటల్ యజమానులు కడిగిన నీరు రోడ్డుపై పారవేసినా చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు.

## టెక్కలి ఆర్డీఓ ఆదేశాలతో స్పందించిన కొత్తూరు రెవెన్యూ అధికారులు

**కొత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని అంగూరు రెవెన్యూ పరిధిలో ఉన్న ఆకుల తంపర గ్రామ సమీపంలోని వంశధార నదీ గర్భంలో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంప్‌లో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఇదే వ్యవహారంపై కొందరు స్థానికులు టెక్కలి ఆర్డీఓ దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన టెక్కలి ఆర్డీఓ ఎం.కృష్ణమూర్తి అంగూరు రెవెన్యూ పరిధిలోని ఆకుల తంపర వద్ద వంశధార నదీ గర్భంలో జరుపుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై పరిశీలించాలని కొత్తూరు తహశీల్దార్‌ని ఆదేశించారు. ఆర్డీఓ ఆదేశాలపై స్పందించిన స్థానిక తహశీల్దార్ సోమవారం కొత్తూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మణ్‌కుమార్ ఆకులతంపర వద్ద నిర్వహిస్తున్న అక్రమ ఇసుక ర్యాంప్‌ను పరిశీలించి, నదీ గర్భంలో జేసీబీ యంత్రంతో ట్రిప్పర్, లారీకు ఇసుకను లోడింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. నిబంధనల ప్రకారం అంగూరు రెవెన్యూ రెవెన్యూ పరిధిలోని ఆకుల తంపర గ్రామ సమీపంలోని ఇసుక ర్యాంప్ వద్ద నదీ గర్భంలో కూలీలతో ఇసుక వాహనాలకు లోడింగ్ చేసి స్టాక్ పాయింట్ వద్దకు తరలించి అక్కడ నుంచి జేసీబీ యంత్రంతో వాహనాలకు ఇసుకను లోడింగ్ చేయాల్సి ఉంది. అయితే ఈ ఆకులతంపర ఇసుక ర్యాంపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా నదీ గర్భంలో జేసీబీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేసి అదే యంత్రాలతో ట్రిప్పర్ లారీలకు లోడింగ్ చేస్తున్నట్లు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మణ్‌కుమార్ గుర్తించారు. ఈ సంఘటన నేపథ్యంలో జేసీబీ యంత్రం, ట్రిప్పర్ లారీలు సీజ్ చేసినట్లు స్థానిక మీడియాకు తెలియజేశారు. ఆకులతంపర ర్యాంప్‌లో అక్రమ ఇసుక తవ్వకాలు చేసిన జేసీబీ యంత్రం, ట్రిప్పర్ లారీలను కొత్తూరు పోలీసులు స్వాధీనం చేసుకోవాలని స్థానిక ఎస్సైకి నివేదించామని స్థానిక రెవెన్యూ అధికారులు తెలిపారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిపై శిక్షణా తరగతులు

**సంతబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త**




గ్రామ పంచాయతీల వార్షిక ప్రణాళికలో భాగంగా అభివృద్ధిపై అధికారులకు మంగళవారం శిక్షణా తరగతులు జరిగాయి. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక రెండు రోజులు పాటు శిక్షణా తరగతులు జరగనున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు వెలుగు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అలాగే బుధవారం ప్రజాప్రతినిధులు ఒకరోజు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ఎంఓటిలుగా కవిటి రాజు, విజయకుమార్, రెడ్డి గణపతిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి పద్మజ పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రథమస్థానంలో ఉండేలా కృషి చేయాలి

**రేగిడి, నవంబర్ 12 ప్రభాతవార్త**



స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు, బొత్స ఎరకయ్యల ఆధ్వర్యంలో సిఆర్‌ఎంపి అలాగే ఎంఆర్‌సి సిబ్బందికు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం సీఎంఓ ఆదినారాయణరావు, ఎఎస్‌ఓలు ప్రసాదరావు, రామారావులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఎంఓ మాట్లాడుతూ అపార్, ఎఫ్ఎ-1 మార్క్స నమోదు, టీచ్ టూల్, డ్రాపౌట్ డేటా, కోవిడ్ డేటా అదే విధంగా నవంబర్ 14న జరగబోవు మెగా పేరెంట్స్‌డేకు సంబంధించి వివిధ రకాల సూచనలు తెలిపారు. రేగిడి ఆముదాలవలస మండలం విజయనగరం జిల్లాలో మొట్టమొదటి స్థానంలో ఉంచాలని అన్నారు. అందరు సిఆర్‌ఎంటిలు, ఎంఆర్‌సి సిబ్బంది కృషిచేయాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు, ఎరకయ్యలు మాట్లాడుతూ అందరి సహకారంతో జిల్లాలో రేగిడి ఆముదాలవలస మండలాన్ని ముందంజలో అందరు ప్రధానోపాధ్యాయులను కోఆర్డినేట్ చేసుకుని ముందుకు వెళ్తామని అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఈ నెల 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సీతంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని శాఖా గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## రాయితీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ

**మెళియాపుట్టి, నవంబర్ 12 ప్రభాతవార్త**



గొప్పిలి మరియు గోకర్ణపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్‌వి మధుబాబు హాజరై రైతులకు రబీలో పండించే పంటలపైన అవగాహన కల్పించడం జరిగింది. వేరుశనగ పండించే రైతులు విధిగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. విత్తనశుద్ధి చేసుకోవడం వల్ల వేరుశనగను ఆశించే వేరుకుళ్లు తెగులు నుంచి రక్షించుకోవచ్చునని తెలిపారు. అలాగే వేరుశనగ పంటలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు జిప్సం ఎరువులను తప్పకుండా వాడాలని సూచించారు. అలాగే మినుము, పెసర పంటలలో తీసుకోవల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. రబీలో పండించే వేరుశనగ, మినుము, పెసర పంటలకు పంటల బీమా ప్రీమియం నేరుగా రైతులు చెల్లించుకుని పంటల బీమా పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలియజేశారు. అనంతరం రైతులకు వేరుశనగ మరియు మినుము విత్తనాలను రాయితీపై పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి దానకర్ణుడు, సర్పంచ్ రవికుమార్, కూటమి నాయకులు వాసు గ్రామ వ్యవసాయ సహాయకులు పావని, వాసు, మరియు రైతులు పాల్గొన్నారు.

## టెక్కలి ఏఎస్సై సస్పెండ్

**శ్రీకాకుళం, నవంబర్ 12 ప్రభాతవార్త**

టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో టి.నర్సింగరావు ఎఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఓ గ్రానైట్ కంపెనీ సూపర్‌వైజర్ నుంచి 5 వేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రుజువయ్యాయి. ఈ మేరకు స్పెషల్ బ్రాంచ్ అధికారులు దర్యాప్తు నిర్వహించడంతో నిజ నిర్ధారణ జరగడంతో ఈ మేరకు జిల్లా ఎస్పి కె.వి.మహేశ్వరరెడ్డి నర్సింగరావును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## శామ్‌సంగ్ ఫ్యూచర్ టెక్ స్కిల్స్‌లో 3500 మంది యువతకు శిక్షణ

**అరసవిల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త**

శామ్‌సంగ్ ఇండియా 2024 సంవత్సరానికి శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రోగ్రామ్ కింద 3500మంది విద్యార్థుల సర్టిఫికేషన్‌ను పూర్తి చేసింది. భారత ప్రభుత్వం యొక్క స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా కార్యక్రమాలకు అనుగుణంగా శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ యువతకు ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా కోడింగ్ అండ్ ప్రోగ్రామింగ్ వంటి అధిక డిమాండ్ ఉన్న సాంకేతిక రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఉపాధిని మెరుగుపర్చడంపై దృష్టి సారిస్తుంది. శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ సిఎస్ఆర్ చొరవ 2023లో 3వేల మంది విద్యార్థులను చేర్చుకోవడం నుంచి 2024లో 3500మంది విద్యార్థులను చేర్చుకోవడం ద్వారా తన పరిధిని విస్తరించింది. ఇది ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఎన్‌సిఆర్ తమిళనాడు కర్ణాటకలోని విద్యా సంస్థల్లో నిర్వహించబడిన 12 ఎస్ఐసీ సర్టిఫికేషన్ ఈవెంట్‌లను కలిగి ఉంది. ఎస్‌సిఐ కింద కోర్సులు ఆరు విశ్వవిద్యాలయాలు మరియు ఒక జాతీయ నైపుణ్య సంస్థలో పని చేస్తున్నాయి.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు

**ఇచ్ఛాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త**



స్థానిక గిలాయివీధి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించారు. కార్తీక ఏకాదశి సందర్భంగా తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో 5 విడతలుగా పూజలు నిర్వహించారు. 180 మంది ఈ వ్రతాల్లో పాల్గొన్నారు. గత 31 సంవత్సరాలుగా ఈ వ్రతాలు నిర్వహిస్తున్నారు. ఒరిస్సా పూరి లిమ్మాపడకు చెందిన అరమోహన పండా, రాంభట్ల సాయిజగన్నాథశర్మ, గణేష్, భీష్మసాయి, అర్చకులు శ్రీనివాస్ సహకారమందించారు. అలాగే కార్తీక దీపారాధన కార్యక్రమం కూడా జరిగింది. ఈ నెల 14న నీలకంఠేశ్వరాలయంలో గ్రహారాధన, సహస్ర లింగార్చన, కుంకుమార్చన, మహామృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉత్సాహంగా రోటరీ క్రీడా పోటీలు




**ఇచ్ఛాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త**

రోటరీ న్యూజనరేషన్ మంత్ సందర్భంగా సురంగిరాజా మైదానంలో క్రీడాపోటీలు నిర్వహించారు. వంద మీటర్లు, 200, 400 మరియు 800 మీటర్ల పరుగుపందెం 100 మరియు 400 రిలే పోటీలు, లాంగ్ జంప్, హైజంప్, షార్ట్‌పుట్, జావెలిన్ త్రో పోటీలు నిర్వహించారు. అధ్యక్షులు ఎం.రాజ్‌కుమార్, కార్యదర్శి పైడిశెట్టి దినేష్‌కుమార్, ప్రోజెక్ట్ చైర్మన్ కె.రామారావు, మాటూరి నవీన్, గోపాల్, ఎం.కె.ప్రసాద్, గోపిచౌదరి, రోహిత్, మధు, షన్ముఖ్,వల్లంపాటి సురేష్, జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్

**ఆముదాలవలస, నవంబర్ 12 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఆముదాలవలస మండలం తొగరాం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఎన్డీయే ప్రభుత్వ కూటమిలో పలు కార్పోరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్ల నియామకం చేపట్టారు. ఈ నియామకంలో భాగంగా చంద్రశేఖర్ రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించబడినట్లు మంగళవారం పార్టీ వర్గాల నుంచి జాబితా విడుదల చేశారు. రాష్ట్ర కళింగ కార్పోరేషన్‌లో 15 మంది డైరెక్టర్ల నియామకంలో భాగంగా ఆముదాలవలస మండలానికి చెందిన చంద్రశేఖర్‌ను ఎంపిక చేశారు. చంద్రశేఖర్ టీడీపీ పార్టీలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా ఐదేళ్ల పాటు కార్యకర్తలకు, పార్టీకి ఎనలేని సేవలను అందజేశారు. తమ్మినేని చంద్రశేఖర్ స్వర్గీయ తమ్మినేని శ్యామలరావు కుమారుడు. అప్పట్లో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తండ్రికి మించిన తనయుడిగా తమ్మినేని చంద్రశేఖర్ మంచి నాయకుడిగా మండలంలో గుర్తింపు పొందారు. పార్టీకి, గ్రామాల్లో ఉన్న కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ అండగా నిలిచిన చంద్రశేఖర్‌ను పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పించారు. డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

**శ్రీకాకుళం, నవంబర్ 12 ప్రభాతవార్త**



ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా అడవా పంచాయతీ ఉటుక గ్రామం నుంచి గంజాయి అక్రమంగా తరలిస్తున్న ముఠాను గుర్తించి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సుమారు 563 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని మంగళవారం ముగ్గురిని అరెస్ట్‌చేసినట్లు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కె.వి.మహేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా మహేంద్ర బోలెరో వాహనం ఆపకుండా వెళ్తుండగా పోలీసులు వెంబడించారు. మార్గమధ్యలో సదరు వాహనాన్ని ద్విచక్ర వాహనాన్ని ఢీకొని మెళియాపుట్టి మండలం జాడుపల్లి గ్రామం వద్ద వాహనాన్ని విడిచి పెట్టి డ్రైవర్ పరారయా్యడు. వాహనాని్న పరిశీలించగా అందులో 16 బస్తాలలో 563.920 కేజీల గంజాయి ఉంది. దీనిపై మెళియాపుట్టి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా రాయగడ జిల్లా పుట్టాసింగ్ పిఎస్ పరిధిలోని పిండాగుడి గ్రామానికి చెందిన డ్రైవర్ అయుబ్ మాజిను గుర్తించారు. అలాగే గజపతి జిల్లా శాంతినగర్‌కు చెందిన రంజిత్ బర్దన్ అలియాస్ దుర బర్ధన్, మధ్యవర్తి అయిన హోంగార్డు అభి మజ్జిని గుర్తించి మంగళవారం అరెస్ట్ చేయడం జరిగింది. గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రతిభ కనబర్చి కేసును చేధించిన పాతపట్నం సీఐ వి.రామారావు, మెళియాపుట్టి ఎస్సై పి.రమేష్‌బాబు, కానిస్టేబుల్స్ పి.జగన్నాథం, గౌరిశంకర్‌లను జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి అభినందించారు.

## ఇంటర్నేషనల్ టోర్నీలో భారత్ స్టార్ జ్యోతికి కాంస్యం



**హైదరాబాద్:** జేవీడీ ఓపెన్ ఇండోర్ ఆర్చరీ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్ స్టార్ ప్లేయర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ కాంస్య పతకాన్ని సాధించింది. నెదర్లాండ్స్‌లో జరిగిన ఈ టోర్నీలో జ్యోతి సురేఖ 900 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని సంపాదించింది. 18మీటర్ల దూరం ఉన్న లక్ష్యంవైపు ఆయాప్లేయర్లు 30బాణాలను మూడుసార్లు చొప్పున సంధించారు. నిర్ణీత 90 బాణాల తర్వాత సురేఖతో పాటు, ఇటలీకి చెందిన ఎలీసా రోనెర్, కొలంబియాకు చెందిన అలెజాంద్రా ఉస్కియానో, స్పెయిన్‌కు చెందిన ఆంద్రియా మునోజ్ 900 పాయింట్లు స్కోరు చేసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. అయితే పతకాల వర్గీకరణ కోసం కేంద్ర బిదువుపై కొట్టిన అత్యధిక షాట్‌లను పరిగణలోకి తీసుకున్నారు.ఫలితంగా ఎలీసా రోనెర్‌కు స్వర్ణ పతకం,అలెజాంద్రాకు రజతం, జ్యోతిసురేఖకు కాంస్యపతకాలు ఖరారయ్యాయి. కాగావరల్డ్ వర్సిటీ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ షూటర్ మద్దినేని ఉమా మహేశ్ త్రుటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకున్నాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో ఉమా మహేశ్ 208.8 పాయింట్లు స్కోరు చేసి నాలుగో స్థానంలో నిలిచాడు.

## భారత్ నంబర్ వన్‌గా రష్మిక




**ఢిల్లీ:** మహిళల టెన్నిస్ సింగిల్స్ విభాగంలో భారత్ నంబర్ వన్ ప్లేయర్‌గా హైదరాబాద్‌కు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక అవతరించింది. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ర్యాంకింగ్స్‌లో 22 ఏళ్ల రష్మిక రెండు స్థానాలు పడిపోయి 302వ స్థానంలో నిలిచింది. మూడు నెలలుగా భారత్ నవంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ ప్లేయర్ యామలపల్లి సహజ పాయింట్ల పట్టికలో ఏకంగా 18 స్థానాలకు పడిపోవడంతో 304వ ర్యాంక్‌కు దిగిపోయింది. ఇదే రష్మికకు కలిసొచ్చింది. దీంతో భారత్ నవంబర్ వన్‌గా సహజ స్థానానిన రష్మిక దక్కించుకుంది. అలాగే భారత్‌కే చెందిన అంకిత రైనా పాయింట్ల పట్టికలో 306వ ర్యాంక్‌లోను, వైదేహీ 405వ ర్యాంక్‌లో ఉన్నారు.

## చెన్నై గ్రాండ్ మాస్టర్స్ విజేత అరవింద్




**ఢిల్లీ:** యువగ్రాండ్ మాస్టర్, భారత్‌కు చెందిన అరవింద్ చిదంబరం చెన్నై గ్రాండ్ మాస్టర్స్-2024 టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. చివరి వరకూ వరుసగా అమెరికా, ఇరాన్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్లపై ఆధిక్యాన్ని సాధించి టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో వరుసగా రెండు విజయాలు నమోదు చేసిన అతడు అమెరికాకు చెందిన లెవాన్ అరొనియన్‌ను ఓడించి టైటిల్ విజేతగా నిలిచాడు. ఆరో రైండ్‌లో ఇరిగేసి అర్జున్‌ను ఓడించిన అరవింద్ ఏడో రౌండ్‌లో ఇరాన్ ఆటగాడు పర్హామ్ మమ్‌సూద్‌ను చిత్తు చేయడంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి నిలిచి టైటిల్ రేసులోకి దూసుకొచ్చాడు. 4.5 పాయింట్లతో అరవింద్, అరోనియన్, అర్జున్ సాధించడంతో ఫైనల్ పోరు టైబ్రేక్‌కు దారితీసింది. ప్లే ఆఫ్‌లో అరవింద్‌కు బై దక్కగా అరోనియన్, అర్జున్ గ్రాండ్ ఫైనల్ కోసం తలపడాల్సి వచ్చింది. ఫైనల్లో అర్జున్, అరోనియన్ మధ్య జరిగిన మూడు మ్యాచ్‌లలో ఒకటి డ్రాగా ముగియగా, ఇరువురు తలా ఓ విజయం సాధించి 1.5 పాయింట్లతో సమానంగా నిలిచారు. కానీ రౌండ్ రాబిన్ దశలో మెరుగైన పాయింట్లతో అరోనియన్ గ్రాండ్ ఫైనల్‌కు అర్హత సాధించగా, అర్జున్ మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక ఫైనల్లో అరవింద్ టైటిల్‌ను ఎగరేసుకుపోయాడు.




# ఐపిఎల్ మెగా వేలంలో..

# ఆటగాళ్లపై కోట్ల వర్షం

### తక్కువ ప్లేయర్ల రిటైన్‌తో భారీ స్కెచ్

### అత్యధిక పర్స్ వేల్యూతో బరిలోకి ఫ్రాంచైజీలు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 మెగా వేలంలో ఫ్రాంచైజీలు ఆటగాళ్లపై కోట్ల రూపాయలను కుమ్మరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ నెల చివరి వారంలో జరగనున్న మెగా వేలానికి ముందునే పలు ఫ్రాంచైజీలు రిటైన్ పేరుతో కొందరు ప్లేయర్లను అత్యధికంగా రెండంకెల కోట్ల రూపాయల మేర కొనుగోలు చేశాయి. ఈ మేరకు కొన్ని జట్లు తక్కువ మంది ప్లేయర్లను రిటైన్ చేసుకుని ఎక్కువ పర్స్ విలువతో ఈ మెగా వేలానికి రానున్నాయి. మొత్తం 10 ఫ్రాంచైజీలు ఉండగా, వాటిలో కొన్ని కోట్ల రూపాయల అత్యధిక పర్స్ విలువతో వేలంలో దిగేందుకు భారీ స్కెచ్ వేశాయి. రాబోయే సీజన్ కోసం మెగా వేలానికి ముందు చాలా ఫ్రాంచైజీలు 5 నుండి 6 గురు ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. అయితే అదే సంఖ్యలో ఆటగాళ్లను నిలబెట్టుకునేందుకు ప్రతీ ఫ్రాంచైజీ భారీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నిబంధన ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ నిలుపుదల కోసం రూ.75 కోట్ల వరకూ వెచ్చించే అవకాశం ఉంది. అదే విధంగా ఈ సారి మె గా వేలం కోసం క్రికెట్ బోర్డు అన్ని ఫ్రాంచైజీల పర్స్ మనీని ఒక్కో జట్టుకు రూ.120 కోట్లుగా నిర్ణయించింది. ఈ సారి తక్కువ ప్లేయర్లను రిటైన్ చేసుకుని అత్యధిక పర్స్ మనీతో మూడు ఫ్రాంచైజీలు వ్యూహాత్మకంగా మెగా వేలంలోకి దిగుతున్నాయి. మొత్తం 10 ఫ్రాంచైజీలలో తక్కువ ప్లేయర్లను రిటైన్ చేసుకుని ఎక్కువ పర్స్ మనీ రూ.110.50 కోట్లతో పంజాబ్ కింగ్స్ మెగా వేలంలోకి దిగుతోంది. ఈ ఫ్రాంచైజీ కేవలం శశాంక్ సింగ్, ప్రభసిమ్రాన్ సింగ్‌ను మాత్రమే ఉంచుకుంది. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చెల్లించే సొమ్ము రూ.9.50 కోట్లు పోను, ఈ ఫ్రాంచైజీ పర్స్‌లో ఇంకా రూ.110.50 కోట్లు మిగిలి ఉన్నాయి. ఈ మొత్తంతో వేలంలో భారీగా ప్లేయర్లను కొనుగోలు చేసేందుకు పంజాబ్ బిగ్ ప్లాన్ చేసింది. ఇక ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఒక్కసారి కూడా ట్రోఫీని గెలవ లేదు. ఐపీఎల్ రాబోయే సీజన్‌లో కేవలం ముగ్గురు ఆటగాళ్లపైనే విశ్వాసం ఉంచింది. విరాట్ కోహ్లీతో పాటు, రజత్ పటీదార్, యశ్ దయాల్‌లను తన వద్దే ఉంచుకుంది. వీరికి చెల్లించే రూ.37 కోట్లు పోను, ఇప్పుడు బెంగుళూరు పర్స్‌లో రూ.83 కోట్లు మిగిలాయి. ఈ సొమ్ముతో వేలంలో ప్లేయర్లను కొనుగోలు చేయనుంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ రూ.76.25 కోట్ల పర్స్ మనీతో వేలంలోకి దిగుతోంది. వచ్చే ఐపీఎల్ 18వ సీజన్ కోసం ఢిల్లీ నలుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకుంది. వీరిలో నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోని ఉన్నారు. వీరిని నిలుపుకోవడానికి ఈ ఫ్రాంచైజీ అత్యధిక డబ్బును పూరన్‌పై ఖర్చు చేసింది. రూ.21 కోట్లతో అతడిని రిటైన్ చేసుకుంది. ఈ ఐదుగురికి మొత్తంగా రూ.51 కోట్లను ఖర్చు చేయగా, ఇంకా రూ.69 కోట్ల పర్స్ విలువతో మెగా వేలంలోకి ప్రవేశిస్తోంది.

## సస్పెండైన అధికారికి భారీగా ఫాలోయర్లు

**తిరువనంతపురం, నవంబరు 12:** సీనియర్ అధికారిని బహిరంగంగా విమర్శించి క్రమశిక్షణ కారణాలతో సస్పెండ్ అయిన కేరళ ఐఎఎస్ అధికారి ఎన్‌ప్రశాంత్ ఆకాకు ఫేస్‌బుకన్‌లో మూడు లక్షలు, ఇన్‌స్టాగ్రామ్‌లో 50 లక్షలమందికిపైగా ఫాలోవర్లు ఉన్నట్లు తేలింది. ప్రజలకు చేరువ అయ్యేందుకు సోషల్‌మీడియా ఉత్తమ వేదిక అని ఆయన అన్నారు. ఒక సీనియర్ అధికారిపై ఆయన చేసిన సోషల్‌మీడియా విమర్శలే ఆతడిని ఇబ్బందుల్లోకి నెట్టి ప్రభుత్వం ఆయనపై క్రమశిక్షణ వేటువేసేందుకు కారణం అయింది. 2007 బ్యాచ్ ఐఎస్ అధికారి అదనపు ప్రధాన కారనయదర్శి ఎ జయతిలక్‌నున సైకోపాత్‌గా అభివర్ణించారు. ఆయనపై నిరాధారమైన వార్తా వానయఖ్యలు పోస్టుచేసారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వ చర్యను అనుసరించి తనకుతాను విజిల్‌బ్లోయర్ అని చెప్పాడు.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, నవంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితోసూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. నిరాశజనక త్రైమాసిక ఫలితాలు,విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. ఈ సాయంత్రం ద్రవ్యో ల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ఇన్వెస్టర్ల సంపద గా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీ మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,644.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమం తా లాభాల్లో కొనసాగిన సూచి, తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 257 పాయింట్లు నష్టపోయి 23,883.45 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ జీవనకాల కనిష్టమైన 84.40రూపాయలకు చేరింది. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసింది. సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, రిలయన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 72.29 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2599 డాలర్ల స్థాయిలో కొనసాగింది.

## ఎగుమతులు పెంచాలని ఆపిల్ ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఆపిల్ కంపెనీ దాని ముఖ్య సరఫరా దారుల సహకారంతో 2026-27 ఆర్థికసంవత్సరం నాటికి గ్లోబల్ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో 32 శాతం భారత్‌లో సమీకరించడానికి ప్రతిష్టాత్మకంగా పని చేస్తుంది. భారత దేశంలో అందుబాటులోఉన్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం ద్వారా 2027ఆర్థిక సంవత్సరం చివరినాటికి భారతదేశంలో ఐఫోన్‌ల ఉత్పత్తి విలు వను 34 బిలియన్ల డాలర్లకు మించి పెంచే సామర్థంతో పని చేస్తామని ఆపిల్ ప్రతినిధులు చెబుతున్నారు. గ్లోబల్ ఐఫోన్ విక్రయాలు 2023-24 స్థాయిలకు అనుగుణంగా ఉంటే ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి ల్యాండ్ స్కేప్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.ఆపిల్ ప్రస్తుత ఉత్పత్తి విలువ 2023-24 ఆర్థిక సంవత్స రానికి భారతదేశం ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తి పరి మాణంలో సుమారు 1214 శాతం వాటాను అందిం చింది. 2025 ఆర్థిక సంవత్స రంలో ఈ విలువ 18 బిలియన్ల డాలర్లకు పెరుగుతుందని నిపుణులు అంచనా వేశారు. అలాగే మార్కెట్ విలువ 27 బిలియన్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్థ భాగంలో మాత్రమే 9 బిలియన్ల డాలర్ల ఫ్రైట్‌ఆన్‌బోర్డ్ ఉత్పత్తి విలువను అంచనా వేశారు . ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో భారతదేశం 1718 శాతంగా ఉంది. అలాగే ఉత్పత్తి విలువ పరంగా 14 శాతం వాటాను కలిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ సక్సెస్ మోడల్ అయిన ఐఫోన్16 సిరీస్ ఫోన్లను ఎక్కువగా భారత దేశంలో ఉత్పత్తి చేస్తున్నందున ఉత్పత్తి విలువతోపాటు అమ్మకపు విలువ ఈఆర్థిక సంవత్సరంలో అధికంగా ఉంది. ఆపిల్‌తో పాటు ఆ కంపెనీ సరఫరాదారులతో భారతదేశ ప్రభుత్వ చర్చలు ఈ ప్రతిష్టాత్మక ఉత్పత్తి లక్ష్యాలను సులభతరం చేశాయి.

అలాగే ఆపిల్ ఉత్పత్తుల తయారీ పర్యావరణ వ్యవస్థకు సహాయక వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీఎల్ఐ పథకం కింద భారతదేశంలో ఐఫోన్ అసెంబ్లీని పెంచే ఈచర్యలు మేక్ఇన్ ఇండియా చొరవకు అనువుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. భారతదేశాన్ని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఉంచడానికి ఆపిల్ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొంటున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.